ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

బుధ వారం, ఫిబ్రవరి 17, 2010

పదకొండవ సమావేశము, సంపుటము I, నంబరు. 2

విరోధినామ సంవత్సర పాల్గుణ శు.3

**WEDNESDAY, THE 17TH FEBRUARY, 2010**

**ELEVENTH SESSION, VOLUME I, NO.2**

**28 MAGH, 1931 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **చైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ చైర్మన్** | : | శ్రీ మహ్మద్ జానీ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీ గిడుగు రుద్రరాజు<br>శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి<br>శ్రీ ఐలాపురం వెంకయ్య<br>శ్రీ చుక్కా రామయ్య |
| **కార్యదర్శి** | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| **సంయుక్త కార్యదర్శులు** | : | శ్రీ డి. శివరావు<br>శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ డి. నర్శింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోస్<br>శ్రీ ఎ. రాంరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజాసుందరి |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయి లక్ష్మి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ పి. రవీంద్రరెడ్డి<br>శ్రీమతి బి. నరసమ్మ<br>శ్రీమతి ఎ. బెనడిక్ట స్వామి<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎం.వి.యస్. బాపిరాజు |
| **మార్షల్** | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ సురారపు దుర్గాప్రసాద్ |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

**బుధ వారం, ఫిబ్రవరి 17, 2010**

### విషయ సూచిక

1. సభా కార్యక్రమం ః

విషయం : 1. వాయిదా తీర్మానాల అనుమతి గురించి.

2. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులపై లాఠీచార్జ్ వివరణ గురించి.

2. ప్రకటనలు ః

విషయం : గవర్నరుగారి ప్రసంగ పాఠపు సవరణల స్వీకరణ గురించి.

3. సభా కార్యక్రమం ః

విషయం : ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులపై లాఠీచార్జ్ గురించి.

4. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు.

5. అర్జీల సమర్పణ ః

6. ప్రత్యేక ప్రస్తావన ః

7. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు ః

8. సభా సమక్షంలో పెట్టిన పత్రం ః

9. సభా కార్యక్రమం ః

విషయం : సభలో ఆర్డినెన్సులు ప్రవేశ పెట్టుట గురించి.

10. గవర్నరు ప్రసంగంపై ధన్యవాదాలు – చర్చ ః

* * * * *

ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు

**2010, ఫిబ్రవరి 17 వ తేది, బుధ వారం**

పదకొండవ సమావేశపు రెండవ రోజు

(సభ ఉదయం **10.00** గంటలకు ప్రారంభమైనది. గౌరవ చైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

సభా కార్యక్రమం

వాయిదా తీర్మానాల అనుమతి గురించి

Mr. Chairman: Now, Question Hour.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (అసెంబ్లీ) :- అధ్యక్షా, పత్రికలలో మహిళల మీద ఎంత దారుణంగా వచ్చిందో చూడండి. జుట్టు పీకి, బట్టలు ఊడదసి, వారిని దారుణంగా కొట్టడం... ఇది చాలా అన్యాయం,... వీటికి బాధ్యులైన పోలీసు అధికారులపై తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

Mr. Chairman: There is no paper before me. You give me the notice.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి :- అధ్యక్షా, ముందుగా నోటీసు ఇవ్వడమేమిటండి... మహిళలమీద అన్యాయం జరిగిందని చెపుతుంటే నోటీసు ఎందుకండీ...

(ఈ దశలో శ్రీమతి నన్నపనేని రాజకుమారి తమ సీటు దగ్గర నుంచి నిరసన తెలుపుతూ వెల్ దగ్గరకు రావడం జరిగింది.)

MR. CHAIRMAN: You are a senior Member in the House. Earlier, you were also a Member of the Lower House.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి (కడప, అనంతపూర్, కర్నూల్) :- అధ్యక్షా, పిల్లలకు అన్యాయం జరుగుతోంది, వాళ్ళకు మధ్యాహ్నం భోజనం పెట్టకుండా చేస్తున్నారు. ఇది చాలా అన్యాయం...

శ్రీ ఎం.వి.ఎస్.ఎస్. శర్మ (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) :- అధ్యక్షా, 7 నెలలుగా రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకం....

(అంతరాయం)

MR. CHAIRMAN: Today, I have received two adjournment motion notices. The notice given by Sri Puvvada Nageswara Rao Garu and others regarding the problems of employees of Ultra Tech Cement Factory in Tadipatri, Ananthapur District has been disallowed.

The notice given by Sri Dachuri Rami Reddy Garu and others regarding Lathi Charge and high handedness by police on women agitators, agitating for non-payment of bills for Mid-day meals Scheme at Collectorate, Visakhapatnam has also been disallowed.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (అసెంబ్లీ) :- అధ్యక్షా, ప్రజాస్వామ్య వ్యవస్థలో ధర్మం నాలుగు పాదాలుగా నడుస్తోందని చెపుతున్నారు. కానీ దురదృష్టవశాత్తు మన రాష్ట్రంలో అనంతపురం జిల్లాలో ప్రజాస్వామ్య ప్రక్రియకు విఘాతం కలుగుతోంది. సర్, తాడిపత్రిలో అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో ఒక యూనియన్ పెడితే, అక్కడ ఉన్న సంపన్న వర్గాలు, పలుకుబడి కలిగినటువంటి వారు యూనియన్ పెట్టిన లీడర్ల మీద 307 కేసు పెట్టి 148 మందిని అరెస్టు చేశారు. ఇందులో 42 మంది ఆడవారు ఉన్నారు. 8 మంది గర్భిణీ స్త్రీలు ఉన్నారు. Sir, for the last seven days they are in central jail. ఈ రోజు అఖిలపక్షం తరఫున ఆ జిల్లాలో పెద్ద ఆందోళన జరుగుతోంది. I request you to kindly intervene in the matter. మేము సభను వాయిదాలు వేసుకుంటూ, అంతరాయం కలిగించాలని ఉద్దేశ్యం కాదు. We want to bring this matter to your kind notice. మీరు ఎలా పర్మిట్ చేస్తారో, ఈ హౌస్‌లో డిస్కస్ చేయవలసిందిగా కోరుతున్నాను. అందువలనే అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము.

శ్రీ ఎం.వి.ఎస్. ఎస్. శర్మ :- అధ్యక్షా, విద్యాసంవత్సరం ప్రారంభమై దాదాపు ముగింపుకు వస్తున్నా, పేద డ్వాక్రా మహిళలకు మధ్యాహ్న భోజన పథకమును నిర్వహించడానికి ముందుకు వచ్చిన వాళ్ళకి ఇంత వరకు బిల్లులు చెల్లించలేదు. రాష్ట్రం మొత్తంమీద 8 నెలలుగా హైస్కూళ్ళలో మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన వర్కర్లకు బిల్లులు చెల్లించలేదు. ఇప్పుడేమో ధరలు విపరీతంగా పెరిగినందువలన ఛార్జీలు పెంచడానికి బదులు విద్యార్థికి 3.30 నుంచి 2.30కి ఛార్జీలు తగ్గించాలని నిర్ణయం చేశారు. ఇది అన్యాయమని చెప్పి, అక్కడ కలెక్టరేట్ దగ్గర శాంతియుతంగా ఆందోళన చేస్తున్నటువంటి మహిళలను చాలా దారుణంగా కొట్టారు. ఆ ప్రాంతంలో ఎస్.ఐ. రాంచందర్, తిరుమలరావులు చాలా అసహ్యంగా, నోటితో ఉచ్ఛరించడానికి వీలులేని పదాలు ఉపయోగించడమే కాకుండా, ఆడవాళ్ళ బట్టలు పైకెత్తి కొడితే వాళ్ళే వెళ్ళిపోతారని చెప్పి చాలా అవమానకరంగా మాట్లాడారు. వారిలో 16 మందిని చితక్కొట్టారు. వారంతా ఆస్పత్రి పాలయ్యారు. వెంటనే ఆ ఎస్.ఐ.ల మీద యాక్షన్ తీసుకోవాలని, మధ్యాహ్న భోజన పథకమునకు సంబంధించి ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని చెప్పి మేము వాయిదా తీర్మానం ఇచ్చాము.

## సభా కార్యక్రమం

## ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులపై లాఠీ చార్జ్ – గురించి

MR.CHAIRMAN: I will post that matter for discussion.

శ్రీ బి. మోహన్ రెడ్డి (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్) :- మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి...

MR. CHAIRMAN: Mohan Reddy garu, the House will take up that matter also. Yesterday, I have already given direction to my office. అడ్జర్న్‌మెంట్ మోషన్ క్రింద వచ్చినవాటిని అలౌ చేశాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి :- మీరు డైరెక్షన్ ఇచ్చారు కానీ, ఇప్పుడు దానిమీద మాట్లాడడానికి మాకు అవకాశం ఇవ్వండి.

MR. CHAIRMAN: I will take up the matter with the concerned Minister and post it for discussion.

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి :- అధ్యక్షా, స్కూళ్ళలో వంట చేయడం లేదు...

(సభ్యులు శ్రీ బి. మోహన్ రెడ్డి, శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి వైపుల నుంచి అంతరాయం)

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి (అసెంబ్లీ) :- అధ్యక్షా, ఉస్మానియా యూనివర్శిటీకి సంబంధించిన విషయాన్ని గురించి కూడా చర్చించండి...

(అంతరాయం)

MR.CHAIRMAN: I will take up that matter. Please take your seat. I will post that matter for discussion.

(ఈ దశలో వెంటనే చర్చను చేపట్టకపోవడంతో ప్రతిపక్ష సభ్యులు సర్వశ్రీ ఎం.వి.ఎస్.ఎస్. శర్మ, చుక్కా రామయ్య, పోచిరెడ్డి సుబ్బారెడ్డి, విటపు బాలసుబ్రహ్మణ్యం, కె.ఎస్. లక్ష్మణరావు, మొదలైనవారు తమ నిరసనను వ్యక్తం చేస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు.)

ఉ. 10 .10

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి : రెండూ కలిపి డిస్కషన్ పెట్టండి . ఇప్పుడు కూడా జరుగుతున్నది . ఈ రోజు పేపర్లో ఫోటోలు చూశాము . ఆడవాళ్లను అసభ్యకరంగా కొడుతున్నారు . ఇది పోలీసు దుశ్చర్య . దీనిని తప్పకుండా ఖండించాలి .

MR. CHAIRMAN: I will take up that matter.

(శ్రీ పి. సుబ్బారెడ్డి వెల్ వద్దకు వచ్చి, ''ఈ రోజు ఒక కోటిమంది విద్యార్థులకు వంట చేయబడడంలేదు అందుకు నిరసనగా వాకౌట్ చేస్తున్నాను ' అంటూ సభనుండి వాకౌట్ చేశారు)

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి : అధ్యక్షా, కోర్టు సీరియస్‌గా తీసుకుంది . ఇక్కడ చర్చ పెట్టకపోతే ఎట్లా సార్ ?

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, ఉస్మానియా యూనివర్సిటీలో అమ్మాయిలను చాలా దారుణంగా కాళ్ల మీద కొట్టారు . అదికూడా ఖండిస్తున్నాను . వైజాగ్‌లో జరిగిన దారుణం, శ్రీకాకుళంలో పిల్లలను చంపివేశారు, దీనిపై ప్రభుత్వం ఏమి స్పందించకుండా ఉంటే ఎట్లా ? వెంటనే హోం మినిస్టరుగారిని సభకు పిలిపించండి .

MR. CHAIRMAN: I have already told you that I will take up that matter and you can discuss the matter.

(INTERRUPTIONS FROM SRI T. BHANU PRASAD RAO)

ప్రకటనలు

గవర్నర్ గారి ప్రసంగపాఠం – సవరణల స్వీకరణ గురించి

MR. CHAIRMAN: I am to announce to the House that on 15th February, 2010, His Excellency the Governor of Andhra Pradesh was pleased to address the Members of both the Houses of Legislature. A true copy of the Address has been laid on the Table of the House.

2. I am also to announce to the House that amendments to the Motion of Thanks to H.E. Governor will be received by the Secretary to the State Legislature upto 2.00 p.m., on 17th February, 2010 i.e., today.

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి : అధ్యక్షా, దయచేసి క్వశ్చనవర్ పోస్ట్‌పోన్ చేసి ఇది టేకప్ చేయండి.

MR. CHAIRMAN: I am not postponing the question hour. Let the question hour continue, I will take up the matter at 11' o clock.

SRI K. YADAVA REDDY: The question hour can be postponed. It should be taken up on priority basis. విద్యార్థుల పైన జరుగుతున్న చర్యలపైన ప్రయారిటీ ఇచ్చి చర్చకు పెట్టాలి.

సభా కార్యక్రమం

ఉస్మానియా విశ్వ విద్యాలయపు విద్యార్థులపై లాఠీచార్జ్ గురించి

MR. CHAIRMAN: You are a Member from the ruling party and you have great responsibility in the smooth functioning of the House. Do you want me to adjourn the House? Let the question hour be continued. After the question hour, I will talk to the Floor Leaders and then take up the matter.

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి : క్వశ్చనవర్ లేదు సార్. This should be taken up on priority. ఉస్మానియా, వైజాగ్‌లలో జరిగిన దుశ్చర్యలపైన చర్చకు అనుమతించండి.

MR. CHAIRMAN: At any rate, I cannot allow this and I will not postpone the question hour.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : సార్, ఇది రాష్ట్రంలో ఆడవారిపైన జరుగుతున్న అన్యాయాలు, ఉస్మానియా యూనివర్సిటీ, వైజాగ్‌లలో జరుగుతున్న ఈ దుర్మార్గాలపైన చర్చకు పెట్టండి. వెంటనే హోం మినిస్టరుగారిని పిలిపించండి.

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి : సార్, తమరు ఒక గంట తరువాత క్వశ్చనవర్ తీసుకోవచ్చు కదా ? ఈ విధంగా ఉంటే తప్పుడు సంకేతాలు వెళతాయి . అక్కడి హౌస్‌లో స్టేట్‌మెంట్ ఇచ్చారు . ఈ హౌస్‌లో కూడా ఇవ్వాలి . ప్రయారిటీ బేసిస్‌లో ఇక్కడ కూడా ఇవ్వకపోతే ఎట్లా సార్ ? ఇప్పుడు క్వశ్చనవర్ కుదరదు సార్, తరువాత తీసుకోండి . ఇంత ఘోరమైన దుశ్చర్య జరుగుతున్నది .

MR. CHAIRMAN: I am not postponing the question hour. After the question hour, I will talk to the Floor Leaders and then take up the matter.

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి : విద్యార్థులపైన ఇంత కిరాతకంగా చర్యలు జరుగుతుంటే స్టేట్ గుడ్డిగా ఉంటే ఎట్లా సార్ ? అక్కడ హౌస్‌లో అనుమతించారు . ఇక్కడ ఇవ్వరా ? దయచేసి ప్రజా ప్రతినిధుల వాయిస్ నొక్కవద్దు .

MR. CHAIRMAN: You cannot force the chair.

శ్రీ చుక్కా రామయ్య (నల్గొండ, వరంగల్, ఖమ్మం) : అధ్యక్షా, మీ నుండి హామీ కావాలని కోరుతున్నాము .

MR. CHAIRMAN: What will happen if I take up the matter after completion of the question hour?

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి : ఒక గంట తరువాత క్వశ్చనవర్ తీసుకుంటే ఏమవుతుంది? విద్యార్థుల పైన చాలా కిరాతకంగా జరుగుతోంది . దీనికంటే ప్రయారిటీ లేదు .

MR. CHAIRMAN: There are more issues concerning the people also. I will talk to the Floor Leaders after the question hour and take up the issue.

శ్రీమతి మసాల పద్మజ (అసెంబ్లీ) : అధ్యక్షా, మహిళలపైన జరుగుతున్న అత్యాచారాలకు సంబంధించి స్టేట్‌మెంట్ ఇప్పించండి .

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, వైజాగ్, నిజామాబాద్, ఉస్మానియా యూనివర్సిటీలపైన హోంమినిస్టరుగారు స్టేట్‌మెంట్ చేస్తామని అన్నారు . వారు ప్రస్తుతం ఆ హౌస్‌లో ఉన్నారు . వచ్చిన తరువాత మీరు పర్మిషన్ ఇస్తే ఇక్కడ కూడా స్టేట్‌మెంట్ ఇస్తారు .

MR. CHAIRMAN: That is what I am telling to the Members.

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి : సార్, మాకు తెలిసిన విషయాలు ప్రభుత్వదృష్టికి తేవాలి కదా ?

మిస్టర్ ఛైర్మన్ : క్వశ్చనవర్ తరువాత చెప్పండి . You cannot force the chair like this. I know the rules of the House. After the question hour, I will talk to the Floor Leaders and take a decision in the matter. Please take your seat.

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి : ఫ్లోర్‌లీడర్స్ ఎవరూ దీనికి వ్యతిరేకంగా లేరు సార్ .

శ్రీ బి. మోహన్ రెడ్డి : క్వశ్చనవర్ తరువాత వెంటనే ప్రారంభించండి . మళ్లీ ఫ్లోర్ లీడర్ల డెసిషన్ ఎందుకు ?

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి (కడప, అనంతపూర్, కర్నూల్) : పోలీస్ వెర్సెస్ స్టూడెంట్స్ గా చర్చ తీసుకుందాము .

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి : క్వశ్చనవర్ తరువాత తప్పకుండా స్పష్టమైన ప్రకటన చేయండి . క్వశ్చనవర్ తరువాత తీసుకుంటామని చెప్పండి . ఆ విధంగా హామీ ఇవ్వండి .

( కాంగ్రెస్‌పార్టీ గౌరవ సభ్యుల నుండి అభ్యంతరం )

(అధికార పక్ష సభ్యులు సర్వశ్రీ ఎస్. ఇంద్రసేన్ రెడ్డి, పొంగులేటి సుధాకర రెడ్డి , రుద్రరాజు పద్మ రాజు తదితరులు తమస్థానాల నుండి నిలబడి ఆంధ్రజ్యోతి దినపత్రికలో శాసనమండలి రద్దుకు సంబంధించి ప్రచురించిన అంశంపైన చర్చ చేపట్టాలని పట్టుబట్టారు )

MR. CHAIRMAN: I do not know for whose sake you are fighting? Please take your seats.

SRI PONGULETI SUDHAKAR REDDY (ASSEMBLY) : We are registering our protest and resuming our seats.

MR. CHAIRMAN: I will take up the matter with the Hon'ble Chief Minister. Please take your seats.

ఉ.10.20

(ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

మిస్టర్ చైర్మన్ : నేను ముందే చెప్పాను మీరు అడిగిన దానికి. ఆయన చెప్పిన విషయం వేరు. నేను దాని గురించి చెప్పాను.

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి : సర్, మేము చెప్పిన విషయాన్ని మీరు పరిశీలించండి.

మిస్టర్ చైర్మన్ : క్వశ్చన్ అవర్ తరువాత తీసుకుంటానని చెప్పాను కదా. వాళ్లు అడుగుతున్నది ఆంధ్రజ్యోతి ఇష్యూ గురించి. At this rate, it is very difficult for me to run the House. Now, I will take up the question hour.

( తిరిగి అంతరాయం )

ఆయన చెప్పారు కదా, I will take up the matter with the Floor Leaders.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః సర్, మండలిని రద్దు చేస్తామని మమ్మల్ని భయపెడతారా సర్ ?

మిస్టర్ ఛైర్మన్ ః ఆ విషయం తరువాత మాట్లాడదామని చెప్పాను కదా. Please cooperate with the proceedings of the House and save the time so that we can complete the question hour and go to the next subject.

( తిరిగి అంతరాయం )

తుమ్మితేనే ముక్కు ఊడిపోతుందని అంటే ఎట్లా ? I know there is a procedure. You are all safe, don't worry.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః పెద్దల సభ, పెద్దలు అంటారు. మరి ఆ పెద్దలకు ఇక్కడ గౌరవం లేకపోతే ఎట్లా?

మిస్టర్ ఛైర్మన్ ః ఇది వన్ టు వన్ టాక్ కాదు. మీరు కూర్చోండి.

<u>నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు</u>

<u>డీమ్డ్ యూనివర్సిటీల గుర్తింపు రద్దు</u>

ప్రశ్న నెం. 11 (3744)

సర్వశ్రీ/శ్రీమతి యలమంచిలి వెంకట బాబూ రాజేంద్రప్రసాద్, మసాల పద్మజ, చిగురుపాటి వరప్రసాద్ (కృష్ణా, గుంటూరు) ;

గౌరవనీయులైన ఉన్నత విద్యా శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

(అ) రాష్ట్రంలో ఏవైనా డీమ్డ్ యూనివర్సిటీల గుర్తింపును కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందా;

(ఆ) అయితే రాష్ట్రంలో పనిచేస్తున్న డీమ్డ్ యూనివర్సిటీల జాబితాతోపాటు వివరాలను తెలియజేస్తారా ;

(ఇ) డీమ్డ్ యూనివర్సిటీ హోదా పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎన్ఓసి కోసం దరఖాస్తు చేసిన సంస్థలు ఎన్ఓసిని పొందిన సంస్థల వివరాలేమిటి ;

(ఈ) డీమ్డ్ యూనివర్సిటీల విధానాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా?

ఉన్నత విద్యా శాఖా మంత్రి (శ్రీ డి. శ్రీధర్‌బాబు):

(అ) లేదండి.

(ఆ) రాష్ట్రంలో పనిచేస్తున్న డీమ్డ్ యూనివర్సిటీల వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

| | | |
|---|---|---|
| 1. | రాష్ట్రీయ సంస్కృత విద్యా పీఠం, తిరుపతి | 1961 |
| 2. | శ్రీ సత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్, పుట్టపర్తి | 1981 |
| 3. | ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, హైదరాబాదు | 1998 |
| 4. | నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎక్స్ ఆర్ఇసి), వరంగల్ | 2003 |
| 5. | గీతం విశ్వవిద్యాలయం, విశాఖపట్నం | 2007 |
| 6. | ఐసిఎఫ్ఎఐ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, యూనివర్సిటీ, హైదరాబాదు | 2008 |
| 7. | విజ్ఞాన్ విశ్వవిద్యాలయం, గుంటూరు | 2009 |
| 8. | కోనేరు లక్ష్మయ్య విశ్వవిద్యాలయం, గుంటూరు | 2009 |

(ఇ) రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎన్ఒసి కోసం ఈ క్రింది సంస్థలు దరఖాస్తు చేసాయి

1. స్వీకార్ వికలాంగుల పునరావాస సంస్థ, సికింద్రాబాదు
2. చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, గండిపేట, హైదరాబాదు.
3. శ్రీనిధి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఘటకేసర్, హైదరాబాదు
4. జెబి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ, ఎనికేపల్లి, హైదరాబాదు
5. గోకరాజు రంగరాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ, బాచుపల్లి, హైదరాబాదు
6. సెంట్ మేరిస్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, దేశ్‌ముఖి గ్రామం, నల్గొండ జిల్లా
7. డా. విఆర్‌కె మహిళా ఇంజనీరింగ్ కళాశాల, అజీజ్ నగర్, మోయినాబాదు, రంగారెడ్డి జిల్లా
8. ఎంఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ అండ్ హాస్పిటల్, బాచుపల్లి, రంగారెడ్డి జిల్లా
9. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డవలప్‌మెంట్, రాజేంద్రనగర్, హైదరాబాదు
10. గాయత్రీ విద్యాపరిషత్తు, విశాఖపట్నం
11. విజ్ఞాన్ ఫౌండేషన్ ఫర్ సైన్స్, టెక్నాలజీ అండ్ రీసెర్చ్, గుంటూరు
12. మాంటిసోరి మహిళా కళాశాల, విజయవాడ
13. కోనేరు లక్ష్మయ్య ఇంజనీరింగ్ కళాశాల, వడ్డేశ్వరం, గుంటూరు
14. రాజీవ్‌గాంధీ మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, అండ్ టెక్నాలజీ, నంద్యాల
15. జి. పుల్లారెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, కర్నూలు
16. శ్రీ వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మ్యూజిక్ అండ్ ఆర్ట్స్, టిటిడి, తిరుపతి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సిఫార్సుల ప్రకారం, పై (16) సంస్థలలో ఈ క్రింది 8 సంస్థలకు డీమ్డ్ యూనివర్సిటీ హోదాను ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని ప్రభుత్వం యూనివర్సిటీ గ్రాంట్ల కమిషన్‌ను కోరింది.

1. స్వీకార్ వికలాంగుల పునరావాస సంస్థ, సికింద్రాబాదు
2. చైతన్యభారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, గండిపేట, హైదరాబాదు
3. జెబి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ, ఎనికేపల్లి, హైదరాబాదు
4. గాయత్రీ విద్యాపరిషత్తు, విశాఖపట్నం
5. విజ్ఞాన్ ఫౌండేషన్ ఫర్ సైన్స్, టెక్నాలజీ అండ్ రీసెర్చ్, గుంటూరు
6. మాంటిసోరి మహిళా కళాశాల, విజయవాడ
7. కోనేరు లక్ష్మయ్య ఇంజనీరింగ్ కళాశాల, వడ్డేశ్వరం, గుంటూరు
8. రాజీవ్‌గాంధీ మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, అండ్ టెక్నాలజీ, నంద్యాల

(ఈ) లేదండీ

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్ర ప్రసాద్ : అధ్యక్షా, మంత్రి గారిని డీమ్డ్ యూనివర్సిటీ హోదా పొందడానికి కేంద్ర ప్రభుత్వం నుంచి ఎన్‌ఓసిల కోసం దరఖాస్తులు పొందిన సంస్థలు ఏవంటే, ఇక్కడ జవాబు ఇచ్చారు. 8 సంస్థలకు మన రాష్ట్రంలో డీమ్డ్ యూనివర్సిటీ హోదా ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని యుజిసిని మన ప్రభుత్వం కోరిందని మంత్రి గారు ఆన్సర్ ఇచ్చారు. అంటే ఇవి ఇంకా శాంక్షన్ కాలేదని మంత్రి గారి సమాధానాన్ని బట్టి తెలుస్తోంది. కాని ఆల్‌రెడీ ఈ ఇంజనీరింగ్ కాలేజీలు మావి డీమ్డ్ యూనివర్సిటీలని పత్రికా ప్రకటనలు ఇస్తున్నాయి. ఆ విధంగానే అడ్మిషన్లు కూడా చేస్తున్నాయి. మరి వాటికేమైనా శాంక్షన్లు ఇచ్చారా లేదా? అవి డీమ్డ్ యూనివర్సిటీలా కాదా ? లేక కాలేజీలేనా అని అడుగుతున్నాను.

మంత్రి గారేమో రాష్ట్రంలో డీమ్డ్ యూనివర్సిటీలను రద్దు చేయలేదని అన్నారు. కాని టాండన్ కమిటీ రిపోర్టు ప్రకారం కపిల్ సిబాల్ గారు చాలా స్పష్టంగా ప్రకటించారు, దేశంలో వున్న 140 డీమ్డ్ యూనివర్సిటీలలో 44 డీమ్డ్ యూనివర్సిటీలను రద్దు చేసామని అన్నారు. మన ఆంధ్రప్రదేశ్‌లో విజ్ఞాన్ విశ్వవిద్యాలయాన్ని రద్దు చేసారని స్పష్టంగా ప్రకటించారు. మంత్రి గారు ఇచ్చిన జవాబులో స్పష్టత లేదు. తరువాత రద్దు చేసామని అన్నారు. కేంద్ర మంత్రి గారు ఒక ప్రకటన చేసారు, రాష్ట్ర మంత్రి గారు మరొక ప్రకటన ఇచ్చారు. ఇంజనీరింగ్ కాలేజీల తరహాలో యూనివర్సిటీలను ఇచ్చుకుంటూ పోతే మన విద్యా వ్యవస్థ ఏమైపోతుందో తెలపాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబు : అధ్యక్షా, ఈ రోజు డీమ్డ్ యూనివర్సిటీ స్టేటస్ ఇవ్వడానికి మినిస్ట్రీ ఆఫ్ హ్యూమన్ రిసోర్సెస్ డవలప్‌మెంట్ ద్వారా పూర్తి స్థాయిలో రికగ్నిషన్ వచ్చిన తరువాతనే డీమ్డ్ యూనివర్సిటీ స్టేటస్ న్యాయ పరంగా రావడం జరుగుతుంది. ఈ ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చిన దరఖాస్తులను పరిశీలన చేసి ఎన్‌ఓసిలను పరిశీలన చేసిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం ఒక యూనివర్సిటీ ఏ విధంగా ఉండాలో సిఫార్సు చేస్తూ వుంటుంది.

ఒక వేళ ఆ యూనివర్సిటీ దరఖాస్తు చేసుకున్న 90 రోజులలోగా స్టేట్ గవర్నమెంట్ ఎన్‌ఓసి ఇవ్వకపోతే తిరిగి ఆ యూనివర్సిటీకి సంబంధించిన వారు ఎం హెచ్ ఆర్ డి ని కోరితే ఎన్ ఓ సి లేకుండానే వారికి ఆ హోదా ఇచ్చే అధికారం వుంది. అంటే సెంట్రల్ గవర్నమెంటుకు ఇచ్చే అధికారం వుంది. డీమ్డ్ యూనివర్సిటీల పరంగా

అభ్యంతరాలు వున్నాయో, ఈ రోజు డీమ్డ్ యూనివర్సిటీ హోదాను ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని 8 యూనివర్సిటీలను నేను పేర్కొనడం జరిగింది.

అయితే ఈ 8 యూనివర్సిటీల పరంగా ఎన్ఓసిని ఇచ్చి, ఇచ్చిన వెంటనే ప్రక్రియ ప్రారంభమవుతుందనే ఉద్దేశ్యంతో కొన్ని కాలేజీలు డీమ్డ్ యూనివర్సిటీ పేరు మీద ప్రకటనలు ఇవ్వడం మనం చూస్తున్నాము, పెద్దలు చెప్పడం జరిగింది. టాండన్ కమిటీ ఈ మధ్య రికమండేషన్లను ఇవ్వడం జరిగింది. నేను మొదటి ప్రశ్నకు లేదని ఎందుకు చెప్పానంటే, అధికారికంగా ఎక్కడా ఆర్డర్ పాస్ చేయలేదు. ఫలానా యూనివర్సిటీని కేంద్ర ప్రభుత్వం డీ రికగ్నయిజ్ చేసిందని ఎక్కడా చెప్పలేదు. టాండన్ కమిటీ ఇచ్చిన రికమండేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం కాని, కేంద్ర ప్రభుత్వం కాని స్పందించడం జరిగింది.

ఉ.10.30

There are no official orders that certain Universities have been declared as de-recognised. అందుకోసం మొదటి ప్రశ్నకు జవాబు నేరుగా లేదని చెప్పడం జరిగింది. ఈ రోజు సెంట్రల్ గవర్నమెంట్‌తో కూడా చర్చిస్తున్నాము. సుప్రీంకోర్ట్ ఇచ్చిన ఆర్డర్‌ని పరిశీలన చేస్తున్నామని చెప్పిన తరువాత దాని మీద కొన్ని యూనివర్సిటీస్‌కి సంబంధించిన ప్రతినిధులు సుప్రీంకోర్ట్‌లో తిరిగి దరఖాస్తు పెట్టుకుంటే స్టే ఇచ్చారు. ఇప్పటివరకూ డీమ్డ్ యూనివర్సిటి స్టేటస్ యూజిసి ఇవ్వడం జరిగిందో వాటిపై ఆ విధంగానే స్టేటస్‌కో నడుస్తోంది. గీతం యూనివర్సిటి, విశాఖపట్టణం, ఇక్ఫాయ్ యూనివర్సిటి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌ఓసి ఇవ్వలేదు. 90 రోజుల్లో ఎన్‌ఓసి, ఇవ్వకపోతే సెంట్రల్ గవర్నమెంట్‌లో ఉన్న వారికి అధికారపరంగా ఎన్.ఓసి., ఇవ్వకుండా డీమ్డ్ యూనివర్సిటి స్టేటస్ ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలో ఇష్టారాజ్యంగా ఎవరికివారు డీమ్డ్ యూనివర్సిటి అని పేర్కొంటున్నారని తెలుసు. సెంట్రల్ గవర్నమెంట్ కమిటి రెకమెండేషన్స్ మేరకు ముందుకు పోవాలని ఆలోచన ఉంది. సుప్రీంకోర్ట్ ఆదేశాల మేరకు ముందుకు పోయే ప్రయత్నం చేస్తుందని తిరిగి సుప్రీంకోర్ట్‌కి తెలియచేసినప్పుడు ఈ విధమైన న్యాయపరమైన కొన్ని ఇబ్బందులు వచ్చాయని స్పష్టంగా చెప్పడం జరిగింది. డీమ్డ్ యూనివర్సిటీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా చెప్పడం జరుగుతుంది. చాలా మందికి తెలుసు. ఈ రోజు విద్యా సంస్థల్లో పని చేస్తున్న టీచర్స్ ఇబ్బందులు తెలుసు. కొన్ని యూనివర్సిటీలను నెట్‌లో పెట్టడంతో యూ.జి.సి పూర్తి స్థాయిలో దానికి లీగాల్టీ ఇవ్వకపోవడంతో కన్‌ఫ్యూజన్ ఏర్పడింది. తిరిగి యుజిసిని కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ క్లారిఫికేషన్ అడిగితే, మేము డెట్ క్లియర్ చేసిన కొన్ని యూనివర్సిటీల విషయంలో పూర్తి స్థాయిలో ఏకీభవించడం లేదు కాబట్టి వాటిని నెట్‌లో పెట్టడం జరిగిందిని చెప్పారు. ఈ స్పష్టతను మేము కూడా యు.జి.సి., పరంగా కోరుతున్నాము. మినిస్ట్రీ ఆఫ్ హ్యూమన్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్‌తో ఐదు సార్లు కరెస్పాండెన్స్ చేసి కొన్ని యూనివర్సిటీల విషయంలో వచ్చిన అభ్యంతరాలను స్కూల్ ఎడ్యుకేషన్‌పరంగా ఉన్న ప్రధాన సమస్యలను పరిష్కారం చేయాలనే ఉద్దేశ్యంతో ఖచ్చితంగా ఒక మంచి నిర్ణయం తీసుకోవాలని ఉన్నాము. ఫేక్ డిగ్రీలు, ఫేక్ సర్టిఫికేట్లు రావద్దని వారు చెప్పినదా నికి వ్యాలిడిటీ తేవాలనే ఉద్దేశ్యంతోనే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలియచేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు (విశాఖపట్నం) : అధ్యక్షా, ప్రశ్న వేసిన వారికే సప్లిమెంటరీ వేసే అవకాశం ఇవ్వండి. తరువాత మిగిలిన వారికి ఇచ్చే సాంప్రదాయాన్ని కొనసాగించండి.

MR. CHAIRMAN: That's why, I have directed the Minister concerned to give answer straight away to the supplementary question put by the Member concerned.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ : మంత్రిగారు ఇక్కడ 8 కాలేజీలను యుజిసికి రెకమెండ్ చేసామన్నారు. మంత్రిగారు చెప్పిన జవాబు ప్రకారంగా ఇంకా అనుమతి రానట్లు ఉంది. బయట వీరు తమ కాలేజీలను విశ్వవిద్యాలయాలని ప్రకటించుకుంటున్నాయి. ఈ 8 కాలేజీలు యూనివర్సిటీలా, కాదా అనేది స్పష్టంగా రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలి. కాకపోతే వారు యూనివర్సిటీలని చెప్పి ప్రకటించుకుంటున్నారు. దాని మీద రాష్ట్ర ప్రభుత్వ చర్యలు ఏమిటి?

శ్రీ పాలడుగు వెంకట్రావు: అధ్యక్షా,....

డా. మసాల పద్మజ : అధ్యక్షా, తరువాతి సిగ్నెటరిని నేనే. కాబట్టి నాకు అవకాశం ఇవ్వండి. ఇందాకే మా గౌరవ లీడర్ ఆఫ్ ది అపోజిషన్ కూడా చెప్పారు. ....

శ్రీ పాలడుగు వెంకట్రావు: అధ్యక్షా, ....

శ్రీ దాడి వీరభద్రరావు: క్రితంసారి కుడా ఈ డిస్కషన్ జరిగింది. ప్రశ్న వేసిన వారికి అవకాశం లేకుండా ఇతరులకి ఈ ఫ్లోర్‌లో అవకాశం ఇస్తున్నారు. దానికి నిరసనగా మా పార్టీ తరఫున మేము వాకౌట్ చేస్తున్నాము.

(తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ పాలడుగు వెంకట్రావు (అసెంబ్లీ) : అధ్యక్షా, ఒకసారి ప్రశ్న వేసిన తరువాత అది ప్రాపర్టీ ఆఫ్‌ది హౌస్ అవుతుంది. ప్రియారిటినిబట్టి ఇవ్వడం జరుగుతుంది. దానిని ఇంత సీరియస్‌గా తీసుకోవలసిన అవసరం లేదు. అనేక సార్లు అపోజిషన్ లీడర్ ఇంటర్‌ఫేర్ అవుతారు. కాదనడం లేదు. మంత్రిగారు చెప్పిన సమాధానంలో ఒక విషయం స్పష్టంగా అర్ధమవుతోంది. ఎవరయితే ఈ రాష్ట్రంలో వ్యాపారం చేస్తూ డీమ్డ్ యూనివర్సిటీకి అప్లికేషన్ పెట్టిఉన్నారో వారందరూ ఎడ్యుకేషన్‌ని వ్యాపారంగా చేసుకున్న పెద్దలు. ఇందులో రహస్యం లేదు. డీమ్డ్ యూనివర్సిటీస్‌కి ఒక స్టేటస్ బయట ఉండాలి. వీరు వ్యాపారం చేయరు. ఎవరి దగ్గర డబ్బులు తీసుకొని చదువు నేర్పరు. ఖచ్చితంగా డబ్బులు ఎక్కడయినా, మొబిలైజ్ చేసి విద్యా రంగానికి ఉపయోగపడతారనే మాట ఉండాలి. ఉదాహరణకి దుర్గాబాయిదేశ్‌ముఖ్ సంస్థ ఉంది. వారు ముందుకు వచ్చి డీమ్డ్ యూనివర్సిటీ కావాలని అంటే అర్థం ఉంది. యూనివర్సిటీని ఛాలెంజ్ చేసేవారు, ఎడ్యుకేషన్‌ని తమ సొంత పెట్టుబడిగా పెట్టుకునే సంస్థలు ఉన్నాయో, అటువంటి వారికి ఎడ్యుకేషన్‌ని అప్పచెప్పిన తరువాత వారంతా బజార్లో వ్యాపారం చేసుకుంటూ ఉంటే ఇంకా పెద్ద వ్యాపారం చేసుకోవడానికి వారికి డీమ్డ్ యూనివర్సిటీ ఇస్తున్నాము. వారికి ఇవ్వవలసిన అవసరం లేదు.ఆల్‌రెడి మనకు యూనివర్సిటీలు ఉన్నాయి. దీనిని రెవ్యూ చేయవలసిన అవసరం ఉంది. ఎడ్యుకేషన్‌ని వ్యాపారంగా చేసే అవకాశం ఇవ్వవద్దని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : తమిళనాడులో జరిగింది. డీమ్డ్ యూనివర్సిటి......

శ్రీ బి. మోహన్ రెడ్డిః ఈ డీమ్డ్ యూనివర్సిటీలకు ఒక పద్ధతి ఉందా?

మిస్టర్ ఛైర్మన్ః సబ్జక్ట్‌కి రండి

శ్రీ బి. మోహన్‌రెడ్డి ః అధ్యక్షా, దీనికి ఒక పద్ధతి ఉండాలి. రెండవ విషయం, డీమ్డ్ యూనివర్సిటీలుగా ప్రభుత్వం గుర్తించి ఇచ్చిన లిస్ట్ మా వద్ద ఉంది. దానిలో టీచర్లు.......

మిస్టర్ ఛైర్మన్ః ఇంకా 9 ప్రశ్నలు ఉన్నాయి. నేను ఇంక మీకు అలౌ చేయను.

సప్లిమెంటరీ వేయండి. ఇవన్నీ గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపేటప్పుడు, జనరల్ బడ్జట్ డిస్కషన్‌లో మాట్లాడవచ్చు.

శ్రీ బి. మోహన్‌రెడ్డి ః డీమ్డ్ యూనివర్సిటీలో టీచర్స్‌ని రివర్ట్ చేశారు. ఆ పద్ధతి ఏమిటని అడుగుతున్నాను. వారే ఆర్డర్స్ ఇచ్చారు. వారే ఇలా చేస్తే టీచర్స్ ఎలా బ్రతకాలి? వీరేమైనా దొంగలా?

( అంతరాయం )

నన్ను అడగనివ్వరు. నేను ఏమి మాట్లాడాను. కావాలంటే రికార్డ్స్ తీయండి. నన్ను పూర్తిగా అడగనివ్వరు.

( అంతరాయం )

డెక్కన్ యూనివర్సిటీ అన్నారు. వీటన్నింటికి జవాబు చెప్పమనండి.

శ్రీ విటపు బాల సుబ్రహ్మణ్యంః ఒక దొంగ సర్టిఫికేట్‌కి రూ.50,000 వసూలు చేసిన పరిస్థితి ఉంది. అటువంటి వారిని అకామడేట్ చేసే ప్రయత్నం జరుగుతోంది. ఆ విషయాలను చెప్పమనండి.

శ్రీ బి. మోహన్‌రెడ్డిః అన్నీ చెక్ చేశారు. హాల్‌టికెట్లు, అటెండెన్స్ అన్నీ అయిన తరువాత అనుమతి ఇచ్చారు. తరువాత వారికి రివర్షన్ ఇస్తే ఒక కలం పోటుతో వారంతా రోడ్ల మీద పడి ఉన్నారు. ప్రభుత్వం లక్షలాది రూపాయల విలువైన పాఠశాలలను వదిలి కోర్ట్ చుట్టూ వెళుతోంది. ఎందుకు ఇలా జరుగుతోంది. ఒక పద్ధతి ప్రకారంగా డీమ్డ్ యూనివర్సిటీలకు రికగ్నిషన్ ఇస్తే బాగుంటుందని చెబుతున్నాను.

MR.CHAIRMAN: That's why, in order to satisfy all of you, I request all the Members to cooperate with the Chair so that I can accommodate the other Members.

ఉ.10.40

శ్రీ చుక్కా రామయ్య ః అధ్యక్షా, టాండన్ కమిటీ సిఫారసుల ప్రకారం మన రాష్ట్రంలో ఉన్న విజ్ఞాన్ యూనివర్సిటీని కూడా 44 డీ-రికగ్నైజ్డ్ డీమ్డ్ యూనివర్సిటీలలో చేర్చారు. అక్కడ కనీసం 30 వేల మంది విద్యార్థులున్నారు. ఏమైనా అయితే, ఆ పిల్లల యొక్క భవిష్యత్ గురించి రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తున్నదా? ఆ పిల్లలను ఏ విధంగా అకామిడేట్ చేయాలి? ఈ డీ-రికగ్నైజ్డ్ డీమ్డ్ యూనివర్సిటీలలో చదువుతున్న విద్యార్థుల యొక్క ప్రయోజనాలను కాపాడటానికి ప్రభుత్వం దగ్గర ఎటువంటి చర్యలున్నాయో తెలియచేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుచున్నాను.

(టీచర్ ఎం.ఎల్.సీలందరూ ఎవరికి వారు అనుబంధ ప్రశ్నలు అడగటానికి అవకాశం ఇవ్వమని వారి వారి సీట్ల నుండి అడిగారు. )

మిస్టర్ చైర్మన్ ః ఎవరో ఒకరు అడగండి. ఇప్పటికే గంటన్నర అయిపోయింది. ఇంకా ఒకటవ ప్రశ్న సమాధానంలోనే ఉన్నాం. అందరూ అడిగితే ఎట్లా? I will call all. Please sit down.

శ్రీ దాచూరి రామిరెడ్డి (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) ః అధ్యక్షా, సప్లిమెంటరీ సూటిగా అడుగుతున్నాను. తమిళనాడు రాష్ట్రంలో కాని, ఇతర రాష్ట్రాలలో కాని ఉన్న డీమ్డ్ యూనివర్సిటీలు ఇచ్చిన సర్టిఫికేట్లను అబెయన్స్‌లో పెట్టారు. ఏ యూనివర్సిటీ సర్టిఫికేట్ల ఆధారంగా ఉపాధ్యాయులను రివర్షన్ చేశారో, ఫేక్ సర్టిఫికేట్లను ఎట్లా గుర్తిస్తున్నారో తెలియచేయమని కోరుతున్నాను. హైదరాబాదులోని తాజమహల్ హోటల్‌లో రూ.50 వేలకు సర్టిఫికేట్ అమ్మితే అవి కొనుక్కొని 24 గంటలలో ఉద్యోగాలు సంపాదించిన వారికి, కష్టపడి డీమ్డ్ యూనివర్సిటీలలో చదివిన వారికి తేడా లేకుండా ఒకే గాటన కట్టివేస్తున్నారు. కాబట్టి, అటెండెన్స్‌తో సహా మొత్తం రికార్డులను పరిశీలాంచాలి. సంబంధిత ఉపాధ్యాయులు అక్కడ చదువుతున్నారా, లేక పాఠశాలలోనే ఉన్నారా అనేది పరిశీలించడానికి, జరిగిన మొత్తం సంఘటన మీద ఒక విచారణ కమిటీని వేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి ః అధ్యక్షా, తమిళనాడులో వినాయక మిషన్ అనే డీమ్డ్ యూనివర్సిటీకి సంబంధించి పాఠశాల విద్యలో పెద్ద గందరగోళం జరుగుతోంది. వినాయక మిషన్ జారీ చేసిన సర్టిఫికేట్లన్నీ టోటల్‌గా బోగస్‌వని చెప్పి సంబంధిత ఉపాధ్యాయులకు రివర్షన్లు కూడా ఇవ్వడం జరిగింది. యూజీసి గుర్తింపు ఇచ్చిన తరువాత సంబంధిత ఇనిస్టిట్యూట్‌కు సర్టిఫికేట్లు జారీ చేసే అర్హత ఉంటుందా? లేదా? ఈ వినాయక మిషన్‌కు 2004-05 మధ్యన యూజీసీ అనుమతి లేదని నెట్‌లో పెట్టారు. మిగతా కాలంలో అనుమతి ఉందన్నారు. ఇది వాస్తవమా? కాదా? మంత్రి గారు సమధానం చెప్పవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

డా. కె. నాగేశ్వర్ (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) ః అధ్యక్షా, డీమ్డ్ యూనివర్సిటీగా ఎన్‌వోసీ ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర ఉన్న మార్గదర్శక సూత్రాలు ఏమిటి అనేది మొదటి ప్రశ్న? రెండు, There is mush-rooming growth of Deemed Universities కనుక multi disciplinary Institutions ఉంటేనే డీమ్డ్ యూనివర్సిటీలుగా గుర్తింపు ఉండాలని **యశ్‌పాల్ కమిటీ** చాలా స్పష్టంగా చెప్పింది. ఐఐటీలు కూడా multi disciplinary Institutions గా ఉండాలని చెప్పింది. యశ్‌పాల్ కమిటీ రికమండేషన్స్‌కు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్‌వోసీలు ఇవ్వడానికి మార్గదర్శక సూత్రాలను ఏమైనా సవరించిందా? స్టాండర్డ్స్ అసలు పాటించడం లేదని, అకౌంట్‌బిలిటీ లేదని, అడ్మిషన్ల ప్రక్రియ ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారనీ, ఇంకా అనేక అంశాలను **టాండన్ కమిటీలోను**, యశ్‌పాల్ కమిటీలోను లిస్ట్ అవుట్ చేశారు. వీటి ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌వోసీ ఇచ్చే విధానాన్ని, మార్గదర్శక సూత్రాలను ఏమైనా సవరించిందా? సమాధానం తెలియచేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

MR. CHAIRMAN: In view of the importance and seriousness of the subject raised by the Hon'ble Members, I will convert it into a Short Discussion and take-up for discussion at an appropriate time so that the other Members can also participate in it

and offer their suggestions. Therefore, the Hon'ble Minister need not give any reply now to the questions raised by the Members.

As the Home Minister is to attend the Assembly to give a statement, now I will take-up the Question No. 9 pertaining to the Home Department.

శ్రీమతి పి. సబితా ఇంద్రా రెడ్డి : అధ్యక్షా, అసెంబ్లీలో స్టేట్‌మెంట్ ఇవ్వవలసి ఉంది కాబట్టి ముందుగా ప్రశ్నకు సమాధానం ఇవ్వడం కోసం అనుమతి కోరడం జరిగింది. అనుమతి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

## రిలయన్స్ ఆస్తులపై దాడులు

ప్రశ్న నెం. 19 (3539)

సర్వశ్రీ పొట్ల నాగేశ్వరరావు (ఖమ్మం), దాడి వీరభద్రరావు, యలమంచిలి వెంకటబాబు రాజేంద్ర ప్రసాద్;

అ) 2010, జనవరిలో రిలయన్స్ ఆస్తులను దహనం, ధ్వంసం చేసిన అనేక సంఘటనలు జరిగిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, వివరాలతోపాటు రిజిష్టరు అయిన కేసులు ఎన్ని, అరెస్టు అయిన వ్యక్తులు ఎంతమంది, ఇంకా అరెస్టు కావాల్సిన వ్యక్తులు ఎంతమంది;

ఇ) అరెస్టయినవారిలో ఆసుపత్రులలో చేరి జైలుకు వెళ్లకుండా తప్పించుకున్న వారు ఎంతమంది;

ఈ) ఆసుపత్రిలో ఉన్న రోజుల సంఖ్యతోపాటు వ్యాధి వివరాలతో విడివిడిగా వ్యక్తుల వారీగా వివరాలేమిటి;

ఉ) ఆ విధంగా ఆసుపత్రిలో చేరడంలో వాస్తవికతను పరిశీలించడానికి తీసుకున్న చర్యలేమిటి?

హోం శాఖ మంత్రి (శ్రీమతి పి. సబితా ఇంద్రా రెడ్డి):

అ) అవునండీ.

ఆ) వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

| రిజిష్టరైన కేసుల సంఖ్య | అరెస్టయిన వ్యక్తుల సంఖ్య | ఇంకా అరెస్టు చేయాల్సిన వ్యక్తుల సంఖ్య |
|---|---|---|
| 233 | 1208 | 400 |

ఇ) 12 మంది వ్యక్తులు ఆసుపత్రులలో చేరారు.

ఈ) విడివిడి వ్యక్తుల వారీగా వివరాలను సభా సమక్షంలో ఉంచడమయినది.

(అనుబంధం)

ఉ) సంబంధిత ఆసుపత్రుల రికార్డులను తనిఖీ చేయడమయింది. అవి వాస్తవమని తెలియవచ్చింది.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, ప్రశ్న అడిగిన సభ్యులు సభలో లేరు. వాళ్లు వాకౌట్ చేసిందే ఈ సమస్య మీద కాబట్టి తరువాత ఏమైనా ఇబ్బంది వస్తుందేమో ఆలోచించండి.

MR. CHAIRMAN: After the statement given by the Hon'ble Home Minister in the Assembly, she will also give a similar statement in this House.

SMT. P. SABITHA INDRA REDDY: O.K. Sir, again I will give a statement in this House.

<u>చేనేత కార్మికులకు ఎస్.ఆర్.ఇ.జి.పి.</u>

ప్రశ్న నెం. 12 (3637)

సర్వశ్రీ గుండుమల తిప్పేస్వామి (అసెంబ్లీ), కందుల లక్ష్మీదుర్గేష్ ప్రసాద్ (అసెంబ్లీ);

గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) చేనేత కార్మికులకు ఎన్ఆర్ఇజిపిని (జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం) అమలు చేసే ప్రతిపాదనలు ఉన్నాయనే విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, వాటి విధివిధానాలేమిటి?

గ్రామీణాభివృద్ధి, ఐకెపి, పింఛన్లు, ఎస్‌హెచ్‌జిఎస్, ఎన్ఆర్ఇజిపి శాఖ మంత్రి (శ్రీ వట్టి వసంత కుమార్):

అ) ఎన్ఆర్ఇజిపి క్రింద పనిచేయాలని వాంఛిస్తున్న ఏదేని గ్రామీణ కుటుంబానికి వేతన ఉపాధిని కల్పించడమవుతున్నది. అందువల్ల, చేనేత కార్మికులు కాయకష్టం చేయాలనుకుంటే ఎన్ఆర్ఇజిపి క్రింద ఆ పని చేయవచ్చు.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ గుండుమల తిప్పేస్వామి : అధ్యక్షా, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మన రాష్ట్రంలో చాలా బ్రహ్మాండంగా జరుగుతోంది కాబట్టి ప్రభుత్వానికి, మంత్రి గారికి ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. ఉపాధి హామీ పథకం ద్వారా వ్యవసాయ కూలీలకు మాత్రమే ఉపాధి లభిస్తుంది. చేనేత కార్మికులు సరైన కూలీ గిట్టుబాటు కాకుండ ఉండడం వల్ల ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అలాంటి చేనేత కార్మికులు కూడా గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి కల్పించమని ప్రభుత్వాన్ని అడుగుతున్నారు. చేనేత కార్మికులు కాయకష్టం చేయాలనుకుంటే ఎన్ఆర్ఇజిపి క్రింద పని చేయవచ్చని మంత్రి గారి సమాధానంలో ఉంది. వారు ఇప్పుడు చేనేత వృత్తిలో కాయకష్టం చేస్తున్నారు. మంత్రి గారేమో వ్యవసాయ కూలీలకు మాత్రమే ఉపాధి హామీ పథకం వర్తిస్తుందని అంటున్నారు. చేనేత కార్మికులు చేనేత వృత్తిలో కాయకష్టం తప్పకుండా చేస్తున్నారు.

అటువంటి చేనేత కార్మికులకు ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధిని కల్పించమని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ కందుల లక్ష్మీదుర్గేష్ ప్రసాద్ : అధ్యక్షా, ఏ చిన్న పాటి వర్షం వచ్చినా లేక ప్రకృతి వైపరీత్యాలు వచ్చినా కూడా ఆ పరిసర ప్రాంతాలలోకి నీరు రావడం వల్ల నేల మగ్గాలపై పని చేస్తున్నటువంటి చేనేత కార్మికులకు పని ఉండడం లేదు. అందువల్ల, ఈ ఉపాధి హామీ పథకం క్రింద చేనేత కార్మికులకు కూడా ఒక స్పెషల్ ప్యాకేజీని ఏర్పాటు చేసే అవకాశాన్ని పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లీ) : అధ్యక్షా, చేనేత కార్మికులు పని లేని సందర్భంలో ఉపాధి హామీ పథకం క్రింద పనిచేస్తామని అధికారులకు దరఖాస్తులు పెట్టుకున్నా చేనేత కార్మికులకు ఈ పథకం వర్తించదు కాబట్టి జాబ్ కార్డులు ఇవ్వమని అంటున్నారు. చేనేత కార్మికులు కూడా ఈ పని చేయదలచుకుంటే అభ్యంతరం లేదని ప్రభుత్వం ఒక జీవో జారీ చేస్తే చేనేత కార్మికులు కూడా ఉపాధి హామీ పథకం క్రింద ఉపాధి కొరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. అప్పుడే వారికి పని దొరుకుతుంది కాబట్టి స్పెషల్‌గా ఒక జీవో జారీ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

ఉ. 10.50

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద గతంలో నేను చెప్పినదానిపై మంత్రిగారు స్పందించారు. నేను వారిని కోరేదేమంటే కొన్ని పాఠశాలలో, గ్రామాల మధ్యలో కొన్ని పాడుబడ్డ బావులు ఉన్నాయి. వాటిని పూడ్చడానికి ఈ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద వాటిని పూడ్చే అవకాశమున్నదా? లేదా?

శ్రీ వట్టి వసంతకుమార్: అధ్యక్షా, ఎన్‌ఆర్‌ఇజిపి పథకాన్ని 2005 వ సంవత్సరంలో ఈ దేశంలో కేవలం నిరుపేద వర్గాలలోనే కాకుండా దారిద్ర్యరేఖకు ఎగువన ఉన్న వారికి కూడా పనిచేసుకోవడానికి సిద్ధంగా ఉన్నాము, పని కల్పించండి అనేవారికోసం పనిని కల్పించే హక్కుని పార్లమెంట్ ఎనాక్ట్‌మెంట్ ద్వారా కల్పించడం జరిగింది. గౌరవ సభ్యులు తిప్పేస్వామిగారు మాట్లాడుతూ ఇది కేవలం వ్యవసాయ కార్మికులకి ఉపయోగపడుతుందని నేను సమాధానంలో చెప్పానని అన్నారు. దయచేసి నేను చెప్పిన సమాధానం మరోసారి చూడండి. ఎన్‌ఆర్‌ఇజిపి క్రింద పనిచేయాలని వాంఛిస్తున్న ఏదేని గ్రామీణ కుటుంబానికి వేతన ఉపాధిని కల్పించడమవుతున్నది. This particular programme only confines to rural areas. అర్బన్ ఏరియాల్లో చెయ్యడానికి లేదు. కానీ, ఏ గ్రామంలోనైనా, ఏ కుటుంబంలోనైనా సరే చేనేత కార్మికులు కావచ్చు, వ్యవసాయ కార్మికులు కావచ్చు, మరే ఇతర కార్మికులైనా పనిచేసుకోవడానికి సిద్ధంగా ఉన్నాను, నాకు పని కల్పించమంటే అటువంటి వారికి వంద రోజులపాటు పని కల్పించే బాధ్యతని ప్రభుత్వం తీసుకుంటుంది. వంద రోజుల పనిహక్కుని ఇవ్వడం జరిగిందని గౌరవ సభ్యులకు మనవి చేసుకుంటున్నాను. గౌరవ సభ్యులు దుర్గేష్ గారు ఒక సలహా ఇచ్చారు. వర్షాకాలంలో ట్రెడిషనల్‌గా పనిచేసుకుంటున్న చేనేత కార్మికుల విషయంలో లోతుగా ఉన్న గుంటలలో నీళ్లు వచ్చేసి ఇబ్బందిగా ఉంటోంది కాబట్టి చేనేత కార్మికులకు కూడా జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం వర్తింపచేయమని కోరారు. హాండ్‌లూమ్స్ డిపార్టుమెంటు ద్వారా సహాయం చేయమని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. అయితే, కేంద్ర ప్రభుత్వం ఏవైతే పర్మిటెడ్ వర్క్స్ జాబితాలో పెడుతుందో వాటిని మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడానికి అవకాశముంటుంది. పర్మిటెడ్ వర్క్స్ కానివాటిని

రాష్ట్ర ప్రభుత్వం చేపడితే కేంద్రం నుండి రావలసిన ప్రతి రూపాయిని కూడా ఆపివేయడం జరుగుతుంది. ఈ విషయమై మనకు గతంలో ఇందిరమ్మ హౌసింగ్ ప్రోగ్రామ్ విషయంలో అనుభవమయినది. ఇందిరమ్మ హౌసింగ్ ప్రోగ్రామ్‌లో ఇళ్లు కట్టుకోవడానికి మూడువేల రెండు వందల రూపాయలను మనం అనుసంధానం చేస్తే దానిని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి రాష్ట్రానికి రావలసిన ఫండ్స్‌ను ఆపివేయడం జరిగింది. అప్పటినుండి మనం ఎటువంటి కంప్లైంట్స్‌కి ఆస్కారం ఇవ్వకుండా ఏవైతే పర్మిటెడ్ వర్క్స్ ఉన్నాయో వాటిని మాత్రమే మన రాష్ట్రంలో చెయ్యడం జరుగుతోంది.

ప్రస్తుతానికి 8 కేటగిరీలకు సంబంధించిన పనులకు మనకు కేంద్రం నుండి పర్మిషన్ వచ్చింది. వాటిలో water conservation, water harvesting, drought including afforestation, free plantation, irrigation canals including micro and minor irrigation works, provision of irrigation facilities, horticulture, plantation, land development facilities on land owned by the households belonging to SC, ST and BPL families or the beneficiaries of the land revenue or the beneficiaries of IAY etc. ప్రస్తుతానికి ఈ పనులను మనం టేకప్ చేస్తున్నాము. గౌరవ సభ్యులు సుధాకర రెడ్డిగారు కోరినట్లు పాడుబడిన బావులను పూడ్చే ప్రయత్నం చేయమన్నారు. మరికొంతమంది సభ్యులు కూడా ప్రస్తుతం ఉన్న కరవు పరిస్థితులలో బావులలోని నీరు కిందవరకు వెళ్లిపోయాయి, అందులోనుండి మరికొంత పూడిక తీస్తే బాగుంటుందని సలహాలు ఇచ్చారు. వీటన్నింటినీ మేము ఆల్‌రెడీ పర్మిటెడ్ లిస్టులో చేర్చాము. వాటిని తప్పకుండా చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : సర్, నా ప్రశ్నకు సూటిగా సమాధానం రాలేదని నా అభిప్రాయం . చేనేత కార్మికులు ప్రభుత్వం అనుబంధ పనులకు అవకాశమివ్వమని వెడితే వారిని రెఫ్యూజ్ చేశారు. ఇది నిజమా? కాదా? చేనేత కార్మికులకు జాబ్ కార్డ్స్ ఇస్తారా? ఇస్తే, ప్రభుత్వ పరంగా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చే ఆలోచన ఉన్నదా? ఉంటే ఎప్పటివరకు ఇస్తారనే విషయాన్ని తెలియచేయవలసిందిగా గౌరవ మంత్రిగారిని తమద్వారా కోరుతున్నాను.

శ్రీ వట్టి వసంతకుమార్ : ఒక చేనేత కార్మికులే కాదు, ఏ కార్మికుడైనా నేను పని చేసుకుంటాను జాబ్ కార్డు ఇవ్వండి అని అడిగితే ప్రతి ఒక్కరికీ పని ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉన్నదని మనవి చేస్తున్నాను. ఒకవేళ అటువంటి సందర్భాలు ఉన్నట్లైతే, సభ్యులు మా దృష్టికి తీసుకురావలసిందిగా కోరుతున్నాను. ఇప్పటికీ ఈ రాష్ట్రంలో కోట్లాది జాబ్ కార్డులు ఇవ్వడం జరిగింది. It is a continuous process. మన రాష్ట్రంలో ఫలానా వారికే జాబ్ కార్డులు ఇస్తామనేది లేదు. ఎంతమంది ఎప్పుడు డిమాండ్ చేసినా ఇచ్చే కార్యక్రమం ఈ రాష్ట్రంలో నడుస్తోంది. దయచేసి ఈ విషయమై ఎటువంటి అపోహలు అక్కరలేదు. ఇప్పటివరకు ఈ రాష్ట్రంలో 1,16,80,000 మందికి జాబ్ కార్డులు ఇవ్వడం జరిగింది. మేము గౌరవ సభ్యులకు తెలియచేసేదేమంటే ఎక్కడైనా ఇటువంటి ఇన్‌సిడెంట్స్ ఉంటే మా దృష్టికి తీసుకురండి. మేము తప్పకుండా వెంటనే తగుచర్యలు తీసుకుని వాళ్లందరికీ ఉపాధి కల్పించే కార్యక్రమం చేపడతాము.

శ్రీ పి. వేణు గోపాల్‌రెడ్డి : అధ్యక్షా, ఇంతకు ముందు మంత్రిగారు కేంద్రప్రభుత్వం గైడ్‌లైన్స్ ప్రకారం చేసే కార్యక్రమాలు చెప్పారు. చాలా సంతోషం. ఆయన చెప్పినదాంట్లో మొక్కల పెంపకం విషయమై, గుంతలు తీయడానికి డబ్బు ఇచ్చారు, మొక్కలు నాటడానికి డబ్బు ఇచ్చారు కానీ నీళ్లు పోయడానికి డబ్బు ఇవ్వలేదు. అనంతపురం జిల్లాలో రెండువందల ఎకరాలలో జిల్లా కలెక్టరు, ఆఫీసర్లు అందరూ వెళ్లి మొక్కలు నాటే పనులు

మొదలు పెట్టారు. కానీ, రెండు నెలల తర్వాత నీళ్లు పోయడానికి ప్రొవిజన్ లేదని అన్నారు. తరువాత ఆ మొక్కలు ఎండిపోయాయి. గతంలో జరిగిన డిఆర్‌సి మీటింగ్‌లో కూడా అన్నిటికీ ప్రొవిజన్ ఉంది కానీ, నీళ్లు పోయడానికి ప్రొవిజన్ లేదనే మాట చెప్పారు. ఇంతకన్నా రూల్స్ రెగ్యులేషన్స్ ఏముంటాయో నాకు తెలియదు. దయచేసి మంత్రిగారు నాటిన మొక్కలకు నీళ్లు పోయడానికి ప్రొవిజన్ కల్పించవలసిందిగా, అందుకు తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. భానుప్రసాదరావు : గౌరవ మంత్రిగారు చెబుతూ బావులు త్రవ్వడానికి కూడా ప్రొవిజన్ ఉందని చెప్పారు. మా జిల్లాలో అయిదారు మీటర్లు త్రవ్వాక hard rock, hard soils వస్తున్నాయి. కాబట్టి వాటిని కూడా ఈ పథకంలో ఇన్‌క్లూడ్ చెయ్యవలసిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వట్టి వసంతకుమార్ : మేము ఈ పథకంలో మిగతా శాఖలను కూడా కోఆర్డినేట్ చెయ్యడం జరుగుతోంది. మొక్కల పెంపకం విషయమై హార్టికల్చర్ డిపార్టుమెంట్ మూడు సంవత్సరాలపాటు వాటికి నీళ్లు పోసి పెంచడానికి అనుమతి ఉన్నది. It is permissible work. భానుప్రసాద్ గారు చెప్పినట్లు మేము ఎగ్జిస్టింగ్ బావుల పూడికతీతకు పర్మిషన్ ఇచ్చాము. ఈ పథకంలో ఎక్కడైనా త్రవ్వేటప్పుడు రాయి తగిలితే మెషినరీ వాడడానికి అనుమతి లేదు. ఇది మాత్రం చాలా ఖచ్చితమైన రూలు. దాన్ని ఎట్టిపరిస్థితులలోనూ పాటించవలసిన అవసరం ఉన్నది. ఏవైనా పర్టిక్యులర్ ఇష్యూస్ ఉంటే మా దృష్టికి తీసుకురండి. We will try to accommodate.

<u>ప్రకాశం జిల్లాలోని సింగరాయకొండ – ఊళ్లపాలెం రోడ్డుకు మరమ్మత్తులు</u>

ప్రశ్న నెం. 13 (3639)

శ్రీ దాచూరి రామిరెడ్డి;

గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా ;

అ) ప్రకాశం జిల్లాలోని సింగరాయకొండ, ఊళ్ల పాలెంల మధ్య వున్న తారురోడ్డు తీవ్రంగా పాడైపోయి, అనేక ప్రమాదాలకు కారణమవుతున్న విషయం ప్రభుత్వానికి తెలుసా;

ఆ) వాటి మరమ్మత్తులకు అవసరమైన నిధులను మంజూరు చేయడమవుతుందా;

ఇ) ఆ పనులను ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది?

రోడ్లు, భవనాల శాఖామంత్రి (శ్రీమతి గల్లా అరుణకుమారి) :

అ) అవునండీ, రోడ్డు కొన్నిచోట్ల పాడైపోయిన విషయం వాస్తవమే, అయితే ప్రమాదాలేవీ జరుగలేదు.

ఆ) అవునండీ.

ఇ) పనిని ప్రారంభించిన తరువాత 6 నెలలలోపు పనులను పూర్తి చేయడమవుతుంది.

ఉ. 11.00

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, రోడ్డు బాగోకపోవడం వల్ల ఆర్టీసీ వాళ్లు బస్సులు నడపడం లేదు. అంతా ఆటోల్లోనే ప్రయాణం జరుగుతోంది. ఒక్కొక్క ఆటోలో 10 నుంచి 15 మందిని తోలుతున్నారు. రోజూ ఒకటి రెండు ఆటోలు పడిపోతున్నాయి. ప్రమాదం అంటే చచ్చిపోతేనే ప్రమాదం అనుకుంటున్నారేమో, చాలా మందికి దెబ్బలు తగులుతున్నాయి. గుర్తించండి. మీరు డబ్బు కేటాయిస్తున్నామన్నారు. ఎంత డబ్బు కేటాయించారు? ఏ నిధుల నించి కేటాయించారు? ఎప్పుడు టెండర్సు పూర్తి చేస్తారు? ఈ మూడింటికీ స్పెసిఫిక్‌గా సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, ఊళ్లపాలెం నుంచి 96 కిలోమీటర్ల రోడ్డు వుంది. ఇందులో ఊళ్లపాలెం, సింగరాయకొండ మధ్య రోడ్డు జీరో నుంచి 6 కిలోమీటర్లు తుఫాను, వర్షాల వల్ల దెబ్బ తిన్న మాట వాస్తవం. సాధారణ మరమ్మత్తులు చేపట్టడం జరిగింది. దీనికి సంబంధించి జిల్లా పరిషత్తు ఇంజనీర్లు 2009-10 నందు స్పెషల్ రిపేర్సు ప్రోగ్రాములో జీరో నుంచి 3 కిలోమీటర్ల వరకు, మరియు 8 నుంచి 10 కిలోమీటర్ల వరకూ రూ.1 కోటీ 40 లక్షలకు రిపేర్ల నిమిత్తం ప్రతిపాదనలు పంపించారు. మంజూరు చేసిన అనంతరం మరమ్మత్తు పనులు ప్రారంభిస్తాం.

శ్రీ దాచూరి రామిరెడ్డి : ఎప్పుడు ప్రారంభిస్తారు?

శ్రీమతి గల్లా అరుణ కుమారి : ఆల్‌రెడీ రూ.1 కోటీ 40 లక్షలు కేటాయించడం జరిగింది. అతి త్వరలోనే టెండర్సు పిలుస్తాము. 6 నెలల సమయంలో పూర్తి చేస్తాం.

శ్రీ దాచూరి రామిరెడ్డి : నేను స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. సింగరాయకొండ, ఊళ్లపాలెంల మధ్య రోడ్డుకు ఎంత కేటాయించారు?

శ్రీమతి గల్లా అరుణ కుమారి : నేను చెప్పాను, రూ.1 కోటి 40 లక్షలు కేటాయించడం జరిగింది. అతి త్వరలో అనగా 6 నెలల్లో పూర్తి చేస్తాము.

<u>తూర్పుగోదావరి జిల్లాలో ఇందిరమ్మ పథకం క్రింద విద్యుత్ కనెక్షన్లు</u>

ప్రశ్న నెం.14 (3695)

శ్రీ గిడుగు రుద్రరాజు (తూర్పుగోదావరి):

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. తూర్పు గోదావరి జిల్లాలో రూ.125/- ల ఇందరమ్మ పథకం కింద విద్యుత్తు కనెక్షన్ల కోసం దరఖాస్తులు పెండింగులో వున్న విషయం వాస్తవమేనా;

ఆ. అయితే, పెండింగులో వున్న దరఖాస్తుల వివరాలు, పెండింగుకు గల కారణాలతో పాటు ఇప్పటి వరకు కేటాయించిన కనెక్షన్లు ఎన్ని?

ముఖ్యమంత్రి గారి తరపున భారీ, మధ్యతరహా నీటి పారుదల శాఖామంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య) :

అ. అవునండీ.

ఆ. 31-1-2010 తేదీ నాటికి దారిద్ర్య రేఖ దిగువ కనెక్షన్లను విడుదల చేయడం కోసం తూర్పు గోదావరి జిల్లాలో 93,764 దరఖాస్తులు నమోదయ్యాయి. ఇందులో, 25,803 సర్వీసులను పెండింగులో వుంచి 67,961 సర్వీసులను ఇదివరకే విడుదల చేయడమయింది. ఈ మిగిలిన సర్వీసులకు గాను 7,915 సర్వీసులకు వైరింగు పూర్తయింది. మిగిలిన మొత్తం సర్వీసులను 2010, మార్చి 15వ తేదీ నాటికి విడుదల చేయడమవుతుంది.

బిపిఎల్ కనెక్షన్లను విడుదల చేయడంలో ఎలాంటి జాప్యం లేదు. ఈ పనులను దశలవారీగా చేపట్టడం జరుగుతున్నది. అన్ని సర్వీసులను మెసర్స్ ఆర్ఇసి లిమిటెడ్ యిచ్చిన పథకం కాలపరిమితిలో అంటే 2010, ఆగస్టుకు నమోదైన లబ్ధిదారులందరికీ విడుదల చేయడమవుతుంది.

శ్రీ గిడుగు రుద్రరాజు : అధ్యక్షా, రాజీవ్‌గాంధీ గ్రామీణ విద్యుదీకరణ పథకం ప్రవేశపెట్టినపుడు దాని ద్వారా ఇందిరమ్మ పథకంలో లబ్ధిదారులకు రూ.125 కే విద్యుత్ కనెక్షన్సు ఇస్తున్న మాట వాస్తవం. అయితే మా జిల్లాకు సంబంధించినంత వరకూ సిమెంట్ పైప్పు కాంట్రాక్టర్సుకు ఇవ్వడం జరిగింది. కాంట్రాక్టరు ఒకరినే ఎంపిక చేయడం వల్ల వారు ఇన్‌టైములో దానిని ఫినిష్ చేయలేక, చాలా ఆలస్యం జరుగుతోంది. గతంలో దివంగత రాజశేఖర రెడ్డి గారు తూర్పు గోదావరి జిల్లాకు వచ్చినపుడు రెవ్యూ చేయడం జరిగింది. సంబంధిత అధికారులపై చర్య తీసుకోవడం జరిగింది. అప్పటి నుంచి ఇప్పటి వరకూ, మంత్రి గారే చెప్పారు 25 వేల కనెక్షన్సు పెండింగు ఉన్నాయని, అదే విధంగా ఏజెన్సీ ఏరియాలో అక్కడక్కడ గ్రామాలుంటాయి. మా తూర్పు గోదావరి జిల్లాలో రంపచోడవరం ప్రాంతంలో ఈ పథకం సరిగ్గా ఇంప్లిమెంట్ జరగడం లేదు. అదే విధంగా మునిసిపాలిటీలలో ఎన్ని పెండింగు ఉన్నాయి? ఇతర మండలాల్లో, గ్రామాలలో ఎన్ని పెండింగు ఉన్నాయో మంత్రి గారు క్లియర్‌కట్‌గా చెబితే బాగుంటుంది అధ్యక్షా. అదే విధంగా తెల్ల రేషను కార్డు ఉన్న వారందరూ ఈ పథకం కింద ప్రయోజనం పొందే అవకాశం ఉందా అని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఆలస్యం జరుగుతోందని సభ దృష్టికి తెచ్చారు. ఈ పథకం 2008 ఆగస్టులో ఈ జిల్లాలో ప్రవేశపెట్టి, 2010 ఆగస్టుకు పూర్తి చేయాలనే లక్ష్యంతో కార్యక్రమం కొనసాగుతోంది. 93 వేలు నమోదు అయితే దానిలో దాదాపు 67,960 పూర్తయ్యాయి. ఇంకా ఆగస్టు వరకూ సమయం ఉన్న నేపథ్యంలో ఇప్పటికే దాదాపు 75 శాతం పూర్తి అయిన వాస్తవాన్ని గుర్తిస్తే ఆలస్యం జరగడం లేదన్నది ఒక సమాధానం. మిగిలిన 25 శాతం మార్చి 15 నాటికి పూర్తి కావాలి. ఈ రోజు ఫిబ్రవరి 17. అంటే నెల రోజులలోగా ఈ నెల 28 రోజులు అనుకుంటే దానిలో 2 రోజులు పోతే 26 రోజులలో పూర్తి చేస్తామని ప్రభుత్వం తరపున సమాధానం ఇచ్చిన నేపథ్యంలో ఆలస్యానికి కారణం ఏమిటనేది గుర్తు చేస్తున్నాను అధ్యక్షా.

అలాగే ఒకే ఏజెన్సీకి ఇచ్చారంటున్నారు. అయినప్పటికీ 6.3 కెవి ఎరక్షన్సు మొత్తం 327 కిలోమీటర్లు పూర్తి చేయడం జరిగింది. అదే విధంగా ఎల్‌టి ఎరక్షన్సు 674 కిలోమీటర్లు వేయడం జరిగింది. సింగిల్ ఫేజ్ 15 కెవి డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ 1108 పూర్తి చేశాం. నెంబరాఫ్ పోల్స్ ఎరెక్టెడ్ 25,120. మిగిలిన 9,700 ఫినిషింగ్ స్టేజెస్‌లో వున్నాయి. కాబట్టి ఆగస్టు చివరి నాటికి పూర్తి చేయాల్సి వున్నప్పటికీ ఈ 26లోగా పూర్తి చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఏమీ ఆలస్యం కాకుండా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారందరికీ, నమోదు చేసుకున్న వారందరికీ కూడా, అడిగిన వాళ్లందరకూ, అర్హులైన వారికి ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. ఏజెన్సీకి సంబంధించి I will circulate the detailed note of the pending connections.

## ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ అమలులో ఇన్‌ఛార్జ్ మంత్రులకు అధికారాలు

ప్రశ్న నెం.15 (3853)

సర్వశ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (అసెంబ్లీ), జల్లి విల్సన్ (అసెంబ్లీ), పోచింరెడ్డి సుబ్బారెడ్డి;

గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్యక్రమాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి ఎం.పి.పి.లు జారీ చేసిన తీర్మానాన్ని ప్రక్కన పెట్టి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులకు అధికారాన్ని ఇస్తూ జి.ఓ. నెం.271 మరియు 272 ను జారీ చేసిన విషయం వాస్తవమేనా;

ఆ. స్థానిక సం స్థల అధికారాలను అతిక్రమిస్తున్నందున, సదరు జి.ఓ.లు ఉపసంహరించాలని అన్ని రాజకీయ పార్టీలు డిమాండ్ చేసిన విషయం కూడా వాస్తవమేనా;

ఇ. అయితే, ఈ విషయంలో తీసుకుంటున్న చర్య ఏమిటి?

గ్రామీణాభివృద్ధి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్యక్రమాల శాఖ మంత్రి (శ్రీ వట్టి వసంత కుమార్ ) :

అ. అవునండీ. అయితే, జి.ఓ.ఎంఎస్.నెం.271 మరియు 272లో జారీ చేసిన ఉత్తరువులను, పంచాయతీరాజ్ శాఖ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులతో అమలు చేస్తున్నట్టి గ్రామీణ అనుసంధాన ప్రాజెక్టు గుర్తింపు, నిర్వహణ రెండింటి నిమిత్తం పంచాయతీరాజ్ సంస్థలకు అధికారాన్ని ఇస్తూ, 29-1-2010 తేదీ గల పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి (ఆర్‌డి. II) శాఖ జి.ఓ.ఎంఎస్. నెం. 41 లో సవరించడమయింది.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, ఈ ఎన్‌ఆర్‌ఇజి స్కీము పనిలేని పేద వారికి కనీసం 100 రోజులు పని కల్పించాలని ప్రభుత్వం మంచి ఉద్దేశ్యంతో చేసినది. దీనిని ఇంప్లిమెంటు చేయడానికి ఆ ఏరియాలో గ్రామ పంచాయతీ గాని, మునిసిపాలిటీ గాని ఎలెక్టెడ్ బాడీస్ పంచాయతీ రాజ్ అండ్ మునిసిపల్ బాడీస్. ఇది

హైకోర్టుకు పోయింది. హైకోర్టు కొట్టేసింది, జి.ఓ. 272 కుదరదు, ఆర్బిట్రరీ అని, ఇన్‌ఛార్జి మినిస్టర్స్ అనేది మీనింగ్‌లెస్ అని కొట్టేశారు. ఇప్పుడు పంచాయతీరాజ్ ఇనిస్టిట్యూషన్సుకు ఆ అధికారాన్ని దఖలు పరుస్తారా లేదా? లేదా మీరు చేసిన జి.ఓ. నెం. 4 ప్రకారం, కలెక్టరు ఏ స్కీమ్సును అంగీకరిస్తారో ఆ స్కీమ్సు తీసుకోవాలి. ఇర్రెగ్యులారిటీస్‌కు చాలా సమాచారం నా వద్ద ఉంది. కృష్ణా జిల్లాకు సంబంధించిన సమాచారం రెడీగా వుంది కాబట్టి మీకు పంపిస్తున్నాను. ( కొన్ని కాగితాలు ఛైర్మన్ గారికి పంపించారు.) పది మంది ఎక్స్ ఎమ్మెల్యేస్ పేర ప్రొసీడింగ్సు వచ్చాయి. శాంక్షను లెటర్సు వచ్చాయి. దయచేసి చూడండి. ఎలెక్టెడ్ బాడీస్‌ని మీరు పక్కన పెడుతున్నారు. మీకు ఇష్టం వచ్చిన వాళ్లని పెడుతున్నారు. ఇన్‌ఛార్జి మినిస్టర్సు లేరు కాబట్టి , కలెక్టరు మీ అధికారం కింద ఉంటాడు కాబట్టి కలెక్టరు సంతకం చేసిన వారినే ఆమోదిస్తాం అని అంటున్నారు. లోకల్‌బాడీస్ ద్వారా ఐడెంటిఫై చేయాలని స్కీములో వుంటే మీరు దాని పర్పస్‌నే డిఫీట్ చేస్తున్నారు.

ఉ.11.10

స్వార్థ ప్రయోజనాలకు వాడుకోవడం న్యాయం కాదు. హై కోర్టు యొక్క జడ్జిమెంట్ రియల్ స్పిరిట్‌ని మీరు అర్థం చేసుకోవాలి. పేద వారికి, డైరెక్టుగా ఎలక్టెడ్ బాడీస్‌కి ఆ పవర్స్ ఇస్తారా? ఆలోచించాలని కోరుతున్నాను. మీకు ఇంకా ఇతర సమాచారం కావాలంటే నేను ఇస్తాను. యాక్ట్‌లోని Section 4 ఇంత స్పష్టంగా ఉంటే, దాన్ని యింప్లిమెంట్ చేయకుండా how can they deny it Sir? NREGS Act క్రింద they are utilizing it for their own purpose. Please, set right Sir. ఇది న్యాయమైన గ్రీవియన్స్ అని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఖచ్చితంగా దీన్ని ఆమోదిస్తే అందరికి పనికి వస్తుంది. పేదవారంతా లాభపడతారన్న అభిప్రాయంతో అడుగుతున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, పాఠశాలల్లో ఉన్న ఆట స్థలాల్లో ఉన్న, గుంటలను, మెట్టలను లెవల్ చేయడానికి ఈ పథకాన్ని వర్తింప చేసే అవకాశం ఉందా? ఇంతకు ముందు పాటిల్ గారు అనంతపురం జిల్లాకి సంబంధించిన అంశాన్ని ప్రస్తావించారు. అనంతపురం జిల్లా కలెక్టర్ గార్కి డైరెక్షన్ ఇచ్చి, చెట్లకు నీరు పోసే కార్యక్రమాన్ని తీసుకొంటారా?

శ్రీ జల్లి విల్సన్ : అధ్యక్షా, 'ఉపాధి హామీ పథకం' లో చేపడుతున్న అభివృద్ధి పనులకు, కేంద్ర ప్రభుత్వం నుండి ఉపాధి హామీ కల్పించడానికి తెచ్చినటువంటి నిధుల్లో లేబర్ కాంపోనెంట్ ఎంత ఉపయోగిస్తున్నారు? అలాగే, మెటీరియల్ కాంపోనెంట్ ఏ షేర్‌లో ఉపయోగిస్తున్నారో చెప్పాలి.

గ్రామాలను దళిత వాడలను కలిపే విధంగా లింక్ రోడ్లను ఏర్పాటు చేయాలన్న అంశం అభివృద్ధి కార్యక్రమాలు చేసే కార్యక్రమంలో భాగంగా ఉంది. లింక్ రోడ్లను ఏర్పాటు చేసే విషయంలో ఆరు మీటర్ల రోడ్ల వెడల్పు అన్న అంశాన్ని పెట్టారు. ఆరు మీటర్ల వెడల్పు ఉన్న గ్రామాలు చాలా తక్కువగా ఉన్నాయి. దీన్ని నాలుగు మీటర్లుగా తగ్గించే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా ఉందా?

ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు టెక్నికల్ అసిస్టెంట్స్ తదితరులను ట్రాన్స్‌ఫర్స్ చేశారు. వారికి ఇచ్చే జీతాలు తక్కువ. ఒక జిల్లా నుండి మరో జిల్లాకి ట్రాన్స్‌ఫర్స్ చేశారు. దీని వల్ల గత మూడు మాసాలుగా ఈ పథకం సరిగా అమలు కావడం లేదు. దీన్ని గ్రహించి మళ్లీ ట్రాన్స్‌ఫర్స్ చేసిన పరిస్థితి ఏర్పడింది. ఇటువంటి ఘటనలు మళ్లీ జరగకుండా చూడాల్సిన అవసరం ఉంది.

శ్రీ వట్టి వసంత కుమార్ : గౌరవ సభ్యులు పువ్వాడ నాగేశ్వరరావు గారు సీనియర్ సభ్యులు. వారు ఈ పథకాన్ని పరిపూర్ణంగా అవగాహన చేసుకోకుండా కొన్ని అపోహలతో వారు మాట్లాడినట్లు నేను భావిస్తున్నాను. NREGS Act clearly envisages that any work to be taken up, గ్రామ స్థాయిలో గానీ, మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో గానీ, పంచాయితీరాజ్ ఇన్‌స్టిట్యూషన్స్ యొక్క ఆమోదం పొందితే గానీ దాన్ని టేకప్ చేయడానికి వీల్లేదు. But, at the same time, Act also states that ప్రతిపాదనలను పంచాయితీరాజ్ ఇన్‌స్టిట్యూషన్స్ చేయాలి, దానికి ఆమోదం జిల్లా కలెక్టర్ చేయాలి. That is under the Act. దానికి కారణమేమంటె, ఏదో పది కోట్ల రూపాయల నిధులు ఇస్తే, కేవలం పది కోట్ల రూపాయలకు సంబంధించిన పనులను గుర్తించే ప్రక్రియ దీంట్లో ఉండదు. It is a continuous process. షెల్ఫ్ ఆఫ్ వర్క్ అన్నది ఎప్పుడూ ఐడెంటిఫై అయి ఉండాలి. It is either for wage component or for material component. ఈ పర్టిక్యులర్ ఇష్యూలో కలెక్టర్స్ ఆమోదాలు ఇస్తున్నారు. అసలు పంచాయితీ రాజ్ శాఖ వారితో మనం కన్‌వర్జెన్స్ పెట్టుకోడానికి మనం కేంద్ర ప్రభుత్వం నుండి ఆమోదం పొందింది కేవలం మన రాష్ట్రమే. చాలా ఎస్.సి. ఎస్.టి. హాబిటేషన్స్ దశాబ్దాలుగా un connected గా ఉన్నాయి. ఈ హాబిటేషన్స్ అన్నింటిని శ్యాచురేషన్ మోడ్‌లో, నాలుగైదు సంవత్సరాల కాలంలో మొత్తం శ్యాచురేషన్ చేయాలన్న సంకల్పంతో దివంగత ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారి యొక్క ఆలోచనను స్ఫూర్తిగా తీసుకొని ఈ పంచాయితిరాజ్ కన్‌వర్షన్స్‌ని పెట్టడం జరిగింది. ఈ రాష్ట్రంలో జిల్లా పరిషత్‌లకు రూ.700 కోట్ల నిధులను ఒక్కతడవుగా మంజూరు చేయడం జరిగింది. అలా చేసినప్పుడు, with a condition that, 70 per cent of that money should be utilized for the connectivity of SC and ST habitations only. మిగిలిన వారికి అన్యాయం జరుగతోందన్న భావన లేకుండా ఉండేందుకు 30 శాతం other categories కి పెట్టాము. ఈ సంవత్సరం కరవు కాటకాల వల్ల, గత సంవత్సరం యొక్క అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని కొంత నిధులను మనం మంజూరు చేశాము. ఎక్స్ ఎమ్.ఎల్.ఏ. లను అకామడేట్ చేస్తున్నట్లు సభ్యులేదో చెప్పారు. ఏ పని కూడా పంచాయితీ రాజ్ ఇన్‌స్టిట్యూషన్ ఆమోదం లేకుండా ఎక్కడా శాంక్షన్ అన్నది లేదు. పంచాయితీరాజ్ తీర్మానం చేస్తుంది. ఆ తీర్మానాన్ని ప్రాతిపదిక తీసుకొని జిల్లా కలెక్టర్స్ as per the Act ఆమోదం చేస్తున్నారే తప్ప మరొకటి కాదు. ఈ విషయంలో మీకు ఏమైనా అనుమానాలు ఉంటే I request you to kindly write a letter to me and I will give reply to that without hiding any fact. స్కూల్స్ యొక్క ఆటస్థలాల గురించి సుబ్బారెడ్డి గారు చెప్పారు. ఆల్‌రెడీ అవి పర్మిజబుల్ క్యాటగిరిలో ఉన్నాయి. Public institutions ఏవైనా సరే, లెవలింగ్ చేసుకోడానికి, డెవలప్ చేసుకోడానికి including గ్రామాల్లో ఉన్న స్మశానాలు, స్మశానాలకు రహదార్లు, స్మశానాలు లో లైయింగ్‌లో ఉంటే, వాటిని లెవలింగ్ చేసుకోడానికి, అక్కడ ఉన్న చెత్త, పుట్ట, డొంక మొదలైనవి మొత్తం తొలగించే కార్యక్రమాలను కూడా దీంట్లో ఆమోదం ఇవ్వడం జరిగింది. ఇంతకు ముందు తిప్పేస్వామి గారు అడిగిన ప్రశ్నకు దానికి మీరు కూడా చెప్పారు 'it is a permitted activity' ఏదైనా ఎక్కడైనా అవగాహనా లోపంతో చేయక పోతే వెంటనే వాటిని కూడా చేయిస్తామని చెపుతున్నాము.

జల్లి విల్‌సన్ గారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా, లేబర్ కాంపోనెంట్ ఎట్టి పరిస్థితుల్లోఅరవై శాతానికి తక్కువ ఉండడానికి వీల్లేదు. That should be above 60 per cent. But, at the same time, material component cannot go above 40 per cent. తరువాత లింక్ రోడ్లను సిక్స్ మీటర్స్‌తో చేయమని ఆ రోజుఆదేశాలు ఇచ్చామని చెప్పారు. దీనికి ప్రత్యేకమైన కారణం, PMGSY నిధులు మన పంచాయితీ రాజ్‌కి కేంద్ర ప్రభుత్వం నుండి ఏటా వస్తున్న దాంట్లో , మిగిలిన రాష్ట్రాలతో మనం కంపేర్ చేసుకొంటే, మన రాష్ట్రానికి చాలా తక్కువ నిధులు వస్తున్నాయి. వారు చెపుతున్న దేమంటే, prerequisite '

మీ రాష్ట్రంలో PMGSY norms లో ఉన్న single layer metal roads availability తక్కువగా ఉంది కాబట్టి, మీకు తక్కువ ఇస్తున్నాం' అని వారు అన్నారు. మనం దీన్ని ఉభయ తారకంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో, ఏవైతే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రోడ్లను టేకప్ చేస్తున్నామో, దాన్ని PMGSY prerequisite standard కి single layer metal roads మనం తెచ్చుకొంటె, వచ్చే సంవత్సరానికి మనం కేంద్ర ప్రభుత్వం నుండి PMGSY norms లో ఎక్కువ నిధులు వచ్చే అవకాశం ఉందని పెట్టడం జరిగింది. కొన్ని చోట్ల ఇబ్బందులు ఉన్నాయన్న విషయం మీరు చెపుతున్నారు. మీరు స్పెసిఫిక్‌గా మాకు ఆ రోడ్ల గురించి వ్రాయండి. 70 per cent of the component is for SCs and STs Sir. ఎవరికైనా ఎగ్జంప్షన్ కావాలంటే మాత్రం అనుమతులు మంజూరు చేస్తున్నాం.

ఉ.11.20

టెక్నికల్‌కి సంబంధించి – ఇది చాలా వైటల్ సబ్జెక్టు. ఈ రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున NREGP ని ఇంప్లిమెంట్ చేస్తున్నప్పుడు గ్రామ స్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్లకి చాలా వైటల్ రోల్ ఉంటుంది. ఈ రాష్ట్రంలో చూస్తే కొన్ని జిల్లాలలో చాలా excess staff of Technical Assistants ఉన్నారు. కొన్ని జిల్లాలలో ఖాళీలు ఉన్నాయి. ఖాళీలను భర్తీ చేసుకుంటూ ఎక్సెస్ స్టాఫ్‌ని...ఇందులో కొన్ని లిమిటేషన్సు ఉన్నాయి. Six per cent of the total budget allocated to the State can only be spent on the administration. కావున ఎక్సెస్ ఉన్న స్టాఫ్‌లోంచి టెక్నికల్ అసిస్టెంట్లను రిమూవ్ చేయవలసిన పరిస్థితి వచ్చింది. ఎక్కడెక్కడ ఖాళీలు ఉన్నాయో అక్కడ కొత్తగా వేకెన్సీలను ఫిలప్ చేసుకునే పరిస్థితి ఉన్న సమయంలో ఎక్సెస్ స్టాఫ్ అందరూ కలిసి దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి దగ్గరకు వెళ్ళి ఆయనతో మేము ఇన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నాం, ఈ రోజు స్టాఫ్ ఎక్సెస్‌గా ఉన్నారని మమ్మల్ని రిమూవ్ చేస్తున్నారన్నప్పుడు, వారు చెప్పింది ఏమిటంటే దయచేసి వీరందరినీ తొలగించకుండా వేరే జిల్లాలో ఖాళీలుంటే అక్కడ వీరి పనులను ఉపయోగించుకోండని ఆయన చెప్పారు. అందు నిమిత్తం వారికి అదనంగా జీతాలు ఇవ్వవలసిందిగా ఆయన చెప్పారు. ఆ విధంగా వారికి టి.ఎ., డి.ఎ.లు ఇస్తూ, టెక్నికల్ అసిస్టెంట్లుగా ఇతర జిల్లాలకి ట్రాన్స్‌ఫర్ చేసిన వాళ్ళకి అదనంగా మరొక వెయ్యి, పన్నెండు వందల రూపాయలు ఇవ్వడం జరిగింది. As and when the vacancies arise, we will repatriate them to their respective places.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు :– అధ్యక్షా, మంత్రిగారంటే నాకు చాలా గౌరవం. వారు గౌరవిస్తారు, పెద్దవారు, చాలా సీనియర్, అయినా యాక్ట్‌ను సరిగ్గా అర్థం చేసుకోకుండా చెప్పారు. నాకు అటువంటి అభిప్రాయం లేదు, మీకు కూడా తెలుసు, 30 సంవత్సరముల నుంచి చూస్తున్నారు... పర్మిషన్ అథారిటి జిల్లా కలెక్టరుది. I do accept it. I am not denying the fact. నా ఉద్దేశ్యం ఏమిటంటే identification by the Local Bodies - ఎలక్టెడ్ లోకల్ బాడీస్‌కి జరగాలి. దానికి శాంక్షనింగ్ అథారిటీ కలెక్టరుకు ఇవ్వాలి. అలా ఇవ్వకుండా లోకల్ బాడీస్‌ని, వాళ్ళ రికమెండేషన్స్‌ని ప్రక్కకు పెట్టి, మీరు ఇచ్చేటటువంటి పరిస్థితి ఉంది. కలెక్టర్లు ఎవరైనా కానివ్వండి, ఎవరు ఎలెక్టెడ్ బాడీస్‌ని రికమెండ్ చేస్తే, ఆ Panchayat Committee or Intermediate Committee మీకున్నటువంటి discrelionary powersని దానికి ఉపయోగించండి. ఇన్‌ఛార్జి మినిస్టర్లు వద్దని కోర్టు కొట్టివేసింది. దయచేసి ఐడెంటిఫికేషన్ భాధ్యతల్ని లోకల్ బాడీస్‌ని ఎలెక్టెడ్ మెంబర్స్‌కే అవకాశం ఇవ్వండి.

శ్రీ వట్టి వసంత కుమార్ :– నాగేశ్వరరావు గారు దయచేసి మిమ్మల్ని గౌరవించినందుకు బాధపడ్డారేమో క్షమించాలి. స్పెసిఫిక్‌గా మళ్ళీ చెబుతున్నాను... ఏ ఒక్క పని కూడా పంచాయతీ రాజ్ ఇన్‌స్టిట్యూషన్ యొక్క

ప్రతిపాదన లేకుండా, ఆమోదం లేకుండా, టేకప్ చేయబడడం లేదు. ఇందులో ఒక విషయం చెప్పవలసి ఉంది, ఏదో కేవలం ఇన్‌ఛార్జి మంత్రులను పెట్టి అధికారం చెలాయించాలన్న ఉద్దేశ్యం లేదు. క్రిందటి సంవత్సరం బడ్జెట్ సమావేశాల సమయంలో ఎలెక్షన్స్ అయిన తరువాత చాలామంది శాసనసభ సభ్యులు, శాసన మండలి సభ్యులు, దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగారి దగ్గరకు వచ్చి, గ్రామీణాభివృద్ధి శాఖ నుండి NREGS రోడ్లు టేకప్ చేయడానికి కేవలం జిల్లా పరిషత్‌లకి, మండలాలకి మంజూరు చేయడం జరిగింది. జెడ్‌పిటిసిలు ఈ నిధులన్నీ మావి అంటున్నారు. మండలాలలో ఎం.పి.టి.సి.లు ఈ నిధులన్నీ మావి అంటున్నారు, శాసన సభ, శాసన మండలి సభ్యులము మాకు ఏ రకమైన అవకాశాలు ఇవ్వడం లేదు. కానీ సర్పంచ్‌లకు ఏ విధమైన అవకాశాలు ఇవ్వడం లేదని వారు చెప్పినప్పుడు, ఆ రోజు ముఖ్యమంత్రిగారు మమ్మల్ని పిలిచి ఈ విధంగా చెప్పారు. వీరందరికీ సమ న్యాయం చెయ్యాలని చెప్పారు. అందరినీ బ్యాలెన్స్ చేస్తూ వెళ్లడం కొరకు ఇన్‌ఛార్జి మంత్రులకి శాన్క్షనింగ్ అధారిటీని ఇవ్వాలని మేము ఒక ఆలోచన చేశాము. కానీ,హైకోర్టు దీనిని కొట్టివేసింది. హైకోర్టు ఇచ్చిన డైరెక్షన్స్ ప్రకారం Section 4 (1) (6) of the Act ఏ రకంగా ఇంప్లిమెంట్ చేయమన్నారో దానిని తు.చ. తప్పకుండా అమలు చేస్తూ జీ.వో కూడా ఇచ్చాము. ఈ కార్యక్రమం సక్రమంగా నడుస్తుంది. ఏదైనా జరగలేదని అనిపించినప్పుడు తమ దృష్టిలోకి వస్తే దానిని నా దృష్టికి తీసుకు వస్తే అందుకు సంబంధించి తగు చర్యలు తీసుకుంటాను.

## <u>గోదావరి జిల్లాలకు సాగునీరు</u>

ప్రశ్న నెం. 16 (3716)

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్;

గౌరవనీయులైన భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) ఉభయ గోదావరి జిల్లాలలోని ఆయకట్టుకు ఈ సంవత్సరం సాగుకోసం నీటిని అందించే అవకాశం లేని విషయం వాస్తవమేనా;

ఆ) రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం వద్ద ఏవైనా ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు వున్నాయా;

ఇ) అయితే, వాటి వివరాలేమిటి?

భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య) ః

అ) ఈ క్రింద పేర్కొన్నట్లుగా 2009-10 (ఎఫ్.1419) రబీ కోసం గోదావరి డెల్టాలోని ఎల్‌జిఓ క్రింద వర్తించే ఆయకట్టుకు నీటిని అందించడమయింది.

| | | |
|---|---|---|
| గోదావరి పశ్చిమ డెల్టా | ః | 1,73,845 ఎకరాలు |
| గోదావరి తూర్పు డెల్టా | ః | 81,254 ఎకరాలు |
| గోదావరి మధ్య డెల్టా | ః | 80,330 ఎకరాలు |
| | | ------------- |
| | | 3,35,429 ఎకరాలు |
| | | ------------- |

చేపల చెరువులు మినహాయించి 8,96,553 ఎకరాలకు.

ఆ) అవునండీ.

ఇ) రైతులను ఆదుకునేందుకు సదరు ఆయకట్టుకు నీటిని అందించేందుకు ఈ క్రింది ప్రత్యామ్నాయాలను ప్రతిపాదించడమయింది.

1. ఎల్ జి ఓ ఆయకట్టును పూరించేందుకు అడ్డుకట్టలను వేయడం ద్వారా డ్రెయినుల నుండి నీటిని ఎత్తిపోయడానికి, గోదావరి నదిపై తాత్కాలికంగా ఎత్తిపోతలను ప్రతిపాదించడమయింది.
2. గోదావరి నదిలో లభ్యంగా వున్న నీటికి అదనంగా విజ్జేశ్వరం గ్యాస్ ప్లాంటు జలాలతో పశ్చిమ గోదావరి జిల్లాలోని పెండ్యాల పంపింగ్ పథకం క్రింద 6,626 ఎకరాల విస్తీర్ణాన్ని అనుమతించడమయింది. గోదావరి పశ్చిమ డెల్టాలోని 8,500 ఎకరాల విస్తీర్ణానికి నీటిని సరఫరా చేసేందుకు, గోదావరి తూర్పు కాలువకు కృష్ణా తూర్పు కాలువ ద్వారా కృష్ణా నది నుండి 100 క్యూసెక్కుల నీటిని సరఫరా చేయడమవుతున్నది.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ : అధ్యక్షా, ఉభయ గోదావరి జిల్లాలలో ఆయకట్టు క్రింద ఉన్నటువంటి భూమి 10,13,000 ఎకరాలు. ఇందులో గోదావరిలో ఉన్న నీటి లభ్యతను బట్టి కేవలం 3,85,000 ఎకరాలకు మాత్రమే నీరు అందిస్తామన్నారు. ఈ రోజు మంత్రిగారు చెప్పే మాట వాస్తవానికి దూరంగా ఉంది. క్రింది సంవత్సరమే చాలా ఇబ్బంది పడవలసి వచ్చింది, ఎందుకంటే రెండవ పంటకు నీరు ఇవ్వలేని పరిస్థితి వచ్చింది. మొత్తం ఉభయగోదావరి జిల్లాల్లో ఉన్న రైతాంగం ప్రజా ప్రతినిధులమీద తిరగబడినటువంటి సందర్భాన్ని గుర్తుచేస్తున్నాను. ఈరోజు 70,000 క్యూసెక్కుల నుంచి, లక్ష క్యూసెక్కుల వరకు గోదావరి నదిలో నీటి ప్రవాహం ఉండి దిగువ ప్రాంతాలకు వస్తే తప్ప ఈ రెండు జిల్లాలలో ఆయకట్టుకు నీరు ఇవ్వలేని పరిస్థితి ఉంది. మీరు చెప్పిన ప్రకారం చాలా తగ్గించుకుని 3,25,000 ఎకరాలు మాత్రమే సాగు చేస్తున్నప్పటికీ కూడా నీరు ఇచ్చే పరిస్థితి లేదు. పోలవరం ప్రాజెక్టుకి సంబంధించి హెడ్ వర్క్స్‌కి సంబంధించిన టెండర్సుని మనం ఎందుకు రీ కాల్ చేయడం లేదు? హెడ్ వర్క్స్‌కి సంబంధించినటువంటి పవర్ జనరేషన్స్ ప్యాకేజికి సంబంధించి ఎందుకు ప్రక్కన పెడుతున్నాము? పోలవరం ప్రాజెక్టు కడితే గానీ, మీరు చెప్పిన ఈ పనులన్నీ కూడా రైతులకు ఉపయోగపడవు. అందువలన పోలవరం ప్రాజెక్టు విషయంలో మీరు తీసుకున్న నిర్ణయం ఏమిటి? ఎందుకు మనం వేగవంతంగా చేయలేకపోతున్నాము? హెడ్ వర్క్స్ టెండర్లు ఎందుకు పిలవలేకపోతున్నాము? వీటిని ఏ విధంగా సాల్వ్ చేయగలుగుతాము?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :- గౌరవ సభ్యులు చెప్పినట్లుగా మొత్తం 10,13,161 ఎకరాలకు గాను, 1,16,628 ఎకరాలలో చేపల చెరువులు ఉన్న మాట వాస్తవమే. వాటికి నీటిని సరఫరా నియంత్రించి అంటే ఇవ్వకుండా 8,96,533 ఎకరాలు సాగు కావలసి ఉంది. ఈ సందర్భంలో గోదావరి నదిలో అత్యంత తక్కువ నీటి ప్రవాహం ఈ సంవత్సరం గుర్తించిన నేపథ్యంలో 2005వ సంవత్సరంలో ఒకసారి 5 లక్షల ఎకరాల వరకే నీటిని సరఫరా చేయడం జరిగింది. గత సంవత్సరం ఎన్నో ఇబ్బందులతో పూర్తి స్థాయికి నీళ్లు ఇచ్చే అవకాశాన్ని పరిశీలించి ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం ఉన్న నీటి లభ్యతను ఆధారంగా తీసుకుని 3 లక్షలకు పై చిలుకు ఎకరాలకు మాత్రమే నీటిని ఇవ్వగలుగుతున్నాం. ఇది కూడా రైతుల భాగస్వామ్యంతో దానికి సంబంధించిన నీటిపారుదల సంఘాల సూచనల మేరకు, వాళ్ళ సమ్మతి మేరకు, వారి సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. దీనికి సంబంధించి శాశ్వత ప్రాతిపదికన ఇటువంటిది రాకుండా చేసే కార్యక్రమం ఏదైతే ఉందో, ఇది పోలవరం నిర్మాణం కొనసాగే దానికి ఎవరికీ మరో రకమైన

అభిప్రాయం లేదు. కానీ ఈ నిర్మాణం విషయంలో వచ్చిన జలవిద్యుత్ ఉత్పాదన విషయంలో తీసుకోవలసిన చర్యల గురించి, సహకారం గురించి ఈ 3 టెండర్లు కలిపి ఒకటే టెండర్‌గా పిలవాలని ప్రభుత్వం గతంలోనే నిర్ణయించింది. దీనికి కావలసిన విధివిధానాలు పూర్తి చేయబడుతున్నాయి. త్వరలోనే ఈ కార్యక్రమానికి సంబంధించి టెండరు ప్రక్రియ మొదలవుతుందని, కేంద్రప్రభుత్వ పరిశీలనలో జాతీయ ప్రాజెక్టుగా గుర్తించడానికి అన్ని అనుమతులు తీసుకుని కేంద్ర మంత్రిమండలి సమీక్షలో ఉన్న అంశాన్ని కూడా ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

## న్యూ ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్ అభివృద్ధి

ప్రశ్న నెం. 17 (3548)

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ (వరంగల్, ఖమ్మం, నల్గొండ);

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) కొత్త ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్ అభివృద్ధికి సంబంధించి, నాగార్జున కంపెనీకి టెండరుపై కేటాయించిన పని మోసపూరితంగానూ, నష్టం కలిగించు ధరను కలిగివుందన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, సదరు టెండరును రద్దు చేసి, ప్రపంచ వ్యాప్తంగా టెండర్లను పిలిచే ప్రతిపాదన ఏదైనా వున్నదా?

ముఖ్యమంత్రిగారి తరఫున న్యాయ మరియు న్యాయస్థానాలశాఖ మంత్రి (శ్రీ మోపిదేవి రమణారావు):

అ) లేదండీ.

ఆ) ఆంధ్రప్రదేశ్ భవన్ అభివృద్ధికి సంబంధించి పారదర్శకంగా, పోటీతత్వ బిడ్డింగు ప్రక్రియ ద్వారా ఎంపిక చేసిన మెస్సర్స్ నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ, రాయితీ ఒప్పందంపై సంతకం చేసేందుకు ముందుకు రానందున ఆ సంస్థకు జారీ చేసిన పని అప్పగింత లేఖను రద్దు చేయడమయింది. ఇందుకు సంబంధించిన ఉత్తరువులను 20.02.09 తేదీగల మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు (ఐఐడి-2) శాఖ, ఎం.ఎస్. నెం. 8 జి.ఓ.లో జారీచేయడం జరిగింది. ఆ ఉత్తరువులపై నష్టపోయిన మెస్సర్స్ నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ, ప్రభుత్వం జారీచేసిన రద్దు ఉత్తరువులపై గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఒక రిట్ పిటీషనును దాఖలు చేసింది. ఈ విషయం అప్పటి నుండి గౌరవ హైకోర్టులో పెండింగులో వుంది.

(సప్లిమెంటరీలు లేవు)

## చిన్నతరహా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు విద్యుత్ టారీఫ్

ప్రశ్న నెం. 18 (3774)

శ్రీ బి. చంగల్ రాయుడు (అసెంబ్లీ);

గౌరవనీయులైన చిన్న తరహా పరిశ్రమల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని చిన్న తరహా పారిశ్రామిక వేత్తలకు సబ్సిడీ రేట్లతో విద్యుత్తును సరఫరా చేస్తున్న విషయం వాస్తవమేనా;
ఆ) అయితే, గత 5 సంవత్సరాలలో పారిశ్రామిక వేత్తలకు ఇచ్చిన జిల్లా వారీ వార్షిక సబ్సిడీ వివరాలు ఏమిటి;
ఇ) రాష్ట్రంలో కొంత మంది చిన్న తరహా పారిశ్రామిక వేత్తలకు సబ్సిడీ ఇవ్వలేదన్న విషయం వాస్తవమేనా;
ఈ)అయితే, వాటి వివరాలేమిటి?

చిన్న తరహా పరిశ్రమలు, చక్కెర, ఖాదీ, గ్రామీణ పరిశ్రమలు, ముద్రణ, స్టేషనరీ శాఖ మంత్రి (శ్రీమతి డి.కె. అరుణ)

అ) అవునండీ.
ఆ) జిల్లా వారీ వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

(అనుబంధం)

ఇ) అవునండీ.
ఈ)అర్హత లేని పరిశ్రమల జాబితాను సభాసమక్షంలో ఉంచడమయింది.

ఉ. 11.30

శ్రీ బి . చంగల్‌రాయుడు : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికీకరణ చేయడానికి ముఖ్యంగా ఎస్ఎస్ ఐ, టినీ యూనిట్స్ డెవలప్ చేయడానికి రాయితీలు ప్రకటించాము . అందులో ఎనర్జీ ఒకటి . దానికి సంబంధించి ఒక సజెషన్ ఇవ్వాలని అనుకుంటున్నాను . యూనిట్‌కు రు . 3 . 75పైసలుగా ఇస్తూ, ఇందులో 75 పైసలు సబ్సిడీ ఇస్తున్నాము . ఈ 75 పైసలు ఎనర్జీ డిపార్ట్‌మెంట్ వారే తగ్గించుకుని రు . 3కు మాత్రమే బిల్ చేసి ఇస్తే , ఆ 75 పైసలు పారిశ్రామికవేత్తల పైన పడకుండా ఉంటుందని సలహా ఇస్తున్నాను . పరిశ్రమలు పెట్టేప్పుడు చాలా ఇచ్చారు . స్టాంప్ డ్యూటీ 100 శాతం, , ల్యాండ్ కాస్ట్ 25, పవర్ కాస్ట్ 75 పైసలు , ఇన్వెస్ట్‌మెంట్ సబ్సిడీ 15 శాతం, ఎస్‌సి ఎస్‌టి, అండ్ మహిళలకు ఎడిషనల్ గ్రాంటుగా 5 శాతం, సేల్స్‌ట్యాక్స్ 25 శాతం, ఇంటరెస్ట్ 3 శాతం ఇవన్నీ

ఇచ్చారు . హార్లిక్స్, బోర్నవీటా, థమ్సప్ కోకాకోలా , మాజా అన్నీ పెట్టారు . ఇప్పటివరకు రు . 2,50 కోట్లు దీనికి సంబంధించి బాకీ ఉన్నట్లుగా పిటీషన్స్ కమిటీలో పిటీషన్ వచ్చినపుడు గమనించడం జరిగింది . వాటిని సక్రమంగా అమలుచేస్తే కనీసం 10 శాతం పరిశ్రమలైనా బ్రతకడానికి అవకాశం ఉంటుంది కాబట్టి ఆ పరిశ్రమలు క్లోజ్ కాకూడదు అని మీదృష్టికి తెస్తున్నాను . సక్రమమైన పద్ధతిలో మాట ఇచ్చినవిధంగా 2005-10 వరకు ఈ విధమైన రాయితీలు ఇస్తామని మీరు చెప్పారు . దానిని తు . చ తప్పకుండా ఇచ్చినమాట అమలుపరిస్తే తప్పకుండా పరిశ్రమలు ముందుకు వెళ్లడానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను . ఈ బాకీలు ఎప్పటిలోపల చెల్లిస్తారు అనేదానిపైన ఒక హామీ ఇవ్వాలని ఈ సభలో మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీమతి డి .కె . అరుణ : అధ్యక్షా, మొత్తం 3831 చిన్నతరహా పరిశ్రమలకు సంబంధించి వీటికి వివిధ రాయితీలు ఉండగా, రు.. 272 కోట్ల 82 లక్షలు మంజూరు చేశాము . వాటిలో 2362 యూనిట్స్‌కు రాయితీలకు సంబంధించి రు . 169 కోట్ల 89 లక్షలు ఇంతవరకు ప్రభుత్వం విడుదల చేసింది . 1469 యూనిట్లకు మంజూరైన రాయితీలకు సంబంధించి రు . 111 కోట్ల 93 లక్షలు విడుదల చేయాల్సిన అవసరం ఉంది . విద్యుత్‌రాయితీలు 1757 పరిశ్రమలకు సంబంధించి రు . 68 కోట్ల 29 లక్షలు మంజూరుచేశాము . దీంట్లో 1177 పరిశ్రమలకు రు . 40 కోట్ల 96 లక్షలు నిధులు విడుదల చేశాము . ఇంకా 580 చిన్న పరిశ్రమలకు రు . 27 కోట్ల 33 లక్షలు విడుదల చేయాలి . 2009 -10 కు రు . 46 కోట్ల 32 లక్షలు బడ్జెటులో పెట్టాము . త్వరలో రు . 27 కోట్ల 33 లక్షల విద్యుత్‌బకాయి విడుదల చేస్తాము . పైన వున్న వివిధ ఇన్సెంటివ్స్‌కు కూడా త్వరలో విడుదల చేయడానికి తప్పకుండా చర్యలు తీసుకుంటాము .

శ్రీ బి . చంగల్‌రాయుడు : అధ్యక్షా, ఎనర్జీ ట్యారిఫ్ 75 పైసలు కట్ చేసుకుని బిల్లింగ్ తీసుకుని మిగిలిన డబ్బు పారిశ్రామికవేత్తల నుండి తీసుకుంటే సరిపోతుంది . 2010 వరకు పాత పాలసీ ఐపోతుంది. తరువాత వచ్చే పాలసీని నేను సూచించిన విధంగా తేవాలని కోరుకుంటున్నాను.

శ్రీమతి డి . కె . అరుణ : కొత్తపాలసీలో తప్పకుండా ఆవిధమైన ఆలోచన చేస్తాము.

## DROP-OUT IN SCHOOLS

Q. No. 20 (3684)

SRI K.R. AMOS (ASSEMBLY), SRI T. BHANU PRASAD RAO (KARIMNAGAR) ;

Will the Minister for Minorities Welfare, Primary Education, SSA & Libraries be pleased to state:

a) Whether it is a fact that percentage of drop-outs in the State is more when compared with the All-India figures;
b) If so, the measures being taken for curtailing drop-out and improve the literacy rate; and
c) The District-wise details of number of Primary Schools established during the last 30 years with details?

MINISTER FOR MINORITIES WELFARE, PRIMARY EDUCATION, SSA AND LIBRARIES (SRI MOHD. AHMEDULLA SYED):

a) No, Sir.
b) Does not arise.
c) District-wise details of Primary schools established since 2001-02 are as follows;

| S.No | District Name | No. of Primary Schools |
|---|---|---|
| 01. | Srikakulam | 102 |
| 02. | Vizianagaram | 97 |
| 03. | Visakhapatnam | 159 |
| 04. | East Godavari | 329 |
| 05. | West Godavari | 296 |
| 06. | Krishna | 247 |
| 07. | Guntur | 95 |
| 08. | Prakasham | 54 |
| 09. | Nellore | 30 |
| 10. | Chittoor | 116 |
| 11. | Kadapa | 30 |
| 12. | Anantapur | 121 |
| 13. | Kurnool | 90 |
| 14. | Mahaboobnagar | 118 |
| 15. | Rangareddy | 35 |
| 16. | Hyderabad | 583 |
| 17. | Medak | 156 |
| 18. | Nizamabad | 0 |
| 19. | Adilabad | 255 |
| 20. | Karimnagar | 10 |
| 21. | Warangal | 74 |
| 22. | Khammam | 110 |
| 23. | Nalgonda | 92 |
| | TOTAL | **3199** |

శ్రీ కె . ఆర్ . అమోస్ : అధ్యక్షా, ఈ డ్రాపౌట్స్ శాతం గురించి అడిగితే లేదండీ అని చెబుతున్నారు . అసలు ప్రైమరీ స్కూల్స్‌లో డ్రాపౌట్స్ మన రాష్ట్రంలో లేనే లేరా ? ఇది కాకుండా ప్రధానమైన వాలంటరీ ఆర్గనైజేషన్స్ ప్రతి సంవత్సరం డ్రాపౌట్స్ రేటు గురించి మన స్టేట్‌లో ఎంత ఉందనేది వారు ఇస్తూనే ఉన్నారు . సర్వ శిక్షా అభియాన్ ద్వారా కూడా డబ్బు ఖర్చుచేస్తూ, ఈ ప్రైమరీ ఎడ్యుకేషన్‌పైన కాన్‌సన్‌ట్రేట్ చేస్తున్నారు . ఇది కాక మిడ్ డే మీల్స్ కూడా భారతప్రభుత్వ ప్రోత్సాహంతో జరుగుతుంటే డ్రాపౌట్స్ మన రాష్ట్రంలో లేరు అని జవాబు ఇస్తే అసలు డిపార్ట్‌మెంట్ ఫంక్షన్ చేస్తూందా ? సమాచారం ఇవ్వడంలో ఫెయిల్ అయిందా ? కౌన్సిల్‌ను పక్కదారి పట్టించే జవాబు అధ్యక్షా ఇది . దీనికి మంత్రిగారు జవాబు చెప్పాల్సిన అవసరం ఉంది .

శ్రీ విటపు బాల సుబ్రహ్మణ్యం : అధ్యక్షా, లేటెస్ట్ సమారాన్ని యునెస్కో వంటి అనేక ప్రముఖసంస్థలు ప్రకటించాయి. ఇవన్నీ ప్రకటించిన తరువాత ఆంధ్రప్రదేశ్ ఏ పరిస్థితిలో ఉందో చెప్పమనండి.

దాదాపుగా 63 శాతం పైగా పదవ తరగతి వరకు డ్రాపౌట్స్ ఉన్నారు. మీ లెక్కల ప్రకారం ఏవిధంగా ఉంది ? డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నుండి లెక్కలు తెప్పించుకుని చెప్పండి.

శ్రీ పి . సుధాకర రెడ్డి (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) : మీరు ఇచ్చిన స్టాటిస్టిక్స్ బుక్‌లో డ్రాపౌట్స్ రేట్ ఎంత ఉందో వారిని చెప్పమనండి .

శ్రీ టి . భానుప్రసాద రావు : అధ్యక్షా, ఎ ప్రశ్నకు సమాధానం లేదని చెప్పారు . బి ప్రశ్నకు కూడా నో అని చెప్పారు . మంత్రిగారు మేము అడిగిన ప్రశ్నకు whether it is a fact that percentage of drop-outs in the State is more when compared with the All-India figures? అని అడిగితే, ఆలిండియా పర్సంటేజ్, మన రాష్ట్ర పర్సంటేజ్, దానికి, దీనికి కంపేరిటివ్‌గా స్టేట్‌మెంట్ ఇవ్వాలి . అది ఈ ఆన్సర్‌లో రాలేదు . డ్రాపౌట్స్ రేటు మూడవ ప్రశ్నలో జిల్లావారీగా ఇచ్చారు . 30 సంవత్సరాల క్రిందట ఈ స్కూల్స్ ప్రారంభించామని మంత్రిగారు చెబుతున్నారు . జిల్లావారి ఈ జాబితా చూస్తే సిగ్గుతో తలదించుకునే పరిస్థితి ఏర్పడింది. గత 30 సంవత్సరాలుగా నేను పుట్టిన కరీంనగర్ జిల్లాలో కేవలం 10 పాఠశాలలు ప్రారంభించారంటే, రాష్ట్రప్రభుత్వం నడుస్తుందా ? ఈ ప్రభుత్వం ఏమి చేస్తుంది ? అనే ప్రశ్న ఉంది . నా పక్కనే ఉన్న నిజామాబాద్ జిల్లాలో కేవలం ఒక్క స్కూల్ కూడా ప్రారంభించలేదని అంటే ఈ రాష్ట్రంలో ఏమి జరుగుతుందని ప్రశ్నిస్తున్నాను? మంత్రిగారి సమాధానం ప్రకారం చూస్తే, తూర్పు గోదావరి జిల్లాలో 329, నిజామాబాద్‌కు ఒక్క పాఠశాల కూడా లేదు, కరీంనగర్ జిల్లాలో 10 ఇచ్చామని చెప్పారు . ఇంకా సర్వశిక్షా అభియాన్ నుండి కేంద్రం నిధులు ఉన్నాయి . ఆ నిధులు ఎట్లా యుటిలైజ్ చేస్తున్నారు ? ఆ ఫండ్స్ ఎక్కడకు పోతున్నాయి ? పాఠశాలలు ప్రారంభం కాకుండా ఫండ్స్ ఏవిధంగా వస్తున్నాయి? సర్వశిక్షా అభియాన్‌కు సంబంధించి రకరకాలైన ఆరోపణలు మనం పేపర్లో చూశాము . ఫండ్స్ ఏ విధంగా గోల్‌మాల్ అవుతున్నాయో గమనిస్తున్నాము . కేంద్రప్రభుత్వం ఇచ్చే మిడ్‌డే మీల్స్ పథకం కూడా ఇక్కడ ఆపివేయడంతో వారు రోడ్డున పడ్డారు . దానికి సంబంధించి సమాధానం చెప్పలేదు .

శ్రీ పి. సుధాకర రెడ్డి : అధ్యక్షా, ఇంతమంది ప్రజా ప్రతినిధులు ఉన్నచోట మీరు ఇచ్చిన జవాబు చూస్తే, కౌన్సిల్ పట్ల గౌరవం ఏమిటో తెలుస్తోంది.

ఉ.11.40

(ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అంతరాయం)

MR. CHAIRMAN: (addressing Sri P. Sudhakar Reddy) Their names are listed and they have put the question. You have not put the question.

SRI P. SUDHAKAR REDDY: In the Council, the Hon'ble Minister has given the written statement. కౌన్సిల్‌లో ఇచ్చే రిటెన్ ఆన్సర్‌లో తప్పులు వుంటే మేము మాట్లాడక కూర్చోవాలా ?

మిస్టర్ చైర్మన్ : కూర్చోమని ఎవరన్నారు ?

శ్రీ పాటూరి సుధాకర రెడ్డి : మరి ఏమి చెయ్యమంటారు? రిటెన్ ఆన్సర్‌లో తప్పులు వుంటే మమ్మల్ని ఏమి చెయ్యమంటారు?

MR. CHAIRMAN: You are also taking part. I allowed you also.

శ్రీ దాచూరి రామిరెడ్డి : ఈ ప్రశ్నను వాయిదా వేసి తరువాత సరియైన సమాధానం ఇప్పిస్తే బాగుంటుంది

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : సర్, నేను మంత్రి గారిని డిఫెండ్ చేస్తాను. ఆల్ ఇండియాతో పోల్చితే డ్రాపవుట్ పర్సంటేజ్ మన రాష్ట్రంలో ఎట్లా వుందంటే, తక్కువగానే వుందని చెప్పారు, అది కరెక్ట్. కాని స్కూల్స్ సమాచారం మరి ఎవరిచ్చారో కాని, అది పరమ ఘోరంగా వుంది.

( తిరిగి అంతరాయం )

శ్రీ కె.ఆర్. ఆమోస్ : రాంగ్ ఆన్సర్ ఇచ్చిన వారి మీద యాక్షన్ తీసుకోవాలి.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : సర్, సభలో రాంగ్ ఆన్సర్ ఇచ్చినందుకు గాను ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేయడమో లేక మరేదైనా యాక్షన్ తీసుకోవడమో చెయ్యాలి.

శ్రీ మహ్మద్ అహ్మదుల్లా సయ్యద్ : గౌరవ సభ్యులు అడిగిన దానికి, అందుబాటులో వున్న 10 సంవత్సరాల సమాచారం జిల్లాల వారీగా ఇచ్చాము. 20 సంవత్సరాల సమాచారం సాధ్యమైనంత త్వరగా తెలియజేస్తామని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

డ్రాపవుట్ రేటుకు సంబంధించి, ఇండియా స్థాయికి, ఆంధ్రప్రదేశ్ స్థాయికి వున్న వ్యత్యాసం వారికి తెలియజేస్తాను. ఆల్ ఇండియాలో, 2005-06లో 8.61 శాతం వుంటే, ఆంధ్రప్రదేశ్‌లో 5.42 శాతం వుంది.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

సర్, గౌరవ సభ్యులకు నేను సమాధానం వ్రాసి పంపిస్తాను.

MR CHAIRMAN: The Minister will give detailed reply. We have completed all the questions. After the tea break, I will take up the discussion on Motion of Thanks on Governor's Address. Now, tea break for fifteen minutes.

(Then the House adjourned at 11.43 a.m., for fifteen minutes tea break)

మ. 12.10

('టీ ' విరామం అనంతరం సభ తిరిగి మధ్యాహ్నం 12.17 ని.లకు ప్రారంభమయినది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు)

## అర్జీల సమర్పణ

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డిః అధ్యక్షా, ఈ రాష్ట్రంలో రాజీవ్ విద్యా మిషన్ నేతృత్వంలో అన్ని మండలాల్లో ఫిజికలీ హ్యాండిక్యాప్డ్ పిల్లలకు ఇన్‌స్ట్రక్టర్స్‌ని ఏర్పాటు చేశారు. ప్రతీ మండలంలోనూ టీచర్ ఉన్నారు. స్పెషల్ బిఇడి., స్పెషల్ డిప్లొమా ఎడ్యుకేషన్ చేశారు. వారికి కేవలం రూ.5,400, రూ.4,400 వేతనం చెల్లిస్తున్నారు. వారంతా దాదాపు 13 సంవత్సరాల నుండి పని చేస్తున్నారు. వీరికి రెగ్యులర్ పే స్కేల్స్ ఇవ్వాలనీ, స్కూల్ అసిస్టెంట్స్ క్యాడర్ స్కేల్స్ ఇచ్చి రెగ్యులర్ చేయాలని వారంతా కోరుతున్నారు. ఈ పిటీషన్‌ని స్వీకరించి వారికి న్యాయం చేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

( పిటీషన్‌ను సమర్పించడం జరిగింది )

MR. CHAIRMAN: It will go to the Committee on Petitions.

## ప్రత్యేక ప్రస్తావన

శ్రీ పాలడుగు వెంకట్రావుః అధ్యక్షా, హైకోర్ట్‌లో నిన్న వచ్చిన పిటీషన్ మీద పర్టికులర్‌గా గవర్నర్‌గారి పేరు తీసుకుని కామెంట్ చేశారు. ఇది గవర్నర్‌గారి మీద మామూలుగా మాటాడడం కాదు. ఆయన డిగ్రీని తీసుకొని ఒక రిటైర్డ్ ఐపిఎస్., అధికారి రాష్ట్రంలో గవర్నర్‌గా ఉన్నచోట ఈ పరిస్థితి నెలకొని ఉండడం అన్న మాట గవర్నర్ స్థానాన్ని అగౌరవపరచినట్లుగా ఉంది. అలా మాట్లాడడం వల్ల గవర్నర్ స్థానాన్ని లెజిస్లేచర్‌ని అగౌరపరచినట్లే. మిగతా విషయాల్లో వారి ఇష్టం వచ్చినట్లు చెప్పమనండి. ఈ విషయంలో ఏ విధంగానూ కామెంట్ చేయడానికి సరిపోరు. గవర్నర్‌గారి పేరు తీసుకొని, వారి డిగ్రీ తీసుకొని మాట్లాడడం కోర్ట్‌కి న్యాయం కాదు. గవర్నర్‌గారి స్థానాన్ని కించపరచడమే. ఈ దేశంలోని అతి పెద్ద వ్యవస్థని కించపరచడమే అవుతుంది. సమాజంలోని అతి పెద్ద స్థానంలో ఉన్న, లెజిస్లేచర్‌కి సంబంధించిన నాయకులు, కేంద్ర ప్రభుత్వం తరఫున నాయకులైన వారి మీద ఈ విధంగా మాట్లాడడం జ్యుడీషియరీకి తగదు. జ్యుడీషియరీ ఇతర విషయాల్లో ఏమి మాట్లాడినా ఫరవాలేదు. గవర్నర్‌గారి విషయంలో చెప్పిన మాటలకు అభ్యంతరం చెబుతున్నాము. కోర్ట్‌కి అది తగదని చెప్పదలచుకున్నాము.

(ట్రెజరీ బెంచీల వారు తామంతా కూడా ఏకీభవిస్తున్నామని అన్నారు)

మ. 12.20

(గౌరవ సభ్యులు పాలడగు వెంకట్రావు గారు హైకోర్టు జడ్జి నర్సింహారెడ్డి గారు రాష్ట్ర గవర్నరు గారి మీద చేసిన కామెంట్ మీద అభ్యంతరం వ్యక్తపరచిన దానితో సభ్యులందరూ ఏకీభవిస్తూ సభలో ఒక రిజల్యూషన్ పాస్ చేయాలని కోరసాగారు.)

మిస్టర్ ఛైర్మన్ ః స్టేట్‌మెంట్ ఏమి లేకుండా అభ్యంతరం ఏమి చెపుతాం. How can you move the resolution. It is a constitutional body. It is a judicial body.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : అధ్యక్షా, రాజ్యాంగ ప్రతినిధి మీద ఈ విధంగా వ్యాఖ్యలు చేయడం అభ్యంతరకరం. న్యాయవ్యవస్థ మీద అపారమైన నమ్మకమున్న వ్యక్తులుగా ముఖ్యంగా కానిస్టిట్యూషనల్ రిప్రజెంటేషన్ చేసే వ్యక్తి మీద ఈ రకంగా వ్యాఖ్యలు చేయడం ఈ హౌస్ కన్సర్న్ ...

MR. CHAIRMAN: We have to respect His Excellency Governor; we have to respect our highest judicial body. There are lines drawn.

Sri RUDRARAJU PADMARAJU : But, there should not be any overlapping. One should not interfere with others.

మిస్టర్ ఛైర్మన్ : అందువల్లనే మనం కూడా లిమిట్‌లో ఉండాలి.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, రాజ్యాంగ అధినేత మీద ఈ విధంగా బాధ్యత కలిగిన జుడిషియల్ వ్యక్తులు కామెంట్ చేయడమనేది చాలా విచారకరమైన విషయం. లెజిస్లేచర్‌గా దానిని అంగీకరించే పరిస్థితిలో మనం కూడా లేము. కాబట్టి ఈ హౌస్ తరపున సభ్యులందరూ కూడా జుడిషియల్ వ్యక్తులు రాష్ట్ర గవర్నరు గారి మీద చేసిన కామెంట్స్ తాలూకు విచారం వ్యక్తం చేస్తున్నాం. దీనిని రికార్డు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, మీడియాలో వచ్చిన దానిని బేస్ చేసుకొని దీనిని తీసుకుంటున్నామా లేక కోర్టు ఆ విధంగా అన్నట్లుగా తీసుకొని మాట్లాడుతున్నామా అనేది తెలుసుకొని మాట్లాడితే బాగుంటుంది.

MR.CHAIRMAN: Let's not go into further details. I will go through the record.

(INTERRUPTIONS FROM POCHIMREDDY SUBBA REDDY)

Subba Reddy Garu, it is a very sensitive and delicate matter. The House expressed its concern. We have to respect both His Excellency Governor and Judiciary also. Let me go through the record. Now, leave the matter like that.

DR. P.V. RANGA RAO (NOMINATED): The Hon'ble Chairman will examine it.

MR.CHAIRMAN: I cannot examine other things. We have expressed our concern.

శ్రీ తేలుకుట్ల గోపాల వెంకట కృష్ణారెడ్డి (గుంటూరు) : అధ్యక్షా, రాష్ట్రానికి చెందిన మొదటి వ్యక్తి గురించి ఆ విధమైన వ్యాఖ్యలు వచ్చినప్పుడు మనం అలాగే దానిని సరిదిద్దుకు పోకుండా చర్చ జరిగితే బాగుంటుంది.

MR. CHAIRMAN: I have not seen the record. I have only said that I will go through it. ఇలాంటి విషయాల మీద ఎక్కువ సేపు చర్చించకపోవడం మంచిది. Now, all Papers to be laid on the table are deemed to have been laid on the table of the House. All the Papers to be placed on the table of the House are placed on the Table.

<u>సభా సమక్షంలో ఉంచే పత్రాలు</u>

1. A copy of the Andhra Pradesh Excise (Amendment) Ordinance, 2010 (A.P. Ordinance No.4 of 2010), as required under clause 2(a) of Article 213 of the Constitution of India.
2. A copy of the Andhra Pradesh Farmers Management of Irrigation Systems (Amendment) Ordinance, 2010 (A.P. Ordinance No.1 of 2010), as required under clause 2(a) of Article 213 of the Constitution of India.
3. A copy of the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Ordinance, 2010 (A.P. Ordinance No.2 of 2010), as required under clause 2(a) of Article 213 of the Constitution of India.
4. A copy of the National Academy of Legal Studies and Research University (Amendment) Ordinance, 2010 (A.P. Ordinance No.3 of 2010), as required under clause 2(a) of Article 213 of the Constitution of India.

<u>సభా సమక్షంలో పెట్టే పత్రం</u>

A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 15th February, 2010.

Now, motion on the addressed by H.E. Governor.

శ్రీ కసుకుల జనార్ధన్ రెడ్డి (నామినేటెడ్) : అధ్యక్షా, నిన్న ఆంధ్రజ్యోతి పేపర్‌లో వచ్చిన దాని మీద మేమంతా ప్రొటెస్ట్ చేస్తున్నాం. దాని మీద చర్చకు అనుమతించవలసిందిగా కోరుచున్నాను.

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి : అధ్యక్షా, ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన సంఘటన మీద చర్చకు అనుమతించాలి. దీనిమీద చర్చించిన తరువాతనే మిగతా అంశాలు చర్చకు చేపట్టాలి.

<u>సభా కార్యక్రమం – సభలో ఆర్డినెన్సుల ప్రవేశపెట్టుట గురించి</u>

MR.CHAIRMAN: You were all in my Chamber. I have sent a message also. The Secretary contacted in person the Hon'ble Chief Minister, Hon'ble Home Minister on the same subject. I have deputed the Secretary on the job.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, హోం మంత్రి గారి చేత స్టేట్‌మెంట్ ఇప్పిస్తామన్నారు.

మిస్టర్ ఛైర్మన్ : హోం మంత్రి గారు అసెంబ్లీలో స్టేట్‌మెంట్ చేస్తున్నారు. అక్కడ అయిపోగానే ఇక్కడకు వస్తారు.

(ఆంధ్రజ్యోతి పేపర్‌లో వచ్చిన అంశం మీద చర్చకు అనుమతించాలని ట్రెజరీ బెంచెస్ నుండి, ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన సంఘటన మీద చర్చకు అనుమతించాలని ప్రతిపక్ష పార్టీల నుండి అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : మోహన్ రెడ్డి గారు, నాగేశ్ గారు, యాదవరెడ్డి గారు, కృష్ణారెడ్డి గారు అందరూ దయచేసి కూర్చోండి.

శ్రీ తేలుకుట్ల గోపాల వెంకట కృష్ణారెడ్డి : అధ్యక్షా, హోం మంత్రి గారు వచ్చే లోపు ఆంధ్రజ్యోతి పేపర్‌లో వచ్చిన అంశం మీద చర్చకు అనుమతించండి.

MR. CHAIRMAN : Krishna Reddy Garu, that paper was sent to Secretary yesterday . He is examining it. He will come up with the rule position tomorrow.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, బిల్లులు కూడా టేబుల్ లేయిడ్ చేశారా?

మిస్టర్ ఛైర్మన్ : అవును. Bills are placed on the Table of the House.

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి : అధ్యక్షా, ఉస్మానియా యూనివర్సిటీలో పోలీసులు జరిపిన దమనకాండ మీద రూలింగ్ ఏమిటి? దీని మీద మీరు ఏమీ చెప్పడం లేదు.

మిస్టర్ ఛైర్మన్ : యాదవ రెడ్డి గారూ, ఒక నిమిషం కూర్చొండి. వీరభద్రరావు గారు ముఖ్యమైన అంశం మీద ఒక నిమిషం మాట్లాడతారు.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, కానిస్టిట్యూషనల్ ప్రొవిజన్స్ ప్రకారం చాలా అత్యవసర పరిస్థితులలో మాత్రమే ఆర్డినెన్స్ జారీ చేయాలి. సమీపంలో సెషన్స్ లేవు అన్న పరిస్థితులలో మాత్రమే ఆర్డినెన్స్ ఇవ్వాలి. ఇప్పుడు జారీ చేసిన 1 of 2010 Dt. 30.01.2010, 2 of 2010 Dt. 02.02.2010, 3 of 2010 Dt.04.02.2010, 4 of 2010 Dt. 05.02.2010 మొదలైన నాలుగు ఆర్డినెన్స్‌లను చూస్తే రెండు, మూడు రోజులలోనే జారీ చేసే అత్యవసర పరిస్థితి మాకు ఏమి కనపడలేదు. ఈ ఆర్డినెన్స్‌లు జారీ చేసేనాటికే అసెంబ్లీ సమావేశాల ప్రారంభ తేదీ గురించి మంత్రి వర్గంలో డిసైడ్ కావడం, ఆ తేదీ గురించి మీడియాలో రావడం జరిగింది. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యే తేదీని 15 వ తేదీగా నిర్ణయిస్తూ ఫిబ్రవరి, 9 వ తేదీన నోటిఫికేషన్ కూడా ఇవ్వడం జరిగింది. అందుచేత అప్పటికే సమావేశాలు 15 వ తేదీ నుండి ప్రారంభమవుతాయని తెలిసి కూడా ఆర్డినెన్స్ జారీ చేయడమనేది సరైన సంప్రదాయం కాదని మా అభిప్రాయం. ఇది కానిస్టిట్యూషనల్ ప్రొవిజన్సును అతిక్రమించినట్లు అవుతుంది. దుర్వినియోగం చేసినట్లు అవుతుంది. ఇప్పుడు జారీ చేసిన ఆర్డినెన్స్‌ల మీద మా అభ్యంతరం తెలుపుతూ నోటీసు ఇద్దామనుకున్నాం. భవిష్యత్తులో అయినా సరే సమావేశాలు జరిగే సమయంలో బిల్లులు పెట్టుకోవాలి తప్ప అనవసరమైన ఆర్డినెన్స్‌లను జారీ చేసి రాజ్యాంగం కల్పించిన అవకాశాన్ని దుర్వినియోగం చేయకూడదని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. రెండవది, ఆర్డినెన్స్ జారీ చేసిన తరువాత దానిని మెంబర్లకు సర్క్యులేట్ చేయాలి. ఆ విధంగా మెంబర్లకు సర్క్యులేట్ కావడం లేదు. ఆర్డినెన్స్ కాపీలు మెంబర్లకు వచ్చేలోపునే నోటిఫికేషన్ వస్తుంది. నోటిఫికేషన్ జారీ చేసిన తరువాత మెంబర్లకు ఆర్డినెన్స్ కాపీలు వస్తున్నాయి.

మ.12.30

అది కూడా సక్రమమైన రీతిలో లేదు. కాబట్టి ఆర్డినెన్స్ అనేది మధ్యలో అడ్డంకి ఏర్పడే రీతిలో కనబడుతోంది. ఈ విధమైన ప్రొసీజర్ కాకుండా ఒక సిస్టిమాటిక్ మానర్‌లో శాసనసభలో బిల్లు అప్రూవల్ తీసుకోమనండి. అయిదు, పది రోజులలో మించిపోయినదేమీలేదు కదా. పార్లమెంట్‌లో గానివ్వండి, ఇతర శాసనసభలలో గానివ్వండి కనీసం పదిహేను రోజుల ముందుగా తెలియపరచే సాంప్రదాయం ఉన్నది. మిగతా సెషన్స్‌కి అంత టైమింగ్ అక్కర్లేదు. కానీ బడ్జెట్ సెషన్‌లో మాత్రం ముందుగా తెలియచేసే విధంగా చర్యలు తీసుకుంటే బాగుంటుందని తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన విషయంలో సాధారణంగా చట్టం యొక్క నియమ నిబంధనలను మనమందరం గౌరవించవలసిన అవసరం ఉంది. రెండవ అంశం ఇరిగేషన్ విషయానికి వస్తే 31, జనవరి నాటికి ఎక్స్‌పైరీ అవుతున్న నేపథ్యంలో అమెండ్‌మెంట్ తీసుకువచ్చే పరిస్థితి లేదు కాబట్టి ఆర్డినెన్స్ ఇవ్వడం జరిగింది. మిగతా విషయాలలో అదే విధమైన అవసరాన్ని గుర్తించి చేశాము గానీ అందుకు భిన్నంగా చేయాలనే ఉద్దేశం కాదు. భవిష్యత్తులో ఇలాంటివి రాకుండా చేసే ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : ఇంకా తొందరగా జనవరి మొదటి వారంలో తీసుకుంటే దానికొక రీజనబుల్ టైమింగ్స్‌లో ఆర్డినెన్స్ ఇష్యూ చేసినట్లు అవుతుంది. చివరి నిముషంలో ఇవ్వడమనేది సరైనది కాదు. ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్ గురించి పెట్టారు. వారం రోజులలో అంత అర్జెన్సీ ఏముంది సార్? అటు శాసనసభలో, ఇటు మండలిలో పెట్టి ఆమోదం తీసుకుంటే బాగుంటుందిగానీ దానికంత అర్జెన్సీ ఏముందిసార్? దయచేసి ఇటువంటి సిస్టమ్ రిపీట్ చేయకుండా చట్టసభలకు తగిన గౌరవం ఇవ్వాలని కోరుతున్నాను. చట్ట సభలు జరుగుతాయని తెలిసిన తరువాత ఆర్డినెన్స్ ఇచ్చేటువంటి సంప్రదాయం విరమించుకోవాలని కోరుతున్నాను.

MR. CHAIRMAN : While introducing the Bill, the concerned Minister will explain the reasons for issuing the Ordinance by the Government.

శ్రీ దాడి వీరభద్రరావు : ఏ కారణం చేత అర్జెన్సీ వచ్చింది దీని నెసిసిటీ ఏమిటనేది సభలో పెట్టవలసిన అవసరమున్నది.

శ్రీ చుక్కా రామయ్య : ఇచ్చిన ఆర్డినెన్స్‌లో లీగల్ ఎడ్యుకేషన్, రిజర్వేషన్ గురించి ఉన్నది. ఆ రిజర్వేషన్‌గురించి అంత తొందరేమి వచ్చిందనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

MR. CHAIRMAN : It is already placed on the Table of the House.

శ్రీ కొంపల్లి యాదవరెడ్డి : యూనివర్శిటీలో జరిగిన దమనకాండపై చర్చకు ఇప్పుడు అనుమతి ఇవ్వాలి సార్.

MR. CHAIRMAN : I don't allow....

SRI K. YADAVA REDDY: Mr. Chairman, Sir, I request you kindly to allow a discussion .

(అంతరాయం)

MR. CHAIRMAN: The concerned Minister is in the lower House. As soon as she completes her business there, she will come here and will give a statement so that you all can participate in the discussion. Without giving a statement by the Minister, there is no meaning in discussing the issue.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : హోం మినిస్టర్‌గారు శాసనసభలో ప్రకటన చేస్తున్నారు. తరువాత అక్కడ చర్చ జరుగుతుంది. ఈ లోపల ఇక్కడకు వచ్చే అవకాశము లేదు కాబట్టి ......

శ్రీ బి. మోహన్ రెడ్డి : మేడమ్‌ని మేము రమ్మని అనడం లేదు. ఈ లోపల ఇక్కడ చర్చ జరిగితే తమరు నోట్ చేసుకొని ......

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ముందు నన్ను మాట్లాడనివ్వండి. నేను పూర్తిచేసిన తరువాత మీ సందేహాలను అడగండి. మధ్యలో మాట్లాడితే ఎలాగ? ఒక్క నిముషం టైం ఇవ్వండి నాకు. మినిస్టరు గారు శాసనసభలో స్టేట్‌మెంట్ ఇస్తున్నారు. దానిమీద చర్చ జరుగుతుంది. ఈ లోపల ప్రభుత్వం చెప్పే వివరణలను మీరు దృష్టిలో ఉంచుకొని అర్థవంతమైన చర్చ జరగడానికి అవకాశముంటుంది కొద్ది సమయం ఆగితే ఇక్కడ కూడా చర్చిద్దామని మనవి చేసుకుంటున్నాను.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత క్లారిఫికేషన్ గానీ, డిస్కషన్ గానీ చేస్తే అర్థముంటుంది గానీ స్టేట్‌మెంట్ ఇవ్వకుండా మాట్లాడితే ఎలా?

(అంతరాయం)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ప్రతిపక్ష సభ్యులు కోరినమీదట హోం శాఖా మంత్రిగారు దిగువసభలో స్టేట్‌మెంట్ ఇస్తున్నారు. అటువంటప్పుడు ఇక్కడ చర్చించడంలో అర్థం లేదు.

(అంతరాయం)

మ. 12.40

మిస్టర్ ఛైర్మన్ : హోం మినిస్టరు గారు ఇక్కడ చెప్పారు, అక్కడ కాగానే వచ్చి స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు.

శ్రీ కొంపల్లి యాదవరెడ్డి : అక్కడ కాగానే ఇక్కడకు వచ్చి స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

మిస్టర్ ఛైర్మన్ : రైట్. Agreed. అక్కడ కాగానే ఇక్కడకు వచ్చి స్టేట్‌మెంటిస్తారు.

<u>గవర్నరు ప్రసంగంపై ధన్యవాదాలు</u>

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : అధ్యక్షా, 15-2-2010న ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు నుద్దేశించి గవర్నరు గారు దయతో చేసిన ప్రసంగానికి గాను 11వ సమావేశానికి హాజరైన శాసన పరిషత్తు సభ్యులు ప్రగాఢ కృతజ్ఞతా బద్ధులై వున్నారు. మొట్టమొదట మాట్లాడే అవకాశం కలిగినందుకు ఆనందం వ్యక్తం చేస్తున్నాను.

( శ్రీ కృష్ణ కమిషన్ గురించి ప్రస్తావించాలని కొందరు సభ్యులు సూచన చేశారు.)

సభ్యుల అభిప్రాయం తప్పనిసరిగా నా ఉపన్యాసంలో పొందుపరుస్తాను.

రాష్ట్ర గవర్నరు గారు, నాకు తెలిసి, ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో తెలుగు వచ్చిన గవర్నరుగా వారు తెలుగులో ప్రసంగించిన నేపథ్యంలో ...

( మొత్తం తెలుగులో మాట్లాడలేదు అని కొందరు సభ్యులు అన్నారు.)

అక్కడక్కడ తెలుగు భాషను ఉపయోగించినందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాను. మధ్యలో మీరు కామెంట్సు చేయడం పద్ధతి కాదు. స్టార్టింగులోనే ఇలా అయితే, ఏదో సామెత చెప్పినట్లు, అక్షింతలిచ్చి ఆశీర్వదించమంటే బయటకు పోయి నోట్లో వేసుకున్నాడన్నట్లుంటుంది. మీకు అవకాశం వచ్చినపుడు మీరు మాట్లాడండి.

ఏది ఏమయినా, ఈనాడు రాష్ట్ర గవర్నరు గారు రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిని కాంక్షిస్తూ, తన ప్రసంగంలో సంక్షేమ పథకాలను యథావిధిగా ఆర్థికంగా బలాన్ని పెంచుకుంటూ తమ ప్రభుత్వం కొనసాగుతుందని వారు చేసిన ప్రసంగం స్ఫూర్తిదాయకంగా వుంది. స్థూలంగా ఈ ప్రసంగం అభివృద్ధి, పురోభివృద్ధికి నిదర్శనంగా వుంది. వారు జవహర్‌లాల్ నెహ్రూ గారిని ఉటంకిస్తూ శాంతి లేకపోతే కలలు కల్లలుగా ఆగిపోవడం జరుగుతుందని చెప్పడం అది ప్రస్తుత రాష్ట్ర పరిస్థితి నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకునే. శాంతిని కాంక్షిస్తూ వారు చేసిన సూచనలను మేము ఆహ్వానిస్తూనే ప్రస్తుత పరిస్థితికి కారణమైన తెలంగాణా రాష్ట్ర ప్రక్రియకు, ఆ అంశానికి ముడిపడిన శ్రీ కృష్ణ కమిషన్ అంశాన్ని కూడా వారి ప్రసంగంలో పొందుపరచివుంటే బాగుండేది. ఇప్పటి వరకూ జరిగిన పరిణామాలు, ఈ అశాంతికి కారణమైన పరిస్థితులపై కేంద్రప్రభుత్వం ఒక జవాబుదారీతనంతో హోంమంత్రిత్వ శాఖ నేపథ్యంలో డిసెంబరు 9 నుంచి ఈ రోజు వరకూ వారు తీసుకున్న చర్యలను ఉటంకిస్తే బాగుండేది. ఏది ఏమయినా వారు దానిని ప్రస్తావించకపోవడం శోచనీయం. సభ్యుల యొక్క ఆందోళన, మా ఆందోళనా కూడా అదే. ఇప్పుడున్న పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వ జవాబుదారీ తనం – ఎందుకంటే, కామన్ మినిమం ప్రోగ్రాములో పెట్టి, యూనియన్ గవర్నమెంటులో రాష్ట్రపతి ప్రసంగంలో కూడా కోట్ చేసిన సందర్భాలు గతంలో ఉన్నాయి అధ్యక్షా.

ఏది ఏమయినా గవర్నరు గారి ప్రసంగంలో వారు స్వర్గీయ రాజశేఖర రెడ్డి గారిని ఉటంకిస్తూ 2004 నుంచి 2009 వరకూ వారు చేపట్టిన కార్యక్రమాలు శ్లాఘనీయం, అభినందనీయం అని; స్వర్గీయ రాజశేఖర రెడ్డి గారు ఒక మహోన్నత వ్యక్తిగా, జనహృదయ నేతగా, సంక్షేమ కార్యక్రమాలను వారు ప్రపంచంలోనే ఒక

ఆదర్శవంతంగా చేసిన నేపథ్యం గురించి ఉటంకించడం నిజంగా చాలా సంతోషదాయకం అని మనవి చేస్తున్నాను. వారు స్వర్గస్థులైనప్పటికీ బి.బి.సి. లాంటి ఉన్నతమైన వ్యవస్థలో ఒక పేజీ వెబ్‌సైటులో పెట్టారు, సంక్షేమానికి పరమార్థం, అభివృద్ధికి పరమార్థం అంటూ రాజశేఖరరెడ్డి గారు చేసిన కార్యక్రమాలను ఉటంకించడం – ఆంధ్రప్రదేశ్ తరపున, ముఖ్యంగా రాష్ట్ర శాసన మండలి సభ్యుడిగా మన రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రికి దొరికిన అరుదైన గౌరవానికి నేను ఈ సభ ద్వారా నిజంగా సంతోషం వ్యక్తపరుస్తున్నాను అధ్యక్షా.

గవర్నరు గారు వారు చేసిన ప్రసంగంలో ప్రస్తుతం ఉన్న ప్రత్యేక పరిస్థితులలో – నేను సబ్జెక్టువైజ్ వ్యవసాయం, పరిశ్రమలు, సాంఘిక సంక్షేమం, నీటిపారుదల, విద్య మొదలైన అంశాలపై మీరిచ్చిన సమయంలో మాట్లాడే ముందు – ఈ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తామని గవర్నరు గారు చెప్పడం; ముఖ్యంగా లౌక్యులు, సమయస్ఫూర్తి ఉన్న వ్యక్తి, 15 సార్లు బడ్జెటును ప్రవేశ పెట్టిన శ్రీ కొణిజేటి రోశయ్య గారు ముఖ్యమంత్రిగా వారి సారథ్యంలో తప్పనిసరిగా అన్ని ప్రాంతాలకు న్యాయం జరుగుతుంది. ముఖ్యంగా రాబోయే రోజులలో వెనుక బడిన తెలంగాణా ప్రాంతానికి కూడా ప్రత్యేకంగా న్యాయం జరుగుతుంది అని విశ్వసించే వ్యక్తిగా నేను ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నాను అధ్యక్షా. కేంద్ర ప్రభుత్వంలో ఈ యొక్క ఆర్థిక మాంద్యం ఉన్న పరిస్థితులలో గవర్నరు గారు మెన్షన్ చేశారు, మనకు ఆర్థిక ఇబ్బందులున్నాయి, అనుకోని సంఘటనలు జరిగాయి. ముఖ్యమంత్రి గారి మరణం, వరదల బీభత్సం, వేలాది కోట్ల నష్టం నాలుగైదు జిల్లాలలో ఆర్థికపరమైన ఇబ్బందులున్నాయి. దాని రేటింగులో కూడా ఇబ్బందులున్నాయి. ఈ రాష్ట్రంలో దాదాపు 92 శాతం పైన కరువు మండలాలుగా డిక్లేర్ చేసిన పరిస్థితి అధ్యక్షా.

ఈ మూడు యాస్పెక్ట్స్‌లో ఈ రోజు 33 మంది పార్లమెంటు సభ్యుల్ని గెలిపించిన ఆంధ్రప్రదేశ్‌గా, సోనియాగాంధీ గారి నాయకత్వంలో యుపిఎ గవర్నమెంటు మన్మోహన్ సింగ్ గారు తప్పనిసరిగా ఈ క్లిష్ట పరిస్థితులలో ఈ పథకాల కొనసాగింపు కొరకు, అభివృద్ధి కార్యక్రమాల కొరకు గవర్నరు గారి ప్రసంగంలో చెప్పినట్లు భారీ నీటి పారుదల, జలయజ్ఞం గాని, పోలవరం గాని, ప్రాణహిత చేవెళ్ల గాని, కాంతాలపల్లి వ్యవహారం గాని, దుమ్ముగూడెం ప్రాజెక్టులు పూర్తి చేయడం గాని, వివిధ రంగాలలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల కొనసాగింపు కొరకు వారు చేయూతనిస్తారని ప్రగాఢంగా నమ్మే వ్యక్తిగా, ఒక శాసనమండలి సభ్యుడిగా ఈ సభ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాల్సి వుందని మీ ద్వారా కోరుతున్నాను అధ్యక్షా. ఎందుకంటే, అనేక రకాలుగా ఆర్థిక బలం కూడగట్టుకోవాలంటే, ఇప్పుడున్న పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం దీనిని కొనసాగించాలంటే ఉచిత విద్యుత్తు గాని, పావలా వడ్డీ గాని, కిలో రెండు రూపాయల బియ్యం పథకం గాని కొనసాగించాలంటే తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వం ఇతోధికంగా అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువగా ఆంధ్రప్రదేశ్‌ను ఈ ప్రత్యేక పరిస్థితులలో ఆదుకోవాల్సిన అవసరం ఉంది. తప్పనిసరిగా నిర్మాణాత్మకమైన వత్తిడి అది రైల్వే రంగం గాని, ఇతర రంగాలు గాని, అభివృద్ధి కార్యక్రమాలు తెచ్చుకోవడం గాని, మనమందరం ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా ఒకటై ఇతర రాష్ట్రాలు ఏ విధంగా చేస్తున్నాయో అంతకంటే ఎక్కువగానే అందరం గవర్నరు గారు చేసిన ప్రసంగానికి అనుకూలంగా తప్పనిసరిగా చేస్తాము. ఆ దిశలో పథకాలను సాధించుకోవడం కొరకు కూడా ప్రయత్నం చేస్తాము. ముఖ్యంగా జలయజ్ఞంలో జాప్యం వంటివి ఉండకుండా వుండాలంటే ఆర్థిక జవాబుదారీతనం ఉండాలంటే, బడ్జెటు నిర్వహణ ఇంకోరకంగా ఇబ్బంది లేకుండా ఉండాలంటే, రోశయ్య గారికి సమయ స్ఫూర్తి, సమర్థ నిర్వహణ ఉన్నప్పటికీ, పై నుంచి కూడా సపోర్టు అవసరం. కేంద్ర ప్రభుత్వం తప్పనిసరిగా చేయాల్సివుంటుంది కాబట్టి ఆ దిశలో మనమందరం ప్రయత్నం చేద్దామని తెలియజేస్తున్నాను.

మ. 12.50

ప్రాజెక్టులు సాధించుకోవడంలో అనేక కార్యక్రమాలు చేస్తున్నాము. 2004-09 సంవత్సరాల్లో వార్షిక వృద్ధి రేటు జాతీయ స్థాయిలో నాలుగు శాతం ఉండగా, మన రాష్ట్రంలో ఐదు సంవత్సరాల కాలంలో మూడు శాతం వృద్ధి రేటు, 6.4 శాతం అత్యధిక వృద్ధి రేటుని సాధించింది. దీనికి మేనేజ్‌మెంట్, ముందు చూపు, విషయ పరిజ్ఞానం, పరిపాలనా అనుభవం ఇవన్నీ కౌంట్ అయ్యాయి. ఆంధ్ర రాష్ట్రంలో ముందెన్నడూ లేని విధంగా 8.98 శాతం వార్షిక వృద్ధి రేటుని సాధించింది. దీనికి స్వర్గీయ డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో చేపట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలే కారణమని తెలియజేస్తున్నాను. రోశయ్య గారు ఆయనకు కుడి భుజంగా ఉండి ఈ అభివృద్ధికి కారకులైనందున నేటి ముఖ్యమంత్రి గార్ని కూడా అభినందిస్తున్నాను. జన హృదయ నేతగా స్వర్గీయ డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు మిగిలిపోతారు. వార్ని ఒక మోడల్ ముఖ్యమంత్రిగా అమెరికా అధ్యక్షులు అప్రీషియేట్ చేశారు. వ్యవసాయానికి, రైతాంగానికి నిలువుటద్దంగా, రైతుకి మారుపేరుగా డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు నిలిచారు. వై ' అంటే యూత్ ఫుల్, 'ఎస్' అంటే సక్సెస్‌ఫుల్, 'ఆర్' అంటే రాయల్‌గా ఉన్న వ్యక్తి ఆయన. ఆయన చివరి శ్వాస విడిచేంత వరకూ కూడా అన్ని విధాలా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేశారు. ఆ మహానుభావుడు ఇప్పుడు లేడు, వారుచేసిన మంచిని చెప్పుకోవడం ముదావహంగా ఉంటుంది. అందుకే రాజశేఖరరెడ్డి గారి పేరు చిరస్థాయిగా నిలిచే విధంగా ఉండేందుకు 'భారత రత్న' ఇవ్వాలని కోరాము. అదే విధంగా రాజశేఖర రెడ్డి గారి పేరున పోస్టల్ స్టాంప్ విడుదల చేయాలని కోరాము. పార్లమెంట్ లో వారి చిత్రపటాన్ని కూడా ఆవిష్కరింపజేయాలని కూడా కోరాము.

1068 మండలాలను నేడు రాష్ట్ర ప్రభుత్వం కరవు మండలాలుగా ప్రకటించింది. నష్టపోయిన రైతులకు రూ.576 కోట్లు విడుదల చేసింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో, ఆహార ధాన్యాల ఉత్పత్తి 40 లక్షల టన్నుల మేరకు తగ్గుతుందని గణాంకాలు తెలుపుతున్నాయి. అనావృష్ట సృష్టించిన సమస్యల వలయం నుండి మనం పూర్తిగా బయట పడాలంటే అనేక కార్యక్రమాలు చేసుకొంటూ ముందుకు వెళ్లాలి. వరదల వల్ల శ్రీశైలం ప్రాజెక్టుకి 25 లక్షల క్యూసెక్కులకు పైబడి నీరు వచ్చి చేరింది. 10వేల సంవత్సరాలకు ఒక్క సారి మాత్రమే ఈ రకమైన పరిస్థితి వస్తుందని గవర్నర్‌గారు తన ప్రసంగంలో చెప్పడం చాలా ఇబ్బందిగా ఉంది. 12456.27 లక్షల నష్టం ఏర్పడింది. దానికి కూడా ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం వెయ్యి కోట్లని పరిహారంగా అనౌన్స్ చేసినప్పటికీ, ఇంకా ఇతోదికంగా ఆలస్యం చేయకుండా ప్రభుత్వం చేయాల్సిన బాధ్యత ఉంది. ఇంత పెద్ద విపత్తు వచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వం సహృదయంతో అవసరమైతే టెక్నికాలిటీస్‌ని ప్రక్కన పెట్టి మానవతా దృక్పథంతో ఈ రాష్ట్రాన్ని ఆదుకోవలసిన పరిస్థితి ఉందని ఈ సభ ద్వారా గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే సందర్భంలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరుకొంటున్నాను. వరదల్లో దెబ్బతిన్న కుటుంబాలకు లక్ష రూపాయలు తదితరాలు మెన్షన్ చేశారు. ఆ రోజు ముఖ్యమంత్రి గారు రాత్రి మొత్తం తన కార్యాలయంలో ఉండి వరద పరిస్థితులను పర్యవేక్షించారు. మేమందరం కూడా అక్కడకి వెళ్లడం జరిగింది. వరదల వల్ల కలిగిన డ్యామేజీని కంట్రోల్ చేయడానికి అన్ని ప్రతిపక్షాలు రాజకీయాలను ప్రక్కన పెట్టి అంతా సహకరించిన పరిస్థితి ఆనాడు ఉంది. ఈ సభ ద్వారా వారికి, టి.వి. ఛానల్స్ వారికి, ఏజన్సీలకు, టీ.వి.9 లాంటి వారందరూ కూడా ముందుకు వచ్చి చేశారు. వారందరికి కూడా అభినందనలు తెలియజేస్తున్నాను.

శాంతి భధ్రతల విషయం ఈ రోజు ఈ సభని అట్రాక్ట్ చేసిన పరిస్థితి ఉంది. హిజ్ ఎక్సలెన్సీ గారి ప్రసంగంలో నేను మెన్షన్ చేసినట్లు, శ్రీకృష్ణ కమిషన్ వ్యవహారం ఉంది. అమాయక విద్యార్థులపైన ఉస్మానియా యూనివర్శిటీలో జరిగిన అంశం కానీ, విశాఖపట్టణంలో జరిగిన నేపధ్యం ఏదైనప్పటికీ, ఈ ప్రసంగం ద్వారా నేను కోరుకొనేది.... పోలీస్ ఎక్సెసెస్ జరగకుండా, లా అండ్ ఆర్డర్ ప్రొటెక్ట్ చేసుకొనే విషయంలో, సంఘవిద్రోహ శక్తులు ఉంటేనే పోలీసులు అటువంటి కార్యక్రమాలు చేయాలి కానీ, అటువంటివి లేనప్పుడు ఆ ముసుగులో కొంత పోలీసులు ఎక్సెస్ చేసి

విద్యార్థులు, అమాయకపు మహిళలకు ఇబ్బందులు చేయడం ఎంతవరకు సమర్థనీయం కాదు. ఈ రోజు ముక్కుమీద వేలు వేసుకొనే పరిస్థితుల్లో ఎక్సెసెస్ జరుగుతున్నాయి. దానిని నివారించాల్సిన పరిస్థితి గవర్నర్‌గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వంపై బాధ్యత ఉంది. అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా, శాంతి భద్రతల వ్యవహారంలో ఏ ఇష్యూస్ అయితే వచ్చాయో, ఆ ఇష్యూకి సంబంధించి అన్న దమ్ములాగా, ఎవరి ప్రాంత అభిప్రాయాలు ఏది ఉన్నా ప్రజల అభిప్రాయానికి అనుగుణంగానే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ఉంటుందన్న విశ్వాసం మాకు అల్టిమేట్‌గా ఉంది. జవహర్‌లాల్ నెహ్రూ గారు శాంతి విషయంలో చెప్పినట్లు, అన్ని కలలు కూడా అని కల్లలుగానే ఉండే పరిస్థితి ఉంటుంది. జవహర్‌లాల్ నెహ్రూ గారు ఈ రాష్ట్ర పరిస్థితి గురించి, ఫజల్ అలీ కమీషన్ గురించి 1956వ సంవత్సరంలోనే చెప్పారు. ఆ వివరాల్లోకి నేను వెళ్లను. అభివృద్ధి కుంటు పడకుండా, ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో అంశం అంశంగా ఉంటుంది. అన్ని ప్రాంత సోదరులు కూడా దానికి సహకరించి, సామరస్యంగా, సమయస్ఫూర్తితో ఆ పద్ధతిలో మనందరం చేసుకొంటే ఇబ్బందులు ఉండవు. ఆవేశాలు అనర్థాలకు దారి తీయకుండా, విధ్వంసాలు విచ్ఛిన్న పరిస్థితులకు దారి తీయకుండా, అరాచకాలు అనర్థాలకు దారితీయకుండా, అందరం బాధ్యతగా ఉంటే, రాబోయే రోజుల్లో అంతా మంచి జరుగుతుందని మనవి చేస్తున్నాను.

పావలా వడ్డీ కార్యక్రమాన్ని రాజశేఖరరెడ్డి గారు ఈ రాష్ట్రంలో ప్రారంభించారు. రాజశేఖర రెడ్డి అంటే పావలా వడ్డీ అనే నానుడి ఆ రోజుల్లో ఉంది. ప్రపంచంలోనే ఒక ఆదర్శమైన స్కీమ్ అది. రైతులకు ఏడు గంటల పాటు కరెంటు సరఫరా చేస్తామని అన్నారు. మేము ఎన్నికల్లో తొమ్మిది గంటలు ఇస్తామని చెప్పాము. ఇప్పుడు ఉన్న ఆర్థిక మాద్యం పరిస్థితుల్లోంచి మనం బయట పడాలని ఆ భగవంతుణ్ణి నేను కోరుకొంటున్నాను. ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా చేయడం, ముప్పై కేజీల బియ్యం పథకం తప్పకుండా కొనసాగించే పరిస్థితులు రావాలని ఆ భగవంతుని కోరుకొంటున్నాను. ఈ విషయాల్లో ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకొని ముందుకు సాగాలని కోరుకొంటున్నాము. గవర్నర్ గార్కి ధన్యవాదాలు తెలియజేసుకొంటూనే, ఈ కార్యక్రమాలను గవర్నర్‌గారి ప్రసంగంలో పొందుపరిస్తే బాగుండేదని నేను తెలియజేస్తున్నాను. వ్యవసాయ వ్యవహారాల్లో కూడా పంటరుణాలపై పావలా వడ్డీ పథకం కార్యక్రమాన్ని కొనసాగించాలని చెప్పారు. ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా రైతాంగానికి రూ.70 వేల కోట్ల ఋణ మాఫీ పథకం ఇచ్చిన చరిత్ర ఉన్న యు.పి.ఏ. ప్రభుత్వానికి, సోనియా గాంధీ గారి నాయకత్వానికి, మన్మోహన్ సింగ్ గారి నాయకత్వానికి మరోమారు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఋణమాఫీ పథకం అమలు ద్వారా 63లక్షల81వేల మంది రైతులకు లబ్ది చేకూర్చారు. ఈ పథకం వర్తించని రైతులకు రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వంలో ఐదు వేల రూపాయలు వారికి ఇచ్చి 36లక్షల మంది రైతులకు లబ్ది చేకూర్చారు. ఇన్‌పుట్ రెగ్యులేషన్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ చూపించింది. రాజశేఖరరెడ్డి గారి చొరవతో తీసుకొన్న కార్యక్రమాలు, రోశయ్య గారి నాయకత్వంలో తీసుకొంటున్న కార్యక్రమాలు, కొనసాగించేందుకు ప్రయత్నిస్తున్నందుకు అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దిశ – దశ ఉండేట్లు గవర్నర్ గారు ఇచ్చిన ప్రసంగానికి మీద్వారా వారికి ధన్యవాదాలు చెపుతున్నాను. ఫుడ్ ప్రాసెసింగ్ విషయం, పండ్ల విస్తీర్ణం విషయాలు ఈ ప్రసంగంలో తెలియజేశారు. వ్యవసాయ రంగంలో 2009-10 సంవత్సరానికి 13 లక్షల కంటే మించిన రైతులకు సాంకేతిక నైపుణ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ విషయంలో, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను మేము అభినందిస్తున్నాము. వ్యవసాయం, త్రాగునీటి అవసరాలకు, ఈసారి జలయజ్ఞం ప్రత్యేక శ్రద్ధ వహించడంతోబాటు, ఈ రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను ముందుకు తీసుకు పోతోంది. ఈ జలయజ్ఞం కార్యక్రమం ద్వారా 19లక్షల 96 వేల ఎకరాలకు వారు కొత్తగా ఆయకట్టు ఏర్పాటు చేశారు. మూడు లక్షల 8వేల ఎకరాల విస్తీర్ణాన్ని స్థిరీకరించడం జరిగింది. అనుకొన్న టార్గెట్ చేరుకోవడానికి, కొన్ని ఇబ్బందుల వల్ల కొంత కొంత నత్త నడక నడుస్తున్నప్పటికీ, అనేక కార్యక్రమాలు దీని ద్వారా చేశారు. అందువల్లే వృద్ధి రేటు, జాతీయపెరుగుదల రేటు 1.9 పర్సెంట్ ఉన్న నేపథ్యంలో ఆహార ధాన్యాలు, మన రాష్ట్రం 8 శాతం సగటు వార్షిక వృద్ధి రేటు దీని వల్లే సాధించిన విషయం శ్లాఘనీయం. గత ఐదు సంవత్సరాల కాలానికి ఇదే అత్యధిక వృద్ధి రేటు. 31.3.2009 వరకు జలయజ్ఞంపై

రూ.41వేల కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఇంకా ఇబ్బందులు ఉన్నాయి. కొంత మంది వర్కర్స్‌కి బిల్లులు రాని పరిస్థితి ఉంది. ముఖ్యమంత్రి గారు ఆర్థిక శాఖను కూడా చూస్తున్నందు వల్ల ఇబ్బంది లేకుండా ఆ జలయజ్ఞం పనులు నిరాటకంగా జరిగేట్లు ముందుకు తీసుకుపోయే విధంగా చూడాలని, లేకపోతే ఇబ్బంది కలిగే పరిస్థితి ఉంటుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. 'ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సాగునీటి అభివృద్ధి సంస్థ' తరఫున 2768 కోట్లు, 6.75 లక్షల ఎకరాలకు కొత్త ఆయకట్టు ఏర్పాటు చేయడానికి లక్ష్యంగా పెట్టుకొన్నారు.

మ.1.00

జలయజ్ఞం కార్యక్రమంలో కృష్ణా, గోదావరి, పెన్నా, డెల్టాలు, నాగార్జునసాగర్ మొదలైనవన్నింటిని గవర్నరుగారి ప్రసంగంలో పొందు పరిచారు. వీటన్నింటిని అభివృద్ధి చేసే పరిస్థితి ఉంది.

ఇకపోతే హెల్త్‌కి సంబంధించి – వైద్య, ఆరోగ్య రంగంలో ప్రపంచంలోనే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ఒక మోడల్ కార్యక్రమంగా రాజశేఖర్ రెడ్డి గారు మొదలుపెట్టిన ఈ కార్యక్రమాన్ని కొనసాగించవలసిందిగా కోరుతున్నాను. ఒక ఆదర్శ రాష్ట్రంగా, హెల్త్, మేనేజ్‌మెంట్‌లో కూడా చిన్నచిన్న అవకతవకలుంటే వాటిని తొలగించుకుంటూ ముందుకు పోవలసిన పరిస్థితి ఉంది. 104, 108 సర్వీసుల విషయంలో దివంగత ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారి గొంతు ఇప్పటికీ మా చెవులలో విన్పిస్తూనే ఉంది. వారు అకుంఠిత దీక్షతో, అచంచల విశ్వాసంతో వారు చేసిన కృషి, ఆ మహనీయుని ముందుచూపు శ్లాఘనీయం, అభినందనీయమని మనవి చేస్తున్నాను. రాజశేఖర్ రెడ్డి గారు చెప్పిన మాట ఇప్పటికీ మా చెవులలో మారు మ్రోగుతూనే ఉన్నాయి. వారు స్వర్గంలో ఎక్కడ ఉన్నా వారికి సెల్యూట్ చేస్తున్నాను. తెల్ల రేషన్ కార్డులకి సంబంధించి 80 శాతం జనాభాకు రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద రెండు లక్షల రూపాయల వరకు ఆసుపత్రి ఖర్చుల్ని భరించిన చరిత్రలో నాకు తెలిసినంతవరకూ ఏ రాష్ట్రాలలోనూ లేదు. వాటన్నింటికి ఇది మోడల్ కావాలి. అదే విధంగా పావలా వడ్డీ పథకం, రాజీవ్ ఆరోగ్యశ్రీ, రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం, రైతులకు 7 గంటల ఉచిత విద్యుత్, వీటన్నింటిని ఏవిధంగా చేస్తున్నారని ఇతర రాష్ట్రాలవారు అడుగుతుంటే చాలా గర్వంగా ఉంది అధ్యక్షా. కాకపోతే ఇప్పుడున్న పరిస్థితిలో ఇవన్నీ కొందరికి ఇష్టం లేకపోవచ్చు. ఎవరు ఏ చూపుతో చూస్తే ఆ రకంగా కనపడుతూ ఉండవచ్చు కానీ నేను మాత్రం మంచి చూపుతో చూస్తూ, శుభం పలుకుతూ ఈ కార్యక్రమం ముందుకు వెళ్ళాలని అనుకునే వ్యక్తులలో ఒకడిగా ఈ కార్యక్రమాలకు ఎవరూ దిష్టి పెట్టకుండా ఇవన్నీ సజావుగా సాగాలని కోరుకుంటున్నాను. ఏది ఏమైనా ప్రస్తుత పరిస్థితులలో 104 ఆరోగ్య సమాచార హెల్ప్ లైను చాలా బ్రహ్మాండంగా కార్యక్రమాలను చేపట్టి పనిచేయవలసిన పరిస్థితి ఉంది. అంతే కాకుండా హెచ్ఐవి, ఎయిడ్స్‌కు సంబంధించి అండర్ కంట్రోలుగా ఉంటూ హెల్త్ మేనేజ్‌మెంటుకు చాలా మంచి కార్యక్రమాలను చేస్తున్నది. ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య రంగ సంస్కరణల కార్యక్రమం క్రింద క్రొత్తగా డి.ఎఫ్.ఐ.డి. ఆర్థిక సహాయంతో 21 శాస్త్రీయ ఔషధాలను నిల్వ చేసేందుకు గోదాములను ఏర్పాటు చేసే ప్రణాళికను రూపొందించడమైనది. దీనిద్వారా ఆసుపత్రులలో మందులకు సంబంధించి ఒక ప్రత్యేక జాబితాను, దానిని స్క్రుటినీ చేసే ఒక క్రొత్త విధానం చేపట్టడం కూడా ముదావహమని చెప్పి నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఇకపోతే విద్యారంగానికి సంబంధించి – విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా పోటీ తత్వానికి ప్రతీకగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చి దిద్దాలని కోరుతున్నాను. అమెరికాలో చాలామంది తెలుగువారే ఉండడం గర్వ కారణం. ఎంతోమంది ఇంజనీర్లను, డాక్టర్లను తీర్చిదిద్దిన ఆంధ్రప్రదేశ్‌లో మరొకసారి వారికి ఏ ఇబ్బంది లేకుండా, నైపుణ్యం గల విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో 2007వ సంవత్సరంలో 23 జిల్లాలలో ప్రతి జిల్లాకు ఒక విశ్వవిద్యాలయాన్ని

ఏర్పాటు చేయాలని రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దాని ప్రకారం 18 క్రొత్త విశ్వవిద్యాలయాలను నెలకొల్పడం జరిగింది. గతంలో కొంతమంది శాసన సభ మరియు శాసన మండలి సభ్యులు విశ్వవిద్యాలయాలలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కొరత ఉందని తమ అభిప్రాయాలు వెల్లడించినప్పటికీ దానిని అధిగమిస్తూ మరింత ముందుకు తీసుకువెళ్ళాలని, మరిన్ని విశిష్టమైన విద్యా కేంద్రాలను రూపొందించాలని కోరుతున్నాను. అంతేకాక సుమారు ఆరు వేల మంది విద్యార్థుల సామర్థ్యంతో రాజీవ్ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ క్రింది ట్రిపుల్‌ఐటిని ఏర్పాటు చేయడంతో, జవహర్ నాలెడ్జ్ సెంటర్ విస్తరణలో సుమారు 60,000 మంది విద్యార్థులు ఈ కేంద్రాలలో శిక్షణ పొందడం జరిగింది. ఒక రాష్ట్రంలో ఇంత బ్రహ్మాండంగా విద్యను అందించిన ఘనత 'A' అంటే ఆల్ఫాబెటికల్‌గా ఆంధ్రప్రదేశ్ నెం.1 స్థానంలో ఉంది. కాకపోతే లిటరసీ రేటులో కొంత వెనుకబడి ఉన్నాము. ప్రాథమిక విద్య, మాధ్యమిక విద్యలో చేయవలసిన కార్యక్రమాలు చాలా ఉన్నప్పటికీ ఐటిఐని కూడా మరింతగా అభివృద్ధి చెయ్యాలి. ప్రతి నియోజక వర్గానికి ఒక ఐటిఐని ఏర్పాటు చెయ్యాలని గవర్నరుగారి ప్రసంగంలో చెప్పడం జరిగింది. ఇది ఆహ్వానించతగ్గ మార్పు. వారికి నా అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఎస్.సి., ఎస్.టి., బి.సి, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులకు, వారి సాధికారతకు, వారిని శక్తివంతులైన పౌరులుగా తయారు చేయడానికి హాస్టళ్ళకు సంబంధించి మెస్ ఛార్జీలు, ఫీజులు మొదలైన వాటన్నింటిని కూడా శాట్యురేషన్ అనే విధానం పెట్టి పెంచడం. మన రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడినవారికి ఫీజు రీయంబర్స్‌మెంట్ చేయడం ఎంతో ముదావహం. గవర్నరుగారి ప్రసంగంలో వీటన్నింటినీ పొందుపరచి కొనసాగిస్తామన్నారు. విద్యార్థుల పేమెంట్లకు సంబంధించి కొంత జాప్యం జరుగుతున్నప్పటికీ ఆ ఇబ్బందులను అధిగమిస్తూ ముందుకు వెళ్ళాలి. గవర్నరుగారి ప్రసంగంలో కొన్ని ప్రామాణికలకు ముఖ్యంగా హాస్టల్ వసతులకి సంబంధించి స్ట్రిక్ట్ విజిలెన్స్ ఉండి, ఆ శాఖలకు సంబంధించిన మంత్రులతోనూ, అధికారులతోనూ కలిసి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని కోరుకుంటున్నాను. గత ప్రభుత్వంలో మాదిరిగానే రోశయ్యగారి ప్రభుత్వంలోకూడా ఈ కార్యక్రమాలన్నీ సజావుగా సాగుతాయని కోరుకుంటున్నాను.

ఉన్నత విద్యకు సంబంధించి మన రాష్ట్రం ముందంజలో ఉందని ఈ ప్రసంగంలో చెప్పడం జరిగింది. ఏది ఏమైనప్పటికీ అక్షరాస్యత రేటును పెంచవలసినవసరం ఉంది. అందుకు ఎలిమెంటరీ విద్య, సర్వశిక్షా అభియాన్, సామూహిక అక్షరాభ్యాసం మొదలైన కార్యక్రమాలను మరింతగా చేపట్టాలి. అనేక మంది టీచర్ ఎం.ఎల్.సి.లు, పెద్దలు ఈ సభలో ఉన్నారు. వారి యొక్క అనుభవాలను కూడా ఇందులో పొందుపరచుకుని మరింత నిర్మాణాత్మకంగా దీనిని ముందుకు తీసుకువెళ్ళడంలో రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను. ఆ దిశలో ప్రయాణం చేస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నాను. ముఖ్యంగా కేంద్రప్రభుత్వ ఆర్థిక సహాయంతో మాధ్యమిక శిక్ష అభియాన్ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే చేపట్టింది. ఏది ఏమైనా ఫుడ్ ప్రాసెసింగ్, ఫార్మాస్యూటికల్, ఇంజనీరింగ్ మొదలైనవన్నీ ప్రసంగంలో మెన్షన్ చేయడం జరిగింది. ఏది ఏమైనప్పటికీ మన రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి దిశగా ముందుకు వెడుతోంది. నేను ముందే చెప్పాను ఆశాజీవినని. ఆ దిశలో మన ప్రభుత్వం వీటన్నింటినీ కూడా తు.చ. తప్పకుండా, చిత్త శుద్ధితో, ధృఢ సంకల్పంతో గవర్నరుగారి ఆధ్వర్యంలో వారి నాయకత్వంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి మరింతగా ముందుకు తీసుకువెడుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నాను.

ఇకపోతే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు సంబంధించి గవర్నరుగారి ప్రసంగంలో మెన్షన్ చేయడం జరిగింది. పెక్కు విమానాశ్రయాలు, ఓడరేవులు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కొరకు ప్రత్యేకంగా 103 ఆర్థిక

మండళ్ళను మెన్షన్ చేయడం జరిగింది. ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్‌తోపాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలను ఇందులో పొందుపరచారు. అవన్నీ చిత్తశుద్ధితో అమలుజరిగేటట్లుగా చూడవలసిందిగా కోరుతున్నాను. కేంద్రప్రభుత్వం, రసాయనిక ఎరువులు, పెట్రోలియం మంత్రిత్వ శాఖ విశాఖపట్టణం, కాకినాడ రీజియన్‌లలో 603 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో పెట్రోలియం కెమికల్ రీజియన్‌ని ఏర్పాటు చెయ్యాలి. దీనికి సంబంధించి మన రాష్ట్రానికి, కేంద్రానికి మధ్య 01.10.2010నాటికి అవగాహన కుదిరినందుకు చాలా సంతోషంగా ఉంది. నిత్యం పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తట్టుకోడానికి ఏపిజెన్‌కో ఒక్కటే 36,386 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 8,945 మెగావాట్లతో పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేపట్టడం జరిగింది. ఇందులో బొగ్గు ఆధారిత ధర్మల్ ప్రాజెక్టులు, హైడ్రో మొదలైనవి 11వ ప్రణాళికలో సుమారు 7,109 మెగావాట్ల సామర్ధ్యాన్ని చేర్చడం విద్యుత్‌కు చాలా అవసరం. ఈ రోజు విజయవాడ ధర్మల్ విద్యుత్ ప్లాంటు 500 మెగావాట్లతోబాటు భూపాలపల్లి ధర్మల్ విద్యుత్ ప్లాంటు 2010 జూన్ 30వ తేదీనాటికి నిర్వహణలోకి వస్తుందని చెప్పడం చాలా సంతోషంగా ఉంది. వెనకబడిన ప్రాంతాలలో వరంగల్ దగ్గర భూపాలపల్లిలో రావడం చాలా సంతోషం. గ్యాస్ సరఫరా కూడా గ్యాస్ ఆధారిత ఉత్పత్తికి సంబంధించి కరీంనగర్‌లో ఫౌండేషన్ స్టోన్‌ను ఈ మధ్యనే ముఖ్యమంత్రిగారు వేయడం జరిగింది. ఏపిజెన్‌కో 1600 మెగావాట్ల బొగ్గు ఆధారిత విద్యుత్ ప్రాజెక్టు పని ఆరంభించిందని చెప్పారు. ఏది ఏమైనా విద్యుత్, నీరు, వైద్యం, విద్య, వ్యవసాయం ఇవన్నీ ప్రభుత్వ పని తీరుపై ఆధారపడి ఉంటాయి. అన్ని రంగాలలో చాలా ప్రణాళికాబద్ధంగా ఈ ప్రభుత్వం మన రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెడుతున్న తీరు చాలా అభినందించతగ్గది.

చేనేత రంగానికి సంబంధించి అనేక అభివృద్ధి కార్యక్రమాలను ఇందులో పొందుపరచడం జరిగింది. సిరిసిల్లలో చేనేత పనివారికి సంబంధించి ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని చెప్పారు. 1340 స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేసి వారికి 61 కోట్ల రూపాయలకు పైగా ఇచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో ఇంప్లిమెంట్ చేయవలసిన పరిస్థితి ఉంది. గనులు, భూగర్భ శాఖకు సంబంధించి ప్రస్తుత ఆర్థిక మాంద్య పరిస్థితులలో ఇన్‌కం జనరేటింగ్‌కు సంబంధించి సుమారు ఐదు వేల కోట్ల రూపాయల పెట్టుబడులు ఖనిజ ప్రాజెక్టుకు పెట్టారని చెప్పారు. అధ్యక్షా, మీ ద్వారా ఇప్పటికే ఓబులాపురం వ్యవహారంలో ఎంక్వైరీ జరుగుతోంది. ఖమ్మం జిల్లాకు సంబంధించి గార్లబయ్యారంలో ఇల్లీగల్ మైనింగ్ జరుగుతోంది. దానిద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని గండికొడుతున్నారు. దీనిపై సమగ్ర దర్యాప్తు చేయవలసినవసరం ఉంది. బాక్సైట్, ఇనపఖనిజం, రిజర్వ్ ఫారెస్ట్‌లో బినామీ పేర్లతో కూడా త్రవ్వుకునే పరిస్థితి ఉన్నది. అంతేకాకుండా ఇసుక క్రమబద్ధీకరణకు సంబంధించి ఏమైనా వ్యవహారాలుంటే సమగ్ర దర్యాప్తు జరిపించి ప్రభుత్వానికి రావలసిన ఆదాయం సక్రమ మార్గంలో వచ్చేందుకు తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఆంధ్రప్రదేశ్‌ని ఆదర్శంగా తీసుకుంటూ సుమారు 10 మిలియన్ల కార్మికుల కంటే ఎక్కువగా ఉపాధిని కల్పిస్తూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సుమారు 6,040 కోట్ల రూపాయల బడ్జెట్‌తో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్యక్రమం అమలుపరచడంలో ఈ రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉంది.

(సభలో సభ్యుల చప్పట్లు)

అధ్యక్షా, నాకు చాలా సంతోషంగానూ, గర్వంగాను ఉంది. ఎందుకంటే నేషనల్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ అంటే మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ ప్రోగ్రాముగా ఉన్న ఈ పథకం దేశంలోనే అత్యున్నతమైనది. సోషల్ ఆడిట్‌ను ఆదర్శంగా తీసుకుంటున్నారు. యువనేత రాహుల్‌గాంధీగారు ఎక్కడకు

వెళ్ళినా ఆంధ్రప్రదేశ్‌ని ఆదర్శంగా తీసుకోమని అందరికీ చెబుతున్నారు. ఎక్కడైనా కొన్ని అవకతవకలు జరిగినా వాటిని భూతద్దంలో చూడక సరిచేసుకుంటూ ముందుకు వెళ్ళాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమాన్ని ముఖ్యంగా అనంతపురం జిల్లాలో మొదలుపెట్టారు. ఈ కార్యక్రమాన్ని మన ప్రధాని మన్‌మోహన్ సింగ్‌గారు, సోనియా గాంధీ గారు కూడా ఎంతగానో ప్రశంసించడం జరిగింది.

మ . 1 . 10

ఈ కార్యక్రమం నిజంగా ఒక మోడల్ కార్యక్రమంగా ఉండి, మహిళా స్వయంసహాయక బృందాలకు, ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శప్రాయంగా ఉంటుందని ఇందులో మెన్షన్‌చేశారు. పావలావడ్డీ గురించి ప్రారంభంలోనే చెప్పాను. చాలా కార్యక్రమాలు చేస్తున్నాము. గృహనిర్మాణంలో 81, 30,000 బలహీనవర్గాల గృహనిర్మాణానికి 28,34, 000 పూర్తి చేయడం అయింది. 17,18, 000 గృహనిర్మాణాలు చాలా చురుకుగా సాగుతుందని గవర్నరుగారు తన ప్రసంగంలో తన ప్రభుత్వం చేసే కార్యక్రమాలు చెప్పారు . దీంట్లో ఏమన్నా చిన్న చిన్న అవకతవకలు ఉంటే దానిపైన సమగ్రమైన దర్యాప్తు జరిపి సంబంధిత వ్యక్తులమీద ఎప్పటికప్పుడు యాక్షన్ టేకెన్ రిపోర్టు ఆయా ప్రాంతాలలో పంచాయతీ బోర్డులలో మెన్షన్ చేయాల్సిన పరిస్థితి కూడా ఉందని తెలియజేస్తున్నా ను . ఇంత పెద్ద కార్యక్రమానికి తూట్లు పొడిచే మధ్య దళారీలు ఎవరన్నా ఉంటే వారి మీద కూడా చర్యలు తీసుకోవలసిందిగా నేను కోరుతున్నాను . త్రాగునీటి ప్రాజెక్టులు, అంతర్గత డ్రెయిన్లు వీటన్నింటికీ కూడా పట్టణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి జవహర్‌లాల్ నెహ్రూ పట్టణ నవీకరణ మిషన్ , భారత నిర్మాణ్‌లో భాగంగా, భారతదేశంలో ఎక్కడా ఏ రాష్ట్రానికి రాని నిధులు మన రాష్ట్రానికి ఈ స్కీము ద్వారా వచ్చాయి . దీనికి దివంగత ముఖ్యమంత్రిగారిని, ఇప్పటి ముఖ్యమంత్రిగారిని, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి జయపాల్ రెడ్డిగారిని, వారు ఈ రాష్ట్రానికి రిప్రజెంట్ చేస్తున్నవారు, ఇటువంటి మంచి కార్యక్రమాలు తెచ్చి, ఇతోధికంగా ఈ స్కీము క్రింద ఇచ్చినందుకు ఈ సభద్వారా ఈ అవకాశాన్నుపయోగించుకుని అభినందనలు తెలియజేస్తున్నాను . షంషాబాద్ విమానాశ్రయాన్ని ప్రపంచంలోనే ఒక బెస్ట్ విమానాశ్రయంగా చేశారు . మెట్రోరైలు ప్రాజెక్టు వంటి కార్యక్రమాలు కూడా వస్తున్నాయి . రోడ్ల అభివద్ధి సంస్థ, రాష్ట్ర రహదారులు సమారు ఆరువేల కిలోమీటర్లు ప్రైవేటు భాగస్వామ్యంతో అని మెన్షన్ చేశారు చాలా సంతోషం కానీ, మీ ద్వారా మనవి చేసేది టోల్‌ట్యాక్స్ విధానంలో సమగ్ర దర్యాప్తు జరపండి . చేసినవద్దనే చేస్తున్నారు . ఐదురెట్లు వసూలయిన తరువాత కూడా కొన్ని టోల్ గేట్స్ దగ్గర అక్కడక్కడ ఇంకా ముక్కుపిండి వసూలుచేస్తున్నారు . నిజంగా కాస్ట్ రావడం కొరకు ట్యాక్స్ ఇస్తాము గానీ వచ్చిన తరువాత కూడా అదేపనిగా ముక్కుపిండి వసూలు చేసే విధానం సరికాదు, దీనిని ఇంకా శాస్త్రీయ విధానంగా చేసే పద్ధతిగా ఉండాలని కోరుకుంటున్నాను . ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ సంక్షేమానికి ఈ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టింది. ఇందులో బియ్యం, పెన్షన్లు, బలహీన వర్గాల గృహనిర్మాణం, రైతాంగం, ముస్లిం మైనారిటీలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగింది. అయితే కోర్టు తీర్పును గౌరవిస్తూ, ఈ ప్రభుత్వం అప్పీలుకు పోయే పరిస్థితి ఉంది కనుక , ముస్లిం మైనారిటి అభివృద్ధి, రాజశేఖర రెడ్డిగారి హయాములో ఏవిధంగా నయితే జరిగిందో, దానికి కొనసాగింపుగా, వివిధ మార్గాల ద్వారా ఎనాక్ట్‌మెంట్ ఏదన్నా ఉంటే తీసుకుని వచ్చి బలహీనమైన ముస్లిం వర్గాన్ని ఆదుకోవలసిన అవసరం ఉందని మెన్షన్ చేసినందుకు గవర్నరుగారికి కృతజ్ఞతలు చెబుతూ, అభయహస్తం కార్యక్రమానికి వైఎస్ఆర్ అభయహస్తం అని పేరుపెట్టి , 60 సంవత్సరాలు దాటినవారికి రూ. 500 నుండి రూ. 2200 లు సామాజిక భద్రత పెన్షన్ రావడం ఈ ప్రపంచంలో

నాకు తెలిసి ప్రజాస్వామ్యంలో ఇది రావడం మొట్టమొదటిసారి, అన్ని కార్యక్రమాలు కూడా ఫెదర్ ఇన్ ద క్యాప్ అన్నట్లుగా రాజశేఖర రెడ్డిగారి హయాములో మొదలుపెట్టిన ఈ కార్యక్రమాలు, అప్పుడు కుడిభుజంగా ఉన్న ఆర్థికమంత్రి, ఇప్పటి గౌరవ ముఖ్యమంత్రి రోశయ్యగారు వీటిని కొనసాగిస్తారనీ, ఇది కాకుండా ' ఆమ్ ఆద్మీ బీమా యోజన ', గిరిజన అభివృద్ధి పథకం అంగన్‌వాడి, వికలాంగుల సంక్షేమం కూడా చేసుకుంటూ ముందుకు పోతున్న పరిస్థితి ఉంది . అన్ని స్థాయిలలో పారదర్శకంగా, స్వచ్ఛమైన, అర్థవంతమైన, సమర్థవంతమైన పరిపాలన జవాబుదారీతనంతో చేస్తున్నాము . కాని కొన్ని రకాల వారికి మాత్రం వారి రాజకీయ ఎజెండాలో కొన్ని ఇబ్బందులు ఉండి కార్యక్రమాలు చేస్తున్నారు . కొంతమంది కొన్ని వ్యాఖ్యలను కూడా చేశారు . నేను ముగించేముందు, ప్రతిపక్షాలు చేసిన కామెంట్స్ గురించి చెపుతాను. రాజకీయపక్షాలుగా వారికి ఆ హక్కు ఉంది, ఈ గవర్నరుగారి ప్రసంగంపైన ఇది మభ్యపెట్టేవిధంగా ఉందని, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని , తల తోక లేదని ఇంకేదో రకరకాలుగా అన్నారు . ఏ చూపుతో చూస్తే ఆ చూపుతో కనిపిస్తుంది . చాలా వుంది. ఇంకా (*) అవన్నీ చాలా వున్నాయి. రెండు మూడు ఉటంకించి, ఈ రోజు వున్న పరిస్థితులను కూడా నేను మెన్షన్ చేశాను దేనికైనా, శాంతి , సుహృద్భావ వాతావరణం అవసరం, ఆ రకంగా అందరం రెండు చేతులు కలిస్తేనే ఆ పరిస్థితి ఉంటుంది కాబట్టి మీద్వారా నేను కోరుకునేది గురజాడ అప్పారావుగారు చెప్పినట్లు , వారు దేశభక్తి ఉన్న కవి . శ్రీ శ్రీ కూడా ఈ ప్రాంతానికి సంబంధించివారు , ఆయన కూడా చెప్పారు . దేశమనియెడి దొడ్డవృక్షం ప్రేమలనే పూలెత్తవోయ్ అని, చెట్టాపట్టాలేసుకుని దేశస్థులంతా నడవవలెనోయ్, అన్నదమ్ముల వోలె జాతులు, మతములన్నీ మెలగవలెనోయ్, మతము వేరైతేమి నేమోయ్, మనుషులంతా ఒక్కటోయ్, మనసులుంటే, జాతియన్నది లేచి పెరిగి లోకమున రాణించునోయ్ బుద్ధుడు, జీసెస్ ఏమి చెప్పారో, అప్పారావుగారు అదేచెప్పారు . విశ్వమానవ ప్రేమ, జాతీయదృక్పథం, వారిచ్చిన వందేమాతరం, జనగణమన, ఇక్బాల్ రాసిన సారే జహాసే అచ్ఛా కంటే దానితో సరితూగే విధంగా శ్రీశ్రీగారే వారి మాటలలోనే సార్వకాలికం, సార్వలౌకికం అనే సందేశం ఈ రచయిత ఇచ్చారు. మనకు వీరంతా మార్గదర్శులు, తిండికలిగితె కండ కలదోయ్, కండ గలవాడేను మనిషోయ్ , ఈసురోమని మనషులుంటే దేశమేగతి బాగుపడునోయ్ దేశ సౌభాగ్యానికి ఆర్థిక పరిపుష్టి, సర్వమానవ కల్యాణానికి సంతుష్టి అవసరమని ఆనాడే అప్పారావుగారు చెప్పారు . దీనికొరకు ఏలాంటి పరిస్థితి లేకుండా అందరం కృషిచేద్దాము . ఆ దిశలో ప్రతిపక్ష పాత్ర నిర్మాణాత్మకంగా ఉండాలి. వారు ఎంతసేపటికి వేరేదృష్టితో చూడకుండా, నిర్మాణాత్మకంగా కలిసిరావాలి . మనమందరం ఈ రాష్ట్రంలో సమగ్రాభివృద్ధి కొరకు గవర్నరుగారు వ్యక్తపరిచిన అభిప్రాయాల దిశగా పనిచేసుకుని మేలిమి బంగారం లాగా ఏదైతే స్వర్గీయ దివంగత నేత ఉన్నంతవరకు వారు రాష్ట్రం హరితాంధ్రప్రదేశ్ అని చెప్పినదాని దిశగా, ఇప్పుడున్న అంశాలను కూడా గమనించి, కేంద్రప్రభుత్వం శ్రీకృష్ణ కమిటి వేసిన నేపథ్యంలో, వారు శాంతియుతంగానే వ్యవహరించాలని సాధించుకునే దిశలో అందరూ కలిసిరండి . అన్నదమ్ములుగా ఉమ్మడికుటుంబాల నేపథ్యం తీసుకురండి. మీరుకూడా పెద్దమనసుతో ఉండండి. ఒక అన్నదమ్ముడు విడిపోతాడంటే, రాజ్యాంగహక్కు ఉంది, న్యాయం ఉంది, ఇవన్నీ రాబోయే రోజులలో చూసుకుందాం, అభివృద్ధి కుంటుపడకుండా, విద్వేషాలకు పోకుండా, విధ్వంసాలకు పోకుండా ఇప్పుడు జరుగుతున్న పోలీసు ఎక్సెసెస్ కూడా కంట్రోల్ చేస్తూ, చేయాల్సిన పరిస్థితి ఉందని నేను ఈ సందర్భంగా చెప్పుకుంటూ మీరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ, అందరం మంచి ఉద్దేశ్యంతో శుభం పలుకుదాం.

(*) Expunged as ordered by the Chair.

నేను గతంలో కూడా చెప్పాను, అక్షింతలు ఇచ్చాము ఆశీర్వదించమని అంటే దానిని నోట్లో వేసుకోకుండా అక్షింతల పర్పస్‌ను మీరు గుర్తు తెచ్చుకుని, అందరం కలిసి ఈ రాష్ట్రంలో అన్ని ఏరియాలు ముఖ్యంగా వెనుకబడిన తెలంగాణా ప్రాంతంతో పాటు అన్ని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేసుకుంటూ ముందుకు పోదాము. అందరం కూడా ఈ పెద్దల సభను గౌరవించుదాం. ఆర్టికల్స్ అపుడపుడు వస్తున్నాయి, ఎవరెవరో రాస్తున్నారు, దానికి కూడా నేను ఆక్షేపణ తెలియజేస్తూ, గవర్నరుగారికి ధన్యవాదాలు తెలుపుతూ ముగిస్తున్నాను. జైహింద్ .

MR.CHAIRMAN: Mr.Rudraraju Padma Raju will second the motion.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, సుధాకర రెడ్డిగారు మంచి ఇనీషియేషన్ చేశారు . వారు మంచి అభిప్రాయం చెప్పారు . బిఏసిలో మనం మాట్లాడుకున్నట్లుగా ఓబుళాపురం మైన్స్ అనుకున్నాము . అందులో బయ్యారం అని కూడా పెట్టమని ఇచ్చాను . ఆయన కూడా చెబుతున్నారు . ఖమ్మం జిల్లాలో ఐరన్ ఓర్ , ఇల్లీగల్ మైనింగ్ ఉంది, దానికి మీద్వారా ఎజెండాను ఎమెండ్‌మెంట్ చేయాలని అడుగుతున్నాము .

MR.CHAIRMAN: I will look into the matter.

మ.1.20

శ్రీ పొగాకు యాదగిరి (అసెంబ్లీ) : సర్, గౌరవ సభ్యులు సుధాకర రెడ్డి గారు బాగా ప్రసంగించారు, మేమందరమూ ఒప్పుకుంటున్నాము. కాని మధ్యలో (*) అని ఎందుకు వచ్చింది? దానిని రికార్డుల నుంచి తొలగించమని మిమ్మల్ని కోరుతున్నాను. వారు ఏమి చేసారో చెప్పుకోవచ్చు కాని మధ్యలో మా అధ్యక్షుడి మీద కామెంట్ ఎందుకు?

శ్రీ పి. సుధాకర రెడ్డి : సర్, వారి పార్టీ యొక్క వ్యవస్థాపక అధ్యక్షులు చెప్పిన మాటలనే నేను చెప్పాను.

( తెలుగు దేశం సభ్యులచే తీవ్ర అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : సర్, సుధాకర రెడ్డిగారు చాలా బాగా మాట్లాడారు, మధ్యమధ్యలో కవిత్వం ఒలకపోసారు, హరితాంధ్రప్రదేశ్ గురించి కూడా చెప్పారు, చాలా సంతోషం . అయితే వారు (*) అన్నారు. (*) అంటే హిందీలో సంపూర్ణం అని అర్థం. అంటే (*)అంటే 9 సంవత్సరాల సంపూర్ణ పరిపాలన అని అర్థం . దానిని మేము నెగిటివ్‌గా తీసుకోవడం లేదు.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : మీరు చెప్పినట్లుగా (*) అంటే హిందీలో సంపూర్ణం అని కాదు. 'సారే' అంటే ఆ అర్థం వస్తుంది. ' సారే జహాసె అచ్ఛా ' అనే దాంట్లో ఆ అర్థం వస్తుంది.

(తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

శ్రీ పొగాకు యాదగిరి : (*) అనే పదాన్ని రికార్డుల నుంచి తొలగించండి. అది రికార్డులలో వుండడానికి వీలు లేదు.

(శ్రీ పొగాకు యాదగిరి (*) అనే పదాన్ని రికార్డుల నుంచి తొలగించాలని కోరుతూ వెల్‌లోకి వచ్చారు.)

---

(*) Expunged as ordered by the Chair.

MR.CHAIRMAN: I will go through the records and take a decision.

( శ్రీ పొగాకు యాదగిరి తిరిగి తన స్థానానికి వెళ్లారు )

శ్రీ రుద్రరాజు పద్మరాజు (అసెంబ్లీ) : సర్, సోమవారం నాడు ఉభయసభలను ఉద్దేశించి గవర్నరు గారు చేసిన ప్రసంగం, ఈ రాష్ట్రం యొక్క దిశ, దశలకు ఒక మార్గదర్శకత్వం వహించే విధంగా వున్నదని, ఈ రాష్ట్రం అనుసరిస్తున్న విధానాలకు ఒక ప్రతిబింబంగా వున్నదని నేను మనవి చేస్తున్నాను. అధ్యక్షా, మన గవర్నరు గారు ప్రసంగాన్ని ప్రారంభించే ముందు తెలుగులో మాట్లాడడం, తెలుగు భాష మీద ఆయనకున్న అపారమైన ప్రేమ, అభిమానం, మమకారాలకు చిహ్నంగా వున్నదని మనవి చేస్తున్నాను. గవర్నరు గారు మన రాష్ట్రంలో ఒక ఐపిఎస్ ఆఫీసరుగా సుమారు 2 సంవత్సరాలు పని చేసిన తరువాత మిగిలిన ప్రాంతాలలో ఆయన పనిచేయడం జరిగింది.

ఈ రాష్ట్రం యొక్క పూర్తి స్వరూప స్వభావాలు తెలిసిన వ్యక్తి మన రాష్ట్రానికి గవర్నరుగా రావడం, తెలుగు భాషతో ఆయనకు చక్కని పరిచయం వుండడం, తెలుగు భాష మాట్లాడే రీతిలో మనల్ని ఆకర్షించే వ్యక్తిగా ఆయనకు హృదయ పూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ రోజు గవర్నరు గారి ప్రసంగంలో ఆయన స్పృశించిన అనేక రంగాలను కనక చూసినట్లయితే, ఈ రాష్ట్రంలో ప్రగతి ఏ విధంగా వుందనేదానికి అది దృష్టాంతంగా కనిపిస్తుంది. మన రాష్ట్రంలోనూ, మన దేశంలోనూ, 2008 అక్టోబరు నెల నుంచి అంతర్జాతీయ ఆర్థిక మాంద్యం వల్ల రాష్ట్రం కాని, దేశం కాని, ప్రపంచంలోని ఇతర దేశాలు కాని ఏ విధంగా అతలాకుతలం అవుతున్నాయో ఒక్కసారి మనం ఆలోచన చేసుకోవాలి.

అనేక సమస్యలతో మన రాష్ట్రం కాని, మన దేశం కాని ఎంతో ఇబ్బందులు పడుతున్న సమయంలో మన అందరమూ కూడా శాంతి సామరస్యాలను పాటించడం ద్వారా మన వారిలో ఏకీభావం వుండడం ద్వారా పట్టాలు తప్పిన ఆర్థిక వ్యవస్థను మరల పట్టాలు ఎక్కించడానికి మనమందరమూ ఇతోధికమైన సేవ చేసినపుడే మన ప్రగతి రథం ముందుకు వెళ్లడం జరుగుతుంది. ప్రాంతాలకు కాని, కుల మతాలకు కాని అతీతంగా ఈ రాష్ట్రాభివృద్ధి కోసం, ఈ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం పాటు పడాలనే ఆలోచనతో ముందుకు వెళ్లినప్పుడే మన రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది, లేనట్లయితే ఈ రాష్ట్రం ఈ ఆర్థిక మాంద్యం వల్ల అధఃపాతాళానికి వెళ్లిపోయే పరిస్థితి వస్తుంది. ఈ రోజు రాష్ట్రంలో వున్న ఆర్థిక పరిస్థితి గురించి ప్రత్యేకంగా నేను చెప్పవలసిన అవసరం లేదు. మీకు తెలుసు, గడచిన సంవత్సరం మనం రూ.1.05 లక్ష కోట్లతో బడ్జెట్‌ను పెట్టుకున్నాము. అయితే ఈ ఆర్థిక మాంద్యం వల్ల మనకు రావలసిన రాబడులు తగ్గిపోయాయి.

మ. 1.30

అధ్యక్షా మీకు తెలుసు. 2004-05 నుండి రాష్ట్రంలో ఆదాయం దినదినాభివృద్ధి చెందుతూ 19 శాతానికి ఎదిగి 5 సంవత్సరాలో రాష్ట్ర ప్రగతి ఆకాశానికి చేరింది. పక్క రాష్ట్రాలతో పోలిస్తే మనందరికి ఇది గర్వ కారణం. 2008-09వ సంవత్సరంలో ఉన్న రాబడులు చూస్తే 10 శాతానికి తగ్గింది. ఈ సంవత్సరం ముఖ్యంగా 2009 ఏప్రెల్ నుండి డిసెంబర్ వరకూ చూస్తే రాబడులు 5 శాతానికి తగ్గడం అత్యంత దురదృష్టకరం. రాష్ట్ర ప్రభుత్వం కుంటుపడుతుందనే భయభ్రాంతులతో ఉన్నాము. రాష్ట్రంలో ఆర్థిక శాఖామాత్యులుగా 15 సంవత్సరాలు రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టి యావత్ భారతదేశంలోనే కాదు, ప్రపంచ దేశంల్లోనే ఆర్థికశాస్త్రంలో నిపుణులైన వ్యక్తిగా ఈ రోజు మన ముఖ్యమంత్రి రోశయ్యగారు 15 సార్లు బడ్జట్‌ను ప్రవేశపెట్టి తనకు ఉన్న

అపారమైన అనుభవాన్ని రంగరించి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థని మరల పట్టాల మీదకు ఎక్కించడానికి చేస్తున్న కృషికిగాను నిజంగా మనందరం హర్షించవలసిన ఆవశ్యకత ఎంతయినా ఉంది.......

SRI K. YADAVA REDDY: (interrupting Sri R. Padma Raju) Would you allow me to seek clarification from the Chair? అధ్యక్షా, అక్కడ శాసనసభలో డిబేట్ జరుగుతోందని తెలిసింది. హోమ్ మంత్రిగారు వచ్చి ఇక్కడ స్టేట్‌మెంట్ ఇచ్చే అవకాశం ఇప్పుడు ఉన్నదా? లేదంటే ఈ రోజు సాయంత్రం సెషన్‌ని పెడతారా? అలా కాని పక్షంలో రేపు ఉదయం ప్రశ్నోత్తరాలకన్నా ముందు చెప్పే అవకాశం ఉన్నదా? ఈ రోజు జరిగితే చాలా సంతోషం. ఆ విషయం చెప్పమనండి.

శ్రీ బి. చెంగల్‌రాయుడుః అధ్యక్షా, మూడు నెలల నుండి ఎక్సర్‌సైజ్ చేసి పెట్టుకున్న ప్రశ్నలు ఉన్నాయి. స్టేట్‌మెంట్ ఇస్తే ఫరవాలేదు. కాని దానిని ప్రశ్నోత్తరాల తరువాత తీసుకోమనండి. మాకు ప్రశ్నోత్తరాలు కావాలి.

SRI KOMPALLI YADAVA REDDY: Let the Chair give ruling.

SRI R. PADMA RAJU: Sir, I am losing my precious time, because of the interruptions. Please allow me or give me an opportunity tomorrow, so that I can explain in a better way. ....This is a sort of interruption only.

శ్రీ కొంపల్లి యాదవరెడ్డిః సాయంత్రం సభను పెట్టుకుందామా, ఏదో ఒకటి చెప్పండి. దీని మీద రూలింగ్ ఇవ్వండి. క్వశ్చన్ అవర్‌ని పోస్ట్‌పోన్ చేసి పెట్టుకుంటే ఫరవాలేదు. క్వశ్చన్ అవర్‌లో మాకు అవకాశం ఇవ్వరు. ఈ రోజు సాయంత్రం అయినా సభను పెట్టి స్టేట్‌మెంట్ ఇప్పించండి. లేదంటే రేపు క్వశ్చన్ అవర్ పోస్ట్‌పోన్ అయినా చేసి ఇప్పించండి.

MR. CHAIRMAN: No evening sitting please.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః మంత్రిగారు శాసన సభలో చెబుతున్నారు. అక్కడ చర్చ జరుగుతోంది. ఇప్పుడు మ.1.30 అయింది. రేపు క్వశ్చన్ అవర్ తరువాత స్టేట్‌మెంట్ చేస్తారు. తరువాత చర్చ చేయడానికి అవకాశం ఉంటుంది.

MR. CHAIRMAN: Now I will adjourn the House. The House is adjourned to meet at 10.00 a.m., tomorrow.

(Then the House adjourned at 1.34 p.m., to meet again at 10.00 a.m., on Thursday, the 18th February, 2010.)